ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 10, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- III నంబరు --6

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 19

## FRIDAY, THE 10th MARCH, 2006

12 L.A. VI S. VOL-- III No. - 6

19 - Phalgun, 1927 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : పద్దెనిమిదవరోజు )
శుక్రవారము, మార్చి **10, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. సభా సమక్షంలోఉంచిన పత్రములు
5. జీరో అవర్
6. అధికార తీర్మానము
7. లఘు చర్చ

    శ్రీపాద సాగర్ ప్రాజెక్టు గురించి (కొనసాగింపు)


--------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. One is given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding fake encounter of Sri Varaprasad Shetti, Physically Handicapped person by the police in Mahaboobnagar district is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding non-release of increments to the aided Teachers for the un-aided service contrary to the High Court Judgment is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the attempts to privatise Singareni Colleries Company in a phased manner is disallowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the agitation among the people against the construction of Babli Project by Maharashtra Government disregarding the directions of Central Water Commission causing great loss to our State is disallowed.

The final Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding Supreme Court Bench at Hyderabad and to fill up all vacancies of Judicial Officers, Government Pleaders, Public Prosecutors and also to establish a Sub Court at Metpalli is disallowed.

( వామపక్షాలు, టిఆర్ఎస్ పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు లేచి నిలబడి వాయిదా తీర్మానాలను అనుమతించాలని పట్టుబట్టసాగేరు)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : అధ్యక్షా, ఒక స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి.

MR. SPEAKER: You can utilise some other form. జీరో అవర్లో మెన్షన్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య : జీరో అవర్ వేరు సార్. స్పెషల్ మెన్షన్‌కి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: You meet me in Tea Break. I will find a way out.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : అధ్యక్షా, మహబూబునగరులో ఒక వికలాంగుడు పరుగెత్తలేడు, తప్పించుకోలేడు, తుపాకి పట్టలేడు, అటువంటి వికలాంగుణ్ణి ఎన్‌కౌంటర్ చేశారు. ఇది నమ్మశక్యమా? ఇది మానవ హక్కుల ఉల్లంఘన.

MR. SPEAKER: Today is Friday. Non-Official Resolutions are there. Half an Hour Discussion is there. Short Discussions are there. The Agenda is totally packed today. We can't afford to waste even a minute. Kindly co-operate.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : సింగరేణిని ప్రైవేటు పరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వేలాదిమంది ఇక్కడకు తరలివస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు 5 నాన్ అఫీషియల్ రిజొల్యూషన్సు మూవ్ అయినాయి. Inspite of knowing the same you are insisting. మరొక మార్గం చూద్దాము వెంకటరెడ్డి గారూ, విజయరామారావు గారూ.

డా. జి. విజయరామారావు : వికలాంగుడు తప్పించుకోలేడు. పారిపోలేడు. తుపాకి పట్టలేడు.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారూ, you can raise it in Zero Hour. మీరు వినాలి. In Zero hour you can raise it.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, సింగరేణి అనేది ప్రభుత్వ రంగ సంస్థ.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారూ, మీరు లేవనెత్తిన అంశంలోకి వెళ్లడం లేదు నేను. మార్గం చూపిస్తున్నాను సభ దృష్టికి తేవడానికి. You can avail various options. చర్చ కావాలంటే వేరే మార్గాలున్నాయి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): బాబ్లీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వం మాట కూడా వారు వినడం లేదు. ఇది మరో ఆల్మట్టి అవుతుంది.

మిస్టర్ స్పీకర్ : ఎయిడెడ్ అన్‌ఎయిడెడ్, ఫిజికల్లీ ఛాలెంజ్డ్, బాబ్లీ, సుప్రీం కోర్టు all the matters raised are important. But we have certain ways to highlight them. వీటన్నింటినీ చర్చించడానికి మార్గాలున్నాయి. అడ్జర్నుమెంటు మోషన్సు డిసెలవ్ చేశాను. Friday is supposed to be the Members' Day. ఎందుకంటే నాన్‌అఫీషియల్ రిజల్యూషన్సు మూవ్ అయివున్నాయి. 5 ఉన్నాయి. ఈ రోజు గల్ఫ్ లేబరు గురించి అర్థగంట చర్చ ఉంది. షార్టు నోటీస్ క్వశ్చన్సు, డిమాండ్సు, ప్రశ్నోత్తరాలు ఉన్నాయి. In a situation like this with Agenda so packed, I request the Members to co-operate.

( అంతరాయం)

ఇష్యూస్ ఇంపార్టెంట్ కాదని అనడం లేదు. You can come under different forms. మాట్లాడే సమస్యలు ఉన్నాయి. Definetely you can highlight it. ఈ రోజు హౌసు ఎజెండాని నిర్ణయించుకున్నాము. మీరు లేవనెత్తిన అంశాలను చర్చించడానికి స్కోప్ ఉంది. Most of them are listed for discussion. చాలా సబ్జెక్ట్సు ఉన్నాయి. అడ్జర్నుమెంటు మోషన్సు ఎప్పుడివ్వాలి, దేని మీద ఇవ్వాలి అనేవి రూల్సులోను, ప్రొసీజర్సు అండ్ ప్రాక్టీసెస్ లోను ఉంది. Inspite of that you are giving Adjournment Motions. అడ్జర్నుమెంటు మోషన్సును డిసెలవ్ చేశాను. చేస్తూ, ఏ విధంగా చర్చించాలో మార్గం సూచించాను. అజెండా మీకు వివరించి చెప్పాను. హై ఎజెండా ఉంది. Inspite of that if you insist, you will be losing your opportunities. Kindly co-operate with the Chair.

శ్రీ చాడా వెంకట రెడ్డి : వేలాది మంది సింగరేణి కార్మికులు వస్తున్నారు. సింగరేణి ప్రభుత్వరంగ సంస్థ.

మిస్టర్ స్పీకర్ : సింగరేణి ఇంపార్టెంటు సబ్జెక్టే. ఈ రోజు డిమాండ్సు చూడండి. ఎనర్జీ ఉంది. మీరందరూ ఇలా నిలబడి డిమాండ్సు చర్చకు రావడం లేదంటే ఎలా? సమయం ప్రకారం చేస్తే అన్నీ వస్తాయి. ఆ బాధ్యత అందరి మీద ఉంటుంది. You can raise it in Zero Hour or during the course of discussion on Demands.

డా. జి. విజయ రామారావు : గతంలో జరిగిన ఎన్‌కౌంటర్సు మీద కూడా చర్చించవలసిన ఆవశ్యకత ఉంది. ఈ రోజు జరిగిన ఎన్ కౌంటర్ మీద కూడా.

MR. SPEAKER: Already we have lost 10 minutes.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, ఆ వికలాంగుడు తప్పించుకోలేడు, పారిపోలేడు, తుపాకి పట్టలేడు.
ఉ. 8 . 40

మిస్టర్ స్పీకర్ : ఇది చర్చ కావాలంటే షార్ట్‌నోటీసు కు ఇవ్వండి . లేదా 304 క్రింద ఇస్తూ, టేకప్ చేయండి అని స్కోప్ చెబుతున్నాను . Within that you have to avail that. Same thing applies to all.

డా జి . విజయ రామారావు : అధ్యక్షా, వికలాంగుడు, తుపాకీ పట్టలేడు, తప్పించుకోలేడు, పారిపోలేడు .....

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావుగారూ, అసలు మాట్లాడితే మధ్యలో ఎందుకు ఆగరు ? అలాగే మాట్లాడుతూ వెళతారు .

డా జి . విజయ రామారావు : పూర్తిగా ఆయన వికలాంగుడు, మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి అత్యంత ప్రాధాన్యత కలిగిన, సభలో లేవనెత్తవలసిన, అంశం కాదా సార్ ?

మిస్టర్ స్పీకర్ : ఎడ్జర్నమెంట్ మోషన్ డిసెలౌ అయింది . ఈ అంశం లేవనెత్తడానికి, మాట్లాడడానికి చర్చించడానికి మీకు రెండు మూడు మార్గాలు చూపించాను . వాటిని ఉపయోగించుకోండి . అది కాక if you want anything more, you meet me in my Chambers. I will find a way out.

డా జి . విజయ రామారావు : అన్ని అంశాలు ఒకే పరిధి క్రింద చూడకూడదు .

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావుగారూ, వెంకట రెడ్డిగారూ you have to co-operate. ఇప్పటికే 10, 12 నిముషాలు ఐపోయింది .

డా జి . విజయ రామారావు : అన్నింటికీ ఒకే పద్ధతి చూపిస్తున్నారు . అన్ని అంశాలను ఒకే కొలమానం క్రింద కొలిచే పద్ధతి ఎట్లా సార్ ? ఇది మానవ హక్కులకు సంబంధించిన సమస్య . మానవహక్కులను కాపాడాలి సార్ .

మిస్టర్ స్పీకర్ : నేను కాపాడవలసింది సమయాన్ని . సమయం ప్రకారం అన్ని అంశాలు పూర్తి చేయాలి . దానిని ఉల్లంఘించితే ఎట్లా ? You are losing your time.

శ్రీ ఎన్ నరసింహా రెడ్డి (ముషీరాబాద్): సార్, ఏదన్నా చర్చకు ఇవ్వండి . మేము ఒప్పుకుంటాము . లేకపోతే హోంమినిస్టరుగారిని చెప్పమనండి .

డా జి . విజయ రామారావు : సార్, ఇది చర్చకు రాగలగిన అంశం క్రిందకు రాదా ? మానవహక్కులకు సంబంధించిన కాదా ?

MR. SPEAKER: I have come to your rescue.  నేను వేరే మార్గం కూడా చూపించాను .

డా జి . విజయ రామారావు :  అధ్యక్షా,  అతను పరుగెత్తలేడు,  నడవలేడు,  తుపాకి  పట్టలేడు,  దాడిని తప్పించుకోలేడు .  ఇది మానవ హక్కుల ఉల్లంఘన కాదా సార్ .

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెం . 5014, ఫారెస్ట్ మినిస్టరుగారూ , చెప్పండి .

శ్రీ ఎన్ . నరసింహా రెడ్డి : ఏదన్నా చర్చకు అనుమతించండి .  మీరు ఎట్లా చెబితే అట్లా వింటాము సార్ .

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను కదా .  You can raise the matter in Zero Hour.

డా . జి . విజయ రామారావు :  నడవలేక, తప్పించుకోలేని వికలాంగుడు  ఎట్లా ఎన్‌కౌంటర్ అవుతాడు సార్ .

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, సింగరేణి కార్మికుల భవిష్యత్తు  ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ : టుడే  ఇట్‌సెల్ఫ్ ఎనర్జీ మీద డిమాండ్స్ ఉన్నాయి .

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్,  ఈ రోజు వస్తుందా ? ఆ అవకాశం ఉందా మీరే చెప్పండి .

మిస్టర్ స్పీకర్ : ఇట్లా నిలబడితే ఎట్లా వస్తుంది .  సమయం వృధా అవుతున్నది .  You are a Floor Leader. You are well-versed.  Agenda is already fixed.  Our duty is to finish the Agenda.  ఎజెండా ఏ విధంగా పూర్తి చేయాలనేది మీకు తెలుసు .  If we step on one subject, we can completely finish Agenda.

డా . జి . విజయ రామారావు : అధ్యక్షా, వరప్రసాద్ శెట్టి  ఎన్‌కౌంటర్ సంఘటన  గతంలో  జరిగిన  ఎన్‌కౌంటర్లను నమ్మకుండా చేస్తున్నది .  మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన సంఘటన నమ్మశక్యం కాకుండా ఉంది .

MR SPEAKER: What is that విజయ రామారావుగారూ, ఎవరితో మాట్లాడుతున్నారు  ?  You are not going on record.  You are not permitted.  If you continue like this, it is not proper.  I have been advising you.

డా . జి . విజయ రామారావు : ఇది మానవ హక్కుల ఉల్లంఘన క్రిందకు వచ్చే అంశం .

మిస్టర్ స్పీకర్ :  యు ఆర్ లూజింగ్, మీకు చెప్పాను .  Kindly co-operate with the Chair.  I have told you. మీరు లేవనెత్తిన అంశం  - it is very important.  I am not disputing it.  But the Adjournment Motion has been dis-allowed.  డిసెలౌ అయిన తరువాత  మనకు ప్రాక్టీసెస్, ప్రిసిడెంట్స్, రూల్స్, రెగ్యులేషన్స్ ఉన్నాయి .  దేని క్రింద ఏ అంశం ఏ విధంగా  టేకప్ చేయాలో అవగాహన చేయడానికి  you meet me in my Chambers.  I will show you the option.  You and the Minister can sort it out.  You have to leave it now.

డా . జి . విజయ రామారావు : మంత్రిగారితో మాట్లాడిస్తాము అంటే we will agree.

మిస్టర్ స్పీకర్ : మీరు నా ఛాంబరులో కలిస్తే ఏ మార్గం ఉందో, ఏ విధంగా మాట్లాడి సమస్య పరిష్కారానికి స్పీకరు ఛాంబరుకు రమ్మని అనడానికి కారణం ఏమిటి ? ఇక్కడ చర్చించలేము కాబట్టి అక్కడకు ఆహ్వానించడం జరుగుతున్నది . దయచేసి అర్థం చేసుకోవాలి . I am inviting you to my Chambers.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్ ఇది కనీసం ఎస్ . ఎన్ . క్యూ క్రింద పోస్ట్ చేయండి .

MR. SPEAKER: You also meet me in my Chambers. I will sort it out.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## అటవీశాఖలో యూనిఫాం వస్త్రాల కొనుగోలులో దుర్వినియోగం

ప్రశ్న నెం .161(5014)

సర్వశ్రీ పి.శంకరరావు (షాద్‌నగర్), ఇ.ప్రతాప్ రెడ్డి (ఆత్మకూరు) – గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ) అటవీ శాఖలో యూనిఫారాల కొనుగోలులో లక్షలాది రూపాయలు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా ?

ఆ) యూనిఫారం క్లాత్‌ను కేంద్రప్రభుత్వ నోడల్ ఏజెన్సీ నుండి సేకరించాల్సి వున్న విషయం వాస్తవమేనా ?

ఇ) అయితే, దాని వివరాలు ఏమిటి ? ఈ విషయమై ప్రభుత్వం తీసుకున చర్య ఏమిటి ?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్ . విజయ రామరాజు):**

అ) లేదండీ ఇప్పటివరకు ఎలాంటి సేకరణ చేయలేదు .

ఆ) లేదండీ, ప్రారంభంలో భారత జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య లిమిటెడ్ నుండి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, దరిమిలా ఆరోపణలు రావడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మార్పుచేసింది .

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా పి . శంకర రావు : స్పీకర్ సార్, మంత్రిగారి సమాధానం కరక్టుగా లేదు . Whether the tender dated 16.03.2004 is correct or not. If it is correct, who are the participants and who got the Bid?

శ్రీ ఎస్ . విజయ రామరాజు : అధ్యక్షా, వాస్తవంగా ఏమిటంటే, ఫస్ట్ టైం Government indicated to purchase uniform cloth. భారత జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య లిమిటెడ్ పైన కొన్ని ఆరోపణలు వచ్చిన తరువాత మన గౌరవసభ్యులు డా . పి . శంకర రావుగారు ఏదైతే సూచించారో 16 . 1 . 2006 న దానికి సంబంధించిన టెండర్లకు కూర్చున్నారు . కానీ అప్పుడు ప్రభుత రిఫరెన్స్ నెం . 725/ ఓపి2006/ఇఎఫ్/ఎస్‌టి ప్రకారం పరిశ్రమల శాఖ కార్యదర్శి ఆప్కో నుండి కొనాలని మాకు చెప్పారు . దానివలన ఆపివేశాము . క్లాత్ కొనాలంటే టెండర్స్ వేయాలి . కానీ

గవర్నమెంట్ ఆప్కో నుండి కొనాలని అన్నందున దానిని క్యాన్సిల్ చేశాము . కాని పేపర్లకు పనులు లేవు, క్లాత్ కొనకపోతే అవినీతి జరిగింది, ప్రాజెక్టులు కట్టకపోతే అవినీతి జరిగింది అని ఇది చాలా టూమచ్ . టెండర్లు అసలు జరగలేదు .

శ్రీ ఇ . ప్రతాప రెడ్డి : సార్, ఈ రకంగా పేపర్లో వచ్చింది కనుక అవినీతి జరగలేదు అంటున్నారా ? పేపర్లలో ఏదంటే అది రాస్తారు, ఏమీ పనిలేదు అంటున్నారు . యూనిఫాం కొనడానికి ఏ పద్ధతిలో పర్చేజ్ చేస్తున్నారు ? ఇందులో 630/2005/హెచ్ వన్ కు లోబడి గ్వాలియర్, మఫత్‌లాల్, ఎస్ . కుమార్ మొదలైన కంపెనీల కంటే తక్కువ క్వోట్ చేసిన రేమండ్స్‌కు ఇచ్చిన విషయం వాస్తవం కాదా ? ఎన్ని కోట్ల వస్త్రాలు ప్రతి సంవత్సరం ఏ పద్ధతి మీద కొంటారు ? టెండర్లు పిలుస్తారా ? ఏవిధంగా కొంటారు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎస్ . విజయ రామరాజు : అధ్యక్షా, రు 1,25,00,000 ల వస్త్రాలు కొంటాము . దానికి సంబంధించి పర్చేజ్ కమిటీ ఉంది . ఆ కమిటీలో ఎడిషనల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, సోషల్ ఫారెస్ట్ ఛైర్మన్‌గా, ఎడినల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ పారెస్ట్ మెంబరుగా, ఎడిషనల్ సెక్రటరీ, ఫైనాన్స్ ఒక మెంబరుగా, ఎడిషనల్ సెక్రటరీ ఇ . ఇ . ఎస్ . టి . శాఖ ఒక మెంబరుగా, జాయింట్ డైరెక్టర్, ఇండస్ట్రీస్ ఒక సభ్యునిగా, ఎ . పి . రెసిడెంట్ జూనియర్ ఫారెస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఒక సభ్యునిగా వీరంతా ఆ కమిటీలో ఉంటారు . రేమండ్స్ రు . 145 మీటరుగా కోట్ చేశారు . ఆప్కో రు . 95 మీటరుగా క్వోట్ చేసింది . అది కాకుండా బలహీన వర్గాలు, దళితులు లాభపడతారని కూడా నిర్ణయం తీసుకుని లిడ్‌క్యాప్ ద్వారా బూట్లు, ఆప్కో ద్వారా యూనిఫాం జివో 8431/ఫారెస్ట్ /(1)06/02, తేదీ:23,2,2006 ద్వారా చేశాము . పేపర్లలో వచ్చిన తరువాత నేను పేపర్ చూచి డిపార్ట్‌మెంట్‌కు , అవకతవకలు జరిగాయని పేపర్లలో ప్రతికూలమైన వార్తలు వచ్చిందని రాస్తే దానికి సంబంధిరిన నివేదిక పంపారు . This is fair.

శ్రీ ఇ . ప్రతాప రెడ్డి : వాళ్లు పార్టిసిపేట్ చేశారా లేదా ? వాళ్లు తక్కువ క్వోట్ చేసిన విషయం వాస్తవమా కాదా? వారికంటే ఎక్కువ కోట్ చేసిన రేమండ్స్‌కు ఇచ్చిన విషయం వాస్తవమా కాదా అని అడుగుతున్నాను . అది తప్ప మిగిలిన విషయాలు చెబుతున్నారు .

శ్రీ ఎస్ . విజయ రామరాజు : చెప్పాను కదా అధ్యక్షా . 95 కంపెనీలు పార్టిసిపేట్ చేశారు . వాళ్లు పార్టిసిపేట్ చేసినా టెండర్లు ఖరారు చేయలేదు . అప్పుడు పేపర్లలో వచ్చింది . ఆ ప్రాసెస్ అసలు ఆపివేశామని కూడా చెబుతున్నాను .

## గంగాధర సబ్ డివిజన్‌లో రోడ్డు మరమ్మతు పనులలో దుర్వినియోగం

ప్రశ్న నెం .162( 4851)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) –గౌరవనీయులైన పంచాయతీరాజ్ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ) కరీంనగర్ జిల్లా, గంగాధర సబ్ డివిజన్ ప్రాంతంలో 29 రోడ్లు వేయడానికి మరమ్మతుల నిమిత్తం ఎం . ఎస్ నెం . 1573 జివో ద్వారా రు . 80,68,901 ల కోర్‌సెట్ నిధులను మంజూరుచేసిన విషయం వాస్తవమేనా ?

ఆ) నాణ్యత లోపించడం, ఆలస్యం జరగడం వల్ల లక్షలాది రూపాయలు దుర్వినియోగమవుతున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

**పంచాయితీరాజ్ శాఖామంత్రి (శ్రీ జె.సి.దివాకరరెడ్డి):**

అ) అవునండీ పనికి రు . 97 .85 లక్షలు మంజూరు చేయడమయింది .

ఆ) కాదండీ .

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ కె . రాములు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య . మొన్ననే ఒక మండల పరిషత్ మీటింగ్ జరిగితే రత్నాకర రావుగారు, నేను అక్కడ వున్నాము . ఆ సమావేశంలో సభ్యులు, సర్పంచ్‌లు ఈ విషయం లేవనెత్తారు . మంత్రిగారి సమాధానంతో సంతృప్తి చెందినా, ఇంతకుముందు చెప్పినట్లుగా పంచాయతీ రోడ్స్ విషయం చూచినపుడు వాటిలో నాణ్యత బాగా లోపిస్తుంది . దానిని మెరుగుచేయడానికి ప్రయత్నం చేస్తారా ? కరీంనగర్ జిల్లా, ముఖ్యంగా మా మెట్‌పల్లి నియోజకవర్గానికి ఏదన్నా టీంను పంపి ఈ రోడ్స్ సరిచేయడానికి, క్వాలిటి మెయిన్‌టెయిన్ చేయడానికి , ఇటువంటి పొరబాట్లు జరగకుండా చూడాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మా దృష్టికి రాలేదు . గతంలో జరిగిన దాని గురించి కొన్ని చోట్ల క్వాలిటీ బాగాలేదనే అభిప్రాయం ఉంది . విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కఠినంగా చేస్తున్నారు . మీరు చెప్పినట్లుగా ఆ టీంను కరీంనగర్ పంపుతాను . ప్రత్యేకించి మెట్‌పల్లికి పంపుతాను .

శ్రీ జె . రత్నాకర రావు (బుగ్గారం ) : అధ్యక్షా, కోర్నెట్, నాన్ కోర్నెట్ వర్క్స్ ప్రతి డివిజన్‌కు రావడం జరిగింది . అంతకుముందే ఇవి కోర్నెట్, మట్టిమీద మట్టి వేసే కార్యక్రమం, డాంబరు మీద డాంబరు వేసే కార్యక్రమం . ఇది పూర్తి అయినాయి . కానీ డాంబరు రోడ్స్ మెటల్ రోడ్లు పెండింగ్ పెడుతున్నారు . మట్టి రోడ్ రు . 1 లక్ష వెంటనే శాంక్షన్ చేస్తే ఫిల్ చేస్తున్నారు . డబ్బులు ఇస్తున్నారు . కోర్నెట్‌లో డాంబరుకు సంబంధించిన పనులలో డబ్బులు ఇవ్వడంలేదు . మంత్రిగారితో విజిలెన్స్ వారిని పంపి పనులు కాని వాటిపై చర్య తీసుకోవాలని కోరుతూ, మొత్తం కరీంనగర్ జిల్లా పరిస్థితి తెలియజేస్తున్నాను .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో 525 పనుల కోసం రు . 10 కోట్ల 35 లక్షల ఎస్టిమేటెడ్ వాల్యు అయితే టెండర్లు పిలిచినపుడు రు 7 కోట్ల 10 వేలకు రావడం జరిగింది . రు . 4 కోట్ల 75 లక్షలు ఖర్చుచేశాము . ఇంకా రు . 3 కోట్ల 55 లక్షలు ఖర్చు చేయాలంటే వారు స్పెసిఫిక్‌గా వర్క్ చెబితే, డబ్బు ఉంది, చేయాల్సిన కార్యక్రమం కాబట్టి చేస్తామని తెలియజేస్తున్నాను .

శ్రీ జె . రత్నాకర రావు : అధ్యక్షా, టెండర్లు ఎవరికయితే ఇచ్చారో మొత్తం డివిజన్ అంతా ఒకే కంట్రాక్టరు తీసుకున్నారు . మట్టికి సంబంధించి కోర్నెట్ పనులు చేసి నాన్ కోర్నెట్ డాంబరు, కంకర పనులు చేయడంలేదు . వెంటనే పర్యవేక్షణ చేయాలని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి : అధ్యక్షా, తప్పకుండా పర్యవేక్షణ చేయిస్తాము, పనులు కంప్లీట్ చేయించడం కూడా జరుగుతుందని తెలియజేస్తున్నాను .

## కోస్తా ప్రాంతాల అభివృద్ధి

ప్రశ్న నెం . 163(5147)

సర్వశ్రీ/శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), కె . విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు), మాగుంట పార్వతమ్మ (కావలి), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), ఎం . చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్నమొత్తాల పొదుపు, లాటరీలు, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని తీర ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు, నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే, సదరు కార్యం నిమిత్తం మంజూరు చేసే నిధుల మొత్తమెంత ?

**ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె.రోశయ్య):**

అ, ఆ మరియు ఇ) అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో ముందు మాట్లడే సందర్భం ఉంటుంది కానీ మా డిపార్ట్‌మెంట్‌కు ఇది సంపూర్ణంగా అర్థం కాలేదు . 2, 3 డిపార్ట్‌మెంట్స్ మధ్య తిరిగి చివరకు మేమే సమాధానం చెబుతున్నాము . నా సమాధానం గౌరవనీయులైన సభ్యులు అంతా నెల్లూరు జిల్లా నుండి వున్నారు . ఆ జిల్లా నుండి అయినా కృష్ణపట్నం మిగతా కోస్టల్ ఏరియా డెవలప్‌మెంట్ గురించి ప్రశ్నించి ఉంటారనే భావనతో ఈ సమాధానం చెబుతున్నాను . క్వశ్చన్ - whether it is a fact that the Government are taking special measures to develop the coastal areas in the State? కోస్టల్ ఏరియా డిస్ట్రిక్ట్స్ గానీ, జనరల్‌గా కోస్టల్ ఏరియాలస్, దీనికి సమాధానం మాత్రం నో అని గానీ నేను ఇతర వివరాలు అందిస్తున్నాను . బి కి సమాధానం నో సార్ . ఈ సమాధానం టెక్నికల్‌గా వారు అడిగిన దానికి కాంప్రహెన్సివ్ డెవలప్‌మెంట్ ఏదన్నా ఉంటే లేదని చెప్పాను . కానీ చాలా పెద్దలో విశాఖపట్నం నుండి గంగవరం, గంగవరం నుండి కాకినాడ వరకు పెద్దఎత్తున పోర్ట్ డెవలప్ చేయాలని అనుకుంటే, కొంతమంది మారిటైన్ యూనివర్సిటీలు రెండు పెట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది . మనకు సంపూర్ణమైన అర్హత ఉంది కనుక రెండింటిలో ఒకటి విశాఖలో పెట్టాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచించి కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగింది . అలాగే సెట్లింగ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సైజ్ షిప్‌యార్డుల సైజులో ఉండేట్లు గంగవరం పోర్ట్ డెవలప్‌మెంట్ ఇన్ ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ ఇన్ ఎ . పి . దానికి కూడా మనకు రోడ్ కమ్యూనికేషన్స్, రైల్వే కమ్యూనికేషన్స్ ద్వారా సాధ్యం కాకపోవచ్చు . వాటికి వత్తిడి ఎక్కువ అయింది . వాటర్ వేస్ డెవలప్‌మెంట్ గురించి చాలా కాలంగా ఆలోచన చేస్తున్నారు . ఇటీవల కాలంలో దీనికి కొంత ప్రాధాన్యత వచ్చింది . దీనిని దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రంలో ఈ వాటర్ వేస్ డెవలప్‌మెంట్ గురించి కేంద్రప్రభుత్వాన్ని అడిగాము . ముఖ్యంగా గోదావరి నదిపై భద్రాచలం, రాజమండ్రి, కృష్ణా నదిమీద వజీరాబాద్, ప్రకాశం బ్యారేజ్, వీటిని ఇంటిగ్రేట్ చేస్తు కాకినాడ కెనాల్, ఏలూరు కెనాల్, కొమ్మమూరు కెనాల్, బకింగ్‌హ్యాం కెనాల్ as National Water Ways submitted to the Government of India. వీటిని ఎప్పటికప్పుడు కోస్టల్ లైన్ మనకు ఉన్న 965 కిలోమీటర్ల లెంగ్త్ అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటని ఆలోచన చేస్తున్నాము . National Policy for Maritime sector - Proposals were submitted for shipment of National Sea Route and associated coastal/maritime infrastructure along with non-coastal districts of Andhra Pradesh. అలాగే కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధి దీనికి

రు . 1000 కోట్లుతో కృష్ణపట్నం పోర్టును డెవలప్ చేస్తే పోర్ట్ మాత్రమే కాకుండా పవర్ ప్రాజెక్టుల కోసం చాలాకాలం నుండి ప్రయత్నం చేస్తున్నాము . అది ఒక కొలిక్కి రాకపోవడం వలన కృష్ణపట్నం పోర్ట్ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని మనకున్న కర్ణాటకలో హోస్పేట, బళ్లారి నుండి , కడప జిల్లా నుండి కాని ఐరన్ ఓర్‌ను కృష్ణపట్నం పోర్ట్‌నుండి ఎక్స్‌పోర్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిని డెవలప్ చేయాలని ఆలోచిస్తున్నాము .

**ఉ.9.00**

ఇప్పుడు మద్రాసు వెళ్లాల్సి వస్తోందనే దృష్టితో, ఒక వెయ్యి కోట్ల రూపాయల ఖర్చుతో దీనిని డెవలప్ చేయాలని ఆలోచిస్తున్నాము. అలాగే114 k.m. length of Railway line, Objulavaaripalem to Krishnapatnam వరకు అడుగుతున్నాము. ఇది బహుశా ఒక రూపం ధరిస్తుంది. National Mineral Development Corporation has been requested to enter into Agreement with Krishnapatam Port for exports. కోస్టల్ లైన్ డెవలప్ చేయడానికి అనేకమైన పథకాలు ఉన్నాయి. వారు వేసిన ప్రశ్నను చూసి ఊహాజనితమైన సమాధానాన్ని మాత్రమే చెపుతున్నాను. టెక్నికల్‌గా కరక్ట్ అని నేను చెప్పడం లేదు. Request for sanction of aqua culture processing scheme అలాగే Development of Jawaharlal Nehru Pharma City at Parawada apart from Textile Park that is likely to come. Special Economic Zone క్రింద, అలాగే Promotion of Industry using Petrochemicals కూడా ఆ కోస్టల్‌లైన్‌లో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, నమస్కారం. ఈ ప్రశ్నను ఏ శాఖకు వేయాలా అని ఆలోచించాను. దీనికి సమర్ధవంతంగా, సమాధానం చెప్పగల వారు నాకు ఒక్క రోశయ్య గారే కనిపించారు. ఆయనకు ప్రశ్న వేస్తే సవివరమైన సమాధానం వస్తుందనే ఈ ప్రశ్నను వేయడం జరిగింది. పెట్టుబడులు రాబట్టడానికి ప్రభుత్వంకి ఉన్న చిత్తశుద్ధి మేరకు, సదుపాయాల కల్పనలో ముఖ్యమంత్రి గారు అత్యంత శ్రద్ధ చూపిస్తున్నా ఒక ప్రత్యేకమైన శాఖను ప్రారంబించలేదనే విషయం కనిపిస్తోంది. ఇందులో భాగంగా కోస్టల్ కారిడార్ అనేది ఉంది. ఆంధ్ర ప్రదేశ్ మౌలిక వసతుల కల్పన కార్పోరేషన్‌కి, ఈ కారిడార్ నిధులు కేటాయించాలన్న ఆలోచన ఈ ప్రభుత్వం దృష్టిలో ఉందా. 20వేల కోట్ల వరకు పెట్టుబడలు రాబట్టాలని, మన పారిశ్రామిక పంచవర్ష విధానంలో ప్రతి నిమిషం ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇటువంటి, కోస్టల్ ఏరియాలో కమ్యునికేషన్స్ అభివృద్ధి చేయాలి. ఆ ప్రాంతాల్లో బిలో పావర్టీలైన్ క్రింద దాదాపు 80శాతం మంది ఉన్నరు. కోస్టల్ ఏరియాల్లోని పల్లెకారులు ముఖ్యంగా సముద్ర ఉప్పునీటిపై ఆధారపడుతున్నారు. కమ్యునికేషన్స్‌ని డి.ఓ.టి. క్రిందైనా డెవలప్ చేయాలి. ప్రభుత్వం ఇచ్ఛాపురం నుండి యాంబంటి వరకు నాలుగు లైన్స్ రోడ్డు వేసే ఆలోచనలో ఉంది. కృష్ణ పట్టణంలో పవర్ స్టేషన్ ఏర్పాటుకి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేశారు. నెల్లూరు విషయానికి వస్తే, యాంబంటిలో లెదర్ షూ ఫ్యాక్టరీ వస్తోంది. కడప జిల్లా నుండి మా కోస్టల్ ఏరియావరకు రైల్వే లైన్ వస్తోంది. ట్రాన్స్‌పోర్టేషన్, కమ్యునికేషన్ వంటి వాటిని డెవలప్ చేస్తే కొంత వరకు వారు అభివృద్ధి చెందుతారు. కాబట్టి ఈ ప్రాంతం పేద ప్రజలకు ఇవి తప్పక చేయాల్సి ఉంది. 1978వ సంవత్సరంలో తుఫాను షెల్టర్స్‌ని నిర్మించారు. ప్రస్తుతం అవి శిధిలావస్థలో ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేసే పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను. నెల్లూరు జిల్లాకి ఒక ప్రత్యేక ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇవన్నీ రావడంతోనే ప్రత్యేకత వచ్చేస్తుంది కదా.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :-ఇవన్నీ ఒక్క రోజులో అయ్యేవి కావు. ఇచ్ఛాపురం నుండి యాంబంటి వరకు ఒక్క రోజులోనే అయిపోతుందని అనుకోవడం లేదు. ఈ ప్రభుత్వంలో ఈ పనులకు అంకురార్పణ జరుగుతోంది. దానికి గాను ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా జిల్లాకి ప్రత్యేక ప్యాకేజీని ఏ స్టేజ్‌లో ఎంటర్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల) :– అధ్యక్షా, ప్రశ్నలో కొంచెం యాంబిగ్యుటీ ఉన్నా, ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు చాలా స్పెషల్‌గా ఇంట్రస్ట్ తీసుకొని ఏ ఏ డెవలప్‌మెంట్ యాక్టివిటీలు చేయాలో చెప్పారు. సంతోషం. మేము ప్రతి సంవత్సరం తుఫానులకు గురౌతున్నాము. ఈ తుఫానులను అవాయిడ్ చేయడానికి ఏమి చేయబోతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తోందా, లేదా. రెండవది, నిజాం పట్నం దగ్గర షిప్ యార్డు విషయం గురించి ఆలోచించండి. కోస్తా ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో సాల్ట్ అనేది బేసిక్‌గా ఉంది. ఈ సాల్ట్ ఇండస్ట్రీని డెవలప్‌చేయడానికి, నేషనల్ హైడ్రాక్సైడ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి, అభివృద్ధి చేయడానికి ఏమైనా possibilities ఉన్నాయా. కోస్టల్ రైల్వేలైన్ ఏదైతే ఉందో, దాని వత్తిడి తగ్గించడానికి ప్యారలల్‌గా ఇటు హైదరాబాద్ నుండిగానీ, మద్రాస్ నుండి గాని ప్యారలల్‌గా లైన్ నడికుడి నుండి పొదిలి, దర్శి మీదుగా తీసుకువెళ్లి గూడురు దగ్గర కలిపే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా. లేకపోతే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేను చెప్పిన విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టగల్గుతారో ఆర్థిక శాఖ మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :– గౌరవనీయులైన వివేకనందరెడ్డి గారు మాట్లాడుతూ, ఈ సీ కోస్టుని అభివృద్ధి చేయడానికి, వీటన్నిటిని కలిపి ఇంటిగ్రేట్ చేసి ఏ.పి.ఐ.ఐ.సి. క్రింద గానీ, మరో సంస్థ క్రింద గాని ఏర్పాటు చేసి ఈ సీ కోస్టుని అభివృద్ధి చేయడానికి ఆలోచిస్తారా అని అడిగారు. రోడ్డు, కమ్యునికేషన్స్‌ని అభివృద్ధి చేయాలంటే, పోర్టులను అభివృద్ధి చేయాలంటే రోడ్లు మరియు భవనాలను చూసే మంత్రిత్వ శాఖ ఉంది. వారు ఈ విషయాన్ని పరిశీలిస్తారు. ఆ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి గల అవకాశలు, వాటిని మెరుగుపరిచే విషయాలను షోకేస్‌లో పెట్టి, పరిశ్రమల శాఖ చుస్తుంది. పవర్ సంబంధిత విషయాలను పవర్ శాఖ చూస్తుంది. అలా వివిధ శాఖలు వివిధ అంశాలను పర్యవేక్షిస్తున్నాయి. ఒక కోస్టల్ లైన్‌ను అభివృద్ధి చేయడానికి, అన్ని శాఖలను ఇంటిగ్రేట్ చేస్తే, అలాగే, రాష్ట్రంలో మిగిలిపోయిన ప్రాంతాలు ఉదాహరణకు, బాగా వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా, రాయలసీమ లేకపోతే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణాల్లో ఎక్కడికక్కడ మనం ఒక ఏజన్సీని క్రియేట్ చేయడం కష్టమౌతుంది. ఈ శాఖల మధ్య ప్రాపర్ కో–ఆర్డినేషన్ ఏర్పాటు చేసి, ఒకవేళా ఇంకా ఎఫెక్టివ్ కో–ఆర్డినేషన్ కావాల్సి వస్తే దానిని ఏర్పాటు చేసి ఓవర్‌ఆల్ డెవలప్‌మెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ, కోస్తా ప్రాంతం తరచూ తుఫానులకు గురై విపరీతంగా నష్టం జరుగుతోందని అన్నారు. నేనూ ఆ ప్రాంతం నుండే వచ్చాను. ఆ మాట వాస్తవం. తుఫానులను అవాయిడ్ చేసే టెక్నాలజీ ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడా రాలేదు. తుఫాను వచ్చినప్పుడు అధికమొత్తంలో నష్టం వాటిల్ల కుండా చూసేందుకు, డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ లో కొంత అనుభవం సంపాదించాము. కేంద్ర ప్రభుత్వం కూడా డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో మన రాష్ట్రానే ఆదర్శంగా తీసుకొంది. తుఫానులు వచ్చినప్పుడు జనావాసాలపై పడి, నష్టం కలగకుండా ఉండడానికి సీ కోస్టు పైన ప్లాంటేషన్స్ వేయాలని చాలా కాలంగా ఒక ఆలోచన ఉంది. ఉ.9.10

పరిశ్రమలకు సంబంధించినంత వరకూ ఒక మాట చెప్పాలి. నేను కూడా మంత్రి వర్గంలో ఉన్నాను. ఆ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, మంత్రి గీతారెడ్డి గారు గాని, ముఖ్యమంత్రి గారు గాని స్వయంగా చూస్తున్నారు. ఉదాహరణకు తడ ప్రాం తంలో వివేకానంద రెడ్డి గారికి కూడా ఆసక్తి ఉంటుంది. Adidas అనే షూ మేకింగ్ పెద్ద కంపెనీ అక్కడ పెట్టడానికి వారు అంగీకరించారు. ఫైనల్ స్టేజిలో ఉంది. ఫౌండేషను వేయడం కూడా జరిగింది. నెలకు ఒక పది లక్షల జతల బూట్లు గాని, చెప్పులు గాని అక్కడ తయారు చేయడానికి అవకాశం ఉంది. దాని ద్వారా 30 వేల మందికి ఎంప్లాయిమెంటు ఆపర్ట్యూనిటీ వస్తుంది. చదువులతో నిమిత్తం లేదు. ట్రైనింగు వారే ఇస్తారు. 30 వేల మందిలో 20 వేల మంది మహిళలు కావడం మనం గమనించాలి. అందువల్ల industrial development లో ఏ ఏరియాను విస్మరించడం గాని, ప్రాధాన్యతను తగ్గించడం గాని కాదు. ముఖ్యంగా ఆ లైనులో సీ కోస్టులో ఉన్నటువంటి ఎడ్వాంటేజెస్ మరి కొన్ని అదనంగా ఉన్నాయి. కాబట్టి వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం సకల ప్రాధాన్యతలు ఇచ్చి, ప్రయత్నం చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

నిజాంపట్నం పోర్టు డెవలప్‌మెంట్, అక్కడ నుంచి ఒక పోర్టు రాబోతున్నది. చీరాల వద్ద నాకు, వెంకటరెడ్డి గారికి ప్రత్యేకమైన ఆసక్తి ఉన్నచోట డెవలప్‌మెంటు గురించి ఓడరేవు డెవలప్‌మెంటు గురించి కొంతకాలం క్రితం షిప్ బ్రేక్ యూనిట్ రావాలని ఒక ఆలోచన చేయడం జరిగింది. అయితే దానికి కొన్ని సమస్యలు వచ్చాయి. సమస్యలు ఎదురుకావడం మూలంగా అది వెనక్కు పోయింది. అది కాకపోయినా పోర్టు డెవలప్‌మెంటు కోసం అవి మేజర్ పోర్టు లు కావు. మైనర్ పోర్టు లు . వాటి డెవలప్‌మెంటు కోసం ఆలోచన చేస్తాము.

అలాగే తడ నుంచి ఇచ్ఛాపురం. నేను నా చిన్నతనం నుంచి వింటున్నాను. ఒక పేర్లల్ నేషనల్ హైవే అక్కడ ఉండాలని. తడ నుంచి ఇచ్ఛాపురం కోసం చాలా కాలం క్రితం రూ.900 కోట్లు ఎస్టిమేటు వేయడం జరిగింది. ఇప్పుడు ఎన్ని వేల కోట్లు అవుతుందో తెలియదు. 4 లేన్ రోడ్డు కింద కొంత ప్రాబ్లెమ్ వస్తుంది. పేర్లల్ రోడ్డు ఇంకా ఇప్పుడు తీసుకోకపోవడం, ఇప్పుడు ఉన్న రోడ్డు కూడా, పూర్తి అయిన రోజున, it will work as a parallel road.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, గౌరవ మంత్రి రోశయ్య గారు విశాఖ పట్నం నుంచి నెల్లూరు వరకు మాత్రమే మాట్లాడుతున్నారు. శ్రీకాకుళం గురించి మాట్లాడలేదు. ఎక్కువగా గంగపుత్రులు ఉన్నటువంటి జిల్లా శ్రీకాకుళం జిల్లానే. ఇచ్ఛాపురం నుంచి ఎచ్చెర్ల వరకూ సుమారు 140 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న జిల్లా శ్రీకాకుళం. దాన్ని గురించి వారు ఎక్కడా ప్రస్తావన చేయలేదు. అయితే నేను మంత్రి గారిని కోరుతున్నాను, శ్రీకాకుళం జిల్లాలో పెద్ద పెద్ద పోర్టులు ఏవీ లేవు. ఉన్నటువంటి ఒకే ఒక్క పోర్టు భావనపాడు ఫిషింగ్ హార్బర్. ఒరిస్సాలో తప్ప మాకు హార్బర్లు లేవు. మళ్లీ విశాఖపట్నం వద్దనే హార్బరు ఉంది. అంటే సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉంది. కాబట్టి ఇక్కడ కూడా చిన్న హార్బరు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అందువల్ల మత్స్యకారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ భావనపాడును అభివృద్ధి చేస్తే, మా జిల్లా మత్స్యకారులకు ఉపయోగం ఉంటుంది. దానిని గురించి ఆలోచన చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ఈ తీర ప్రాంతం అభివృద్ధితో బాటు అక్కడ నివశిస్తు న్న గంగపుత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. గతంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నపుడు శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో రూ.10 వేల కోట్ల ప్రత్యేక ప్రాజెక్టు ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. అయితే జిల్లా జిల్లాకు కాకుండా ఇచ్ఛాపురం నుంచి తడ వరకూ ఉన్న తీర ప్రాంతంలో మత్స్యకారులందరికీ మనం ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకుల సహాయంతో ఒక ప్రాజెక్టును తయారుచేసే ఏర్పాటు చేస్తే, వారి అభివృద్ధికి తోడ్పడుతుంది. గత సంవత్సరం సునామీ వచ్చినపుడు మంత్రి గారు చెప్పారు. మనకు సైక్లోను వచ్చినా, ఏం వచ్చినా వాటిని అరికట్టడానికి అవకాశం లేదని. అయితే వాటిని ముందుగా తెలుసుకోడానికి ఒక సెంటరును విశాఖపట్నంలో ఏర్పాటు చేద్దామని. సునామీ వచ్చినపుడు అసెంబ్లీలో చర్చ జరిగినపుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, ముందుగా వచ్చే పరిణామాలను తెలుసుకోడానికి విశాఖపట్నంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మనం అనుకున్నాము. చర్చ జరిగి రెండు సంవత్సరాలైంది. దానిని గురించి మాట్లాడటం లేదు. దానిని గురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. మంత్రి గారూ, parallel రోడ్ గురించి గతంలో ఒక ప్రతిపాదన ఉంది. ఇచ్ఛాపురం నుంచి తడవరకు తీరప్రాంతానికి సంబంధించిన నేషనల్ హైవే ఉంటే బాగుంటుందనే ప్రతిపాదన ఉంది. ఎస్టిమేషన్ ఉంది అన్నారు. కాబట్టి దానిని బయటకు తెచ్చి వెంటనే ప్రారంభించినట్లైతే ఇప్పటికి కాకపోతే ఎప్పటికైనా అది కావడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు అన్ని రిటన్ జవాబులు చెప్పారు. ఓరల్ గా జవాబులు చెప్పారు. ఒకటి క్లారిటీ కోసం తమ ద్వారా వారిని అడుగుతున్నాను. సమర్థవంతమైన మంత్రిగా వారు జవాబు కోరుతున్నాను. డిపార్ట్‌మెంట్ డిపార్‌మెంట్ మధ్య సహకారం లేదు. కోస్టల్ ఏరియా డెవలెప్‌మెంటుకు సంబంధించి, ప్రత్యేకంగా విశాఖపట్నానికి

సంబంధించి గంగవరం పోర్టుకు సంబంధించి ఆ గ్రామంలో 4 వేల పై చిలుకు జనాభా ఉంటే అంకదులో 3 వేల మంది మత్స్యకారులు ఉన్నారు. వారూ అభివృద్ధిలో భాగమే. 1987 వ సంవత్సరంలో మొదలయింది. అది నడవాలి. ఎందుకంటే ఒకసారి వారు ఉంటారు, ఒకసారి సముద్రంలోకి పోతారు. రోడ్ మీదకు రావాలంటే 8 రూపాయల చార్జ్ వారికి అవుతుంది. అందువల్ల ఈ 3 వేల మందిని 7 కి.మీ. దూరంలో బోట్లు పెట్టుకోమని వారు చెప్పారు. ఆ విధంగా పెట్టుకున్నట్లయితే వారు సముద్రంలోకి పోవడానికి బోటును తీసుకు పోవడానికి చాలా ఇబ్బంది పడవలసి ఉంటుంది వారి బ్రతుకులు ఎక్కడకు పోతాయో, ఏమవుతాయో ఒకసారి ఆలోచించండి. ఒక డిపార్టుమెంటుకు మరో డిపార్టుమెంట్‌కు కో ఆర్డినేషన్ లేకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్న మాట వాస్తవం . ఈ ప్రశ్న ఎన్ని డిపార్ట్‌మెంట్సుకు తిరిగిందో, అలాగే ఈ మత్స్య కారుల విషయం, తంతు అలాగే ఉంది. 1987 వ సంవత్సరం నుంచి మత్స్య కారులను పశువుల కంటే హీనంగా చూస్తున్నారు. ఆ విషయాన్ని గురించి నేటి మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు ఈ ప్రక్కన ఉన్నప్పుడు బాగా గొడవ చేశారు. ఆ విషయం అందరికీ తెలుసు. కాబట్టి వారి హీన స్థితి గురించి ఒకసారి ఆలోచించాల్సి ఉంది. ఈలాటి పేదలను అభివృద్ధి పంథాలోకి తీసుకు పోవాలి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మొట్టమొదటనే మనవి చేశాను. ఈ ప్రశ్న ఒక్క డిపార్టుమెంటుకు సంబంధించింది కాదు. ఉదాహరణకు అచ్చన్నాయుడు గారు కూడా మనవి చేశారు. కోస్టల్ ఏరియాలో ముఖ్యంగా శ్రీకాకుళం అని నేను చెప్పాను. బహుశా వారు విని ఉండరు. నేను శ్రీకాకుళం జిల్లాను మెన్షన్ చేశాను. దానిని మరచి పోవడం ఎలా సాధ్యం అవుతుంది? అన్ని జిల్లాలకంటే కోస్టల్ ఏరియా ఎక్కువ length ఉన్నటువంటి జిల్లా శ్రీకాకుళం అని చెప్పడం జరిగింది. అక్కడ మారిటమ్ Board ఏర్పాటు చేయబోతున్నాము. తర్వాత దాని అభివృద్ధి కోసం , ఇంకా ఏ రకమైన అభివృద్ధికి అవకాశం ఉందో అంతకంటే ఎక్కువగా స్పెషలైజ్ చేసే ఆలోచన చేసి వారి అభివృద్ధికి అవకాశం కల్పిస్తాము.

పెద్దలు నర్సింహయ్యగారు గంగవరం పోర్టు డెవలెప్ కావాలి అన్నారు. కానీ దాదాపుగా 4 వేల మంది మత్స్యకారులు ఉన్నారు. 3 వేల మంది దెబ్బతినే ప్రమాదం ఉంది అంటున్నారు. ఈ ప్రశ్నకు సంబంధించింది కాదు. నేను చెప్పింది, ఊహించి చెప్పాను అంటున్నారు మీరు. ఊహించి చెప్పడం కాదు , ఇప్పుడు మీరు చెప్పిన సలహాలను దృష్టిలో పెట్టుకుని తప్పకుండా వారి క్షేమాన్ని , వారి బ్రతుకులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలన్న మీ మాటలతో నూటికి నూరు పాళ్లు నేను అంగీకరిస్తున్నాను. అభివృద్ధి అన్నది ఏదో ఒక వర్గానికి అన్యాయం చేసి మిగతా వారికి అభివృద్ధి చేయాలన్నది కాదు. అందరికీ కూడా అభివృద్ధి కలిగే విధంగా చర్యలు తీసుకోవడం, వారి క్షేమం కూడా చూస్తాము.

## పత్తి, మిరప, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర

ప్రశ్న నెం.64(5238)

సర్వశ్రీ పి.కేశవ్ (ఉరవకొండ), కె. బలరామ కృష్ణమూర్తి (అద్దంకి) – గౌరవనీయులైన మార్కెటింగు శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఈ సంవత్సరం ఖరీఫ్ సీజనులో రైతులు పత్తి, మిరప, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధరలను పొందడం జరుగలేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ) :

అ) లేదండీ.

ఆ) సంబంధిత సేకరణ ఏజన్సీలు రైతులకు కనస మద్దతు ధరను సమకూర్చాలని, పత్తి, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియను చేపట్టాయి. అయితే, మిరప పంట కొనుగోలు విషయంలో అవసరం ఏర్పడినపుడు కేంద్ర ప్రభుత్వ పూర్వానుమతితో మార్కెటులో ప్రమేయం కల్పించుకునే పథకం కింద చేపట్టడమయింది.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, వారు అభినందించమని అన్నారు. ఓక్స్ వ్యాగన్ నుంచి వారు మార్కెటింగ్ శాఖ మంత్రిగా రావడం చాలా సంతోషం . నిజంగా నేను వారిని అభినందిస్తున్నాను.
ఉ.9.20.

ఈ రోజు మిర్చి, కాటన్, మొక్కజొన్న ఈ మూడు పంటలవల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి పోయిన సంవత్సరం కంటే కొద్దిగా ఫర్వాలేదు. మొక్కజొన్న పోయిన సంవత్సరం కంటే ఫర్వాలేదు. కాటన్ పరిస్థితి మెరుగుకాలేదు. కాటన్ విషయంలో పోయిన సంవత్సరం 2002 కోట్ల రూపాయలు దాకా నష్టపోయారు. మిర్చి మీద 1000 కోట్ల రూపాయలు దాకా నష్ట పోయారు. ఈ రోజు రైతులు కాటన్ కూడా తక్కువ సంఖ్యలో వేయడం జరిగింది. పోయిన సంవత్సరం లక్షా 90 వేల క్వింటాళ్లు కాటన్ వేస్తే ఈ సంవత్సరం దాదాపు 80 వేల క్వింటాళ్లు రావడం జరిగింది. కాటన్ ఇంకా 20 వేల క్వింటాళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సుమారు సగానికి పడిపోయింది. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. చైనాలో కూడా పూర్తిగా కాటన్ దిగుబడి తగ్గిపోయింది. బయట రాష్ట్రాలలో కూడా కాటన్ పూర్తిగా దిగుబడి పడిపోయింది. ఈరాష్ట్రంలో కల్తీ విత్తనాలు అనుకోండి, ఎక్కువ వర్షాలవల్ల అనుకోండి కాటన్ దిగుబడి బాగా దెబ్బతిన్నది. మా వరంగల్ జిల్లాలో ఆర్‌సిహెచ్ 2 విత్తనం మూడు లక్షల ఎకరాల్లో కాటన్ పూతరాలిపోయింది కాయరాలేదు. దాని వల్ల కూడా కాటన్ దిగుబడి తగ్గింది.

మిష్టర్ స్పీకర్: అడగండి.

శ్రీ ఇ.దయాకరరావు:అధ్యక్షా, ఈ రోజు కాటన్ ధర సిసిఐ వాళ్లు 1900 రూపాయలకు ధర నిర్ణయించారు. బయట 1400, 1800 రూపాయల వరకు క్వింటాలు రైతుల దగ్గర నుంచి నేరుగా కొంటున్నారు. గతసారి ఈ ప్రభుత్వానికి నేను గుర్తు చేస్తున్నాను. 22.12.2001 రోజున వ్యవసాయఉత్పత్తుల కనీస మద్దతు ధర చర్చకు వచ్చింది. మీరు కూడా సభలో ఉన్నారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు అప్పుడు ప్రతిపక్షనాయకులుగా మహారాష్ట్ర, కర్నాటక లాగా అవసరమైన పెట్టుబడి పెట్టండి మీరు కొనండి, మహారాష్ట్ర కాటన్ ఫెడరేషన్ వారు పత్తి రైతులకు కనీస క్వింటాలకు 400, 500 రూపాయల దాకా మద్దతు ధర ఇచ్చి కొంటుంది ఇప్పటికే సుమారు 500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది , ఆరోజు ప్రతిపక్షనాయకులుగా మాట్లాడారు.

మిష్టర్ స్పీకర్: ప్రశ్న లు అడగండి.

శ్రీ ఇ.దయాకరరావు: అధ్యక్షా, మీ అందరికి తెలుసు, ఆ రోజు ప్రతిపక్షనాయకులు మాట్లాడింది. డీజల్ ధరలు పెరిగాయి. నీటితీరువా చార్జీస్ పెరిగాయి, కిరసనాయిల్ ధర పెరిగింది.

మిష్టర్ స్పీకర్: దయాకరరావు గారు పాతది చెబుతున్నారు. ఇప్పుడు డిమాండ్ వుంటే చెప్పండి. You cannot go into a full Debate. సపోర్టు ప్రయిస్ విషయంలో మీరు చాలా స్పెసిఫిక్‌గా అడిగారు. దానిని కొంచెము బ్రీఫ్‌గా చెప్పాలి.

శ్రీ ఇ.దయాకరరావు: అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వంలో 22.12.01 ఆ రోజు ప్రతిపక్ష నాయకులు మా ట్లాడుతూ మహారాష్ట్ర లోపల .............................

మిష్టర్ స్పీకర్: మీరు ప్రశ్నలు వుంటే అడగండి. ఏంది అంటే ఏమిటి, కాటన్‌పైన మీరు ప్రశ్నలు అడగండీ, నేను రిపీటెడ్‌లీ మీకు మెన్షన్ చేస్తున్నాను. మీకు అడ్వైజ్ చేస్తున్నాను. I am asking you, yes if you want to raise questions, raise questions. ప్రశ్నలు లేకుండా I cannot help you.

( ఈ సందర్భంలో ఇ.దయాకరరావు పోడియం దగ్గరకు వచ్చారు, అచ్చంనాయుడు ఇంకా కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు పొడియం దగ్గరకు వచ్చారు.)

నేను మీకు 3 సార్లు అడిగాను, మీరు ప్రశ్నలు వుంటే అడగండి. What is this? This is not proper. You go back to your seat. This is not the behaviour. What are you trying to do? మీకు రిపీడెట్‌గా చెబుతున్నాను ప్రశ్నలు అడగండి, ప్రశ్నలు అడగండి ప్రశ్నలుఅడగండి. You get back to your seat. You cannot dictate to the Chair. Get back to your seat. You are ordered to go back to your seat. This is unruly behaviour. You are ordered to go back to your seat. This is an order to you. Go back to your seat. Crossing all limits. నేను ఒకసారి కాదు మూడు సార్లు మీకు చెప్పాను, ఒకసారి కాషన్ చేశాను, రెండు సార్లు చెప్పాను ఏదన్నా ప్రశ్నలు వుంటే అడగండి, లేకుంటే వదిలివే యండి అని చెప్పాను. మీరు ఇక్కడికి రావడానికి కారణం ఏమిటి? నేను మిమ్ములను ఆపమనలేదు. నేను మీకు 3 సార్లు స్పష్టంగా చెప్పాను. మీకు ఏదన్నా ప్రశ్న వుంటే అడగండి. I have told you three times. You have to listen to the Chair. క్వొశ్చన్ అవర్లో ఏదన్నా వుంటే అడగాలి. Is this the way? Did I stop you from questioning the Government? నేను మీకు సంపూర్ణగా సమయం ఇచ్చాను. This is unfair. Such behaviour will not be tolerated Mr.Dayakar Rao. మీరు ఏమి ప్రశ్నలు ఉన్నాయి అడగండి. But you went on and on and on. This is not proper. No, I will not tolerate such things. This is not done.

(అంతరాయం)

సప్లిమెంటరీ ప్రశ్నలు ఏ విధంగా అడగాలి రూల్సు చూడండి. Should I read out the procedure? మీరు కొంచెము డివియోట్ అయినా సరే నేను రిలేటెడ్ ఏమన్నా చెబుతారు,ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు చెప్పాను. I adopted flexibility. మీకు చెప్పాను మీరు ప్రశ్నలు అడగండి ఒకసారి చెప్పాను, రెండు సార్లు చెప్పాను, మూడు సార్లు చెప్పాను. But beyond this, you cannot go on like this. ఏమైనా మీకు ప్రశ్నలు లేకుండా, I went back to your party Member only. I have asked him to raise questions. ఆ విధంగా వుంటుంది, కాని నేరుగా ఇక్కడకి రావడం ఏమిటి? When the Chair has been advising you, you have to follow it.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వదిలి తమ, తమ స్థానాలల్లో ఆశీనులైనారు)

(అంతరాయం)

ఉ.9.30

శ్రీ కె. రోశయ్య:  అధ్యక్షా, నేను గౌరవనీయులైన దేవేందర్‌గౌడ్‌గారికి, రామకృష్ణుడుగారికి మనవిచేస్తున్నాను.  మీరు కూడా కూర్చుని చూస్తున్నారు.  ప్రశ్నకు ఉపప్రశ్న వేసే అవకాశం ఉంటుంది.  తమరు అనుమతించారు.  పాత రోజుల్లో పత్రికల్లో వచ్చిన ప్రకటనలు, చర్చల సందర్భంలో అన్న మాటలు వారు రిపీట్‌చేయటానికి ప్రయత్నించారు.  తమరు దానిని వారించి ఉపప్రశ్న వేయండని పదేపదే చెబితే దానిని గౌరవించలేదు.  గౌరవనీయులైన సభ్యులు, అనుభవం కలిగినవారు ఛైర్‌వద్దకు దూసుకునివచ్చారు.  అట్లాచేయటం సభా మర్యాదలను మంటగలపటం తప్ప గౌరవప్రదంగా వ్యవహరించటం కాదు.  దయచేసి మీరిద్దరైనా కరెక్ట్ చేస్తారని నేను అనుకుంటున్నాను.  ఈ రకమైన ప్రవర్తనను మీరు దయచేసి అంగీకరించరని నాకు తెలుసు. సర్దిచెప్పండి.  వారంతట వారే జరిగినదానికి విచారం వ్యక్తంచేయాలి, లేకపోతే తమరు నేమ్ చేయవలసి వస్తుంది.  మీరు సభను గౌరవప్రదంగా నడుపుతున్నారు.  వారి తరువాత మీరు మరొక కాంగ్రెస్ సభ్యునికి అవకాశం ఇవ్వలేదు, తెలుగుదేశం సభ్యునికే మాట్లాడే అవకాశం ఇచ్చారు.  ప్రశ్నలు, ఉపప్రశ్నలకు సమయం కేటాయించే విషయంలో స్పీకర్‌గారు ఎంత ఉదారంగా ఉన్నప్పటికీ దానిని దుర్వినియోగం చేయటం మర్యాద కాదు.  సభను హుందాతనంగా నడుపుకుందాము.  మీరు ఎన్ని ప్రశ్నలైనా వేయండి. ప్రభుత్వం జవాబుచెప్పటానికి సిద్ధంగా ఉన్నది.  సమాధానం చెప్పటం మాకు ఇష్టంలేదంటూ ఛైర్‌పైకి వెళ్లటం భావ్యం కాదు, పద్ధతి కాదు.  ఇది రెజ్లింగ్ గ్రౌండ్ కాదు.  దయచేసి ఇకనైనా జరిగినదానికి విచారం వ్యక్తంచేసి సభను హుందాగా నడుపుకోవటానికి ప్రయత్నిద్దామని దయాకరరావుని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :  అధ్యక్షా, సభాధ్యక్షుల ఆదేశాన్ని పాటించటం, సభా గౌరవాన్ని కాపాడుకోవటం రెండూ ఒకటే.  అందులో సందేహం లేదు.  ఏ సందర్భంగా ఏమాత్రం ఆవేశకావేశాలు వచ్చినా నిగ్రహించుకుని శాసనసభను నడుపుకున్నప్పుడే సభ హుందాతనంగా ప్రజలకు కనపడుతుంది.  అందులో మాపార్టీకి, మాకు అభ్యంతరం లేదు.  అందులో ప్రతిపక్షం నిర్వహించవలసిన పాత్రగురించి అనేక సందర్భాలలో మనం చూస్తు వచ్చాము.  నేను ఇప్పుడు ఆ చర్చలోకి పోవలసిన అవసరం లేదు.  ఈరోజు గౌరవ శాసనసభ్యులు ప్రత్తికి గిట్టుబాటుధర అత్యధికులకు అందుబాటులోకి రాలేదని, కేవలం అయిదు, పది శాతం మందికి మాత్రమే వచ్చిందని పేర్కొంటూ అంకెలతోసహా చెబుతూ ఇప్పటి ముఖ్యమంత్రిగా ఇదివరలో ప్రతిపక్షనేతగా ఉన్న సందర్భంలో స్టేట్ మోనోపలి పర్చేజ్ సిస్టమ్‌ను పెట్టమని ఆనాటి ప్రభుత్వాన్ని అడిగారని, ఇప్పుడు అది అవసరం కాబట్టి ఆ సమస్యలు పరిష్కరించటానికి స్టేట్ మోనోపలి పర్చేజ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టాలనే ప్రశ్నను గౌరవ దయాకరరావుగారు వేస్తూ వచ్చారు. ఆ సందర్భంలో కొంత ఆవేశకావేశాలు వస్తే, మేము చూస్తున్నాము, దానికి నేను చింతిస్తున్నాను, అది జరగకూడదు.  ఏమైనప్పటికీ గౌరవ శాసనసభామాత్యులు అనుకుంటున్నట్లుగా దూసుకుని స్పీకర్‌గారిపైకి పోయారనే మాట సత్యదూరం.  నేను చూస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:  మీ నోటినుండి ఇలాంటి సత్యదూరమైన విషయాలు రాకూడదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:  అధ్యక్షా, తమరు అనుమతి ఇస్తే మాట్లాడతాను.  స్పీకర్‌సర్, రోశయ్యగారి పార్లమెంటరీ జీవితంకంటే మించిన జీవితం, అనుభవం కలిగినవాడిని.  నాకు తెలుసు. I have a right to speak in this House. నేను చాలా బాధ్యతగా చెప్పగలను.

శ్రీ కె. రోశయ్య:  అధ్యక్షా, రాజేశ్వరరావుగారికి సంపూర్ణ హక్కు ఉంది.  వారి మాట్లాడే స్వేచ్ఛను అడ్డుకోవటానికి, తగ్గించటానికి నేను నిద్రలో కూడా ప్రయత్నించను.  వారికి సంపూర్ణ హక్కు ఉన్నది.  వారికి ఆ గౌరవం కూడా ఉంది.  సభలో జరిగినదానిని సభ అంతా చూస్తూ ఉంటే అలా లేచి ఛైర్‌పైకి రావటం మంచిది కాదని నేను అంటే అది సత్యదూరం, సత్యదూరం అని వారు పలుకుతుంటే దీనిని ఏమి అనాలి?  వారికి ఇస్తున్న పెద్దరికం, గౌరవం ఇదా?  వారికి గౌరవం ఇస్తే ఇట్లానా చేసేది?

జరిగినదానికి విచారిస్తున్నానని చెబితే నేను చాలా సంతోషపడ్డాను. వారు గౌరవంగా, పెద్దరికంగా సర్దుబాటుచేయటానికి, సభ హుందాతనం పెంచటానికి ప్రయత్నం చేస్తున్నారని అనుకున్నాను. కాని చివరి మాట న్యాయం కాదు. సభ అంతా చూస్తుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, స్పీకర్‌సర్, నేను కళ్లారా చూస్తున్నాను. మీలాగే నేను కూడా కూర్చుని ఉన్నాను కదా? With your permission, నా మాట కూడా వినమని మనవిచేస్తున్నాను. నేను కళ్లారాచూస్తూ ఏమి చెప్పానంటే స్పీకర్‌గారిని ఉద్దేశించి దూసుకుని పోవటం కాదు, వారు అక్కడదాకా నడవటం చూశాను, ఆవేశంతో నడవటం చూశాను, అది జరిగినందుకు చింతిస్తున్నానని చెప్పాను తప్ప అంతకుమించి కాదు. స్పీకర్‌గారిపైకి దూసుకుని వెళ్లారని తమరు అన్న మాట సత్యదూరం అన్నాను. స్పీకర్‌గారిపట్ల సంపూర్ణ గౌరవంతో, వారి గౌరవం కాపాడే ఉద్దేశ్యంతో మేము వ్యక్తిగతంగా, పార్టీరీత్యా ఉన్నాము. అయితే ఒకానొక సందర్భంలో ఆవేశకావేశాలకు గుర్తై నిగ్రహించుకోలేక ముందుకు దాటివెళ్లటం సరైనది కాదని చెప్పాను. మీరు ఎన్ని మాటలు మాట్లాడినా నా అభిప్రాయాన్ని స్పష్టంగా, చాలా స్పష్టంగా స్పీకర్‌గారిపట్ల, ఆ ఆసనంపట్ల మాకు ఉండే గౌరవాన్ని పునరుద్ఘాటించటానికే చెబుతున్నాము తప్ప మీతో చర్చను ఆహ్వానించటానికి కాదు. ఆ గౌరవ శాసనసభ్యుని తరఫున, పార్టీ తరఫున మనవిచేస్తున్నాను, ఎన్నడూ, ఎప్పుడూ కూడా స్పీకర్‌గారిపట్ల గౌరవం పాటించటంలో మా పార్టీ వెనుకంజవేయదు. వారి తరఫున నేను ప్రశ్న వేస్తున్నాను. స్టేట్ మోనోపలి పర్చేజ్ సిస్టమ్‌ను రాష్ట్రప్రభుత్వం తీసుకువస్తుందా అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ………………… (అంతరాయం)

MR. SPEAKER: You will be given a chance to express your opinion on that. Before going into that, first I want to set the records straight. When we are in Question Hour, ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలువేసే సమయంలో ఏ పద్ధతిలో అడగాలి, ఒక్క సభ్యుడు ఎన్నిసార్లు అనుబంధ ప్రశ్నలు అడగవచ్చు అనే ఇష్యూలో చాలా స్పష్టంగా రూల్స్ ఉన్నాయి. The rules are very clear. When there is a subject of utmost importance, దానిపైన ఇంకా ఎక్కువ మాట్లాడాలంటే we can convert that into a debate, provided if there is an agreement or if a different rule is quoted. Unfortunately it is a very sad thing to mention that in the Question Hour also. అనేక సందర్భాలలో క్వశ్చన్ అవర్ కూడా డిబేట్‌లాగా మనం మార్చుకుంటున్నాము. It is not that I blame anybody for that. I am only advising all the Members.

As I mentioned just now, the procedure is very very clear in the rules, practices and procedures either in our Rules Book or in Kaul and Shakdhar. సప్లిమెంటరీస్‌పైన చాలా స్పష్టంగా ఉన్నది. I request all the Members once again, ఒక్కసారి లేక రెండుసార్లు మీరు అడుగుతారు. Reply should be specific. Question should be specific and even the Ministers while replying to the question also should be specific. దీనివలన సమయం సేవ్ అవుతుంది, and the time thus saved can be used for some other discussions. Even in Parliament first one hour is allocated for Question Hour. కాని ఈరోజు రెండు, మూడు గంటలదాకా జరుపుకుంటున్నాము. సాధారణంగా రెండున్నర గంటలు జరుగుతుంది. This is against the said practices. To avoid all this, I advise all the Members to confine themselves to the set procedures which ought to be adopted. ఏదైనా సందర్భంలో మీరు ఆ మార్గంనుండి తప్పినప్పుడు మీకు అవగాహన కల్పించటం సభాపతిగా నా బాధ్యత. So, in my own way I keep telling you. You have to heed to what I said. అప్పుడే సభ without any hindrances, కొనసాగటానికి వీలుంటుంది. కాని ప్రతిఒక్కరు నాకు మైకు వచ్చింది, నేను తప్పనిసరిగా అడుగుతాను, I am not satisfied అనేవిధంగా పట్టింపులకుపోతే సమయాన్ని కోల్పోతాము. As far as the Chair is concerned, it is very very clear. I once again want to reiterate to all the Members. ప్రొద్దునలేచిన తరువాత మీరు హౌస్‌కు వచ్చినప్పుడు చేతులెత్తి ఛైర్‌కు నమస్కారం చేస్తారు. మీరు సురేష్‌రెడ్డికి నమస్కారం చేయటంలేదు, ఛైర్‌కు నమస్కారం చేస్తున్నారు. ఈ ఛైర్ హౌస్‌ను

రిప్రజెంట్ చేస్తుంది. హౌస్ అంటే మనందరం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి రిప్రజెంటేటివ్స్. So, whoever comes and bows to the Chair, it is going to our own people. స్టార్టింగ్‌లో ఆ పద్ధతిలో ఉంటున్నాము కాబట్టి it is our prime responsibility that the respect of the Chair should be guarded. Casting aspersions on the Chair - ఛైర్ మాట్లాడే సమయంలో, స్పీకర్‌గాని లేక మరెవ్వరు ఇక్కడ కూర్చున్నప్పటికీ వారు మాట్లాడే సమయంలో మధ్యలో మాట్లాడటం కూడా రూల్స్‌కు విరుద్ధం. It is against the conventions also. Even the directions are very clear. ఇవన్నీ మీకు తెలియనిది కాదు. I am once again enlightening the Members that you have to follow this. బహుశా నేను సాఫ్ట్ వేలో చెబుతున్నా, హార్డ్‌వేలో చెబుతున్నా, ఏమి చెప్పినా you have to be sensitive what the Chair says. I request all the Members to cooperate.

ఉ. 9. 40

శ్రీ ఇ. దయాకరరావు: స్పీకర్ సర్, నాకు ఛైర్ మీద గౌరవం వుంది. మీమీద కూడా గౌరవం వుంది. నిన్న ఈ హస్‌లో జరిగిన సంఘటనల గురించి నాకు బాధ వుండింది. నిన్న ప్యానెల్ స్పీకర్ గారు కూర్చున్నప్పుడు వారికి మా పార్టీ తరఫున దేవేందర్ గౌడ్ గారు, నేను, సానా మారుతి గారు రాజేశ్వర రావు గారు మాట్లాడడానికి చాలా సార్లు రిక్వెస్ట్ చేశాము. వారు కూడా హౌస్ అడ్జర్న్ అయ్యే లోపల మాకు మాట్లాడడానికి అవకాశమిస్తామన్నారు. అయితే కిరణ్‌కుమార్ రెడ్డి గారు జోక్యం చేసుకోవడం వల్ల వారు మాకు అవకాశమివ్వకుండా హౌస్‌ను అడ్జర్న్ చేసి వెళ్లిపోయారు. నా గురించి మీకు తెలుసు సార్.

మిస్టర్ స్పీకర్ః దయాకర్ రావు గారూ, ప్రశ్నకు సంబంధించిన విషయాలు అడగండి..... నేను ఇంతకు ముందే చెప్పాను. దిసీజ్ ఓన్లీ క్వశ్చన్ అవర్.... It is not the question of individuals. It is the Chair in question. It has to be respected whoever occupies the Chair.

శ్రీ ఇ.దయాకర్ రావుః సార్, మీరు నాకు చాలా సార్లు అవకాశమిచ్చారు. దానికి నేను కృతజ్ఞుడను. ఈ రోజు నాకు రైతుల గురించి ఆవేదన వున్నది. నేను దాని గురించి చెప్పాలన్న ఉద్దేశంతో వస్తే రోశయ్య గారు మీ మీదికి ఉరికి వచ్చానని అంటున్నారు. నా కాలు ఫ్రాక్చర్ అయ్యింది. అది అందరికీ తెలుసు. వారు హెల్త్ మినిస్టర్. నేను నిమ్మలంగా మీ దగ్గరకు వచ్చాను. నేను ఛైర్‌ని కించపరచానని వారికి అనిపిస్తే నేను క్షమాపణ, విచారం వ్యక్తం చేస్తున్నాను. దానికి నేను వెనక్కు పోను. నేను ఒకటేరిక్వెస్ట్ చేస్తున్నాను. మొదటి నుంచి కూడా నాకు రైతుల సబ్జెక్ట్ అంటే చాలా ఇష్టం రైతుల సమస్యల మీద నేను చాలా ఆవేదన చెందుతాను. స్పీకర్ సర్, కాటన్ ధర పూర్తిగా దెబ్బతిన్నదని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. గతంలో రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్షనాయకులుగా వున్నప్పుడు మా వరంగల్ మార్కెట్‌కు వచ్చారు. ఒక రైతు భుజం తట్టి రైతన్నా నీకు క్వింటాల్ ధర ఎంత ఇస్తున్నారని అడిగితే ఆ రైతు రు. 2500 ఇస్తున్నారని చెప్పగా ఇంత అన్యాయమా అన్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు క్వశ్చన్‌కు సంబంధించి ప్రశ్నలు అడగండి......

శ్రీ ఇ.దయాకర్ రావుః క్వశ్చన్‌కు సంబంధించిందే మాట్లాడుతున్నాను సార్..... ఆ రోజు క్వింటాల్ పత్తి ధర రు. 2500 వున్నప్పుడు గతంలో రు. 500 కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం పెడతామన్నారు. కాని పోయిన సంవత్సరం అందు కోసం ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. ఈ రోజున సమారు రెండువేల కోట్ల రూపాయలు పత్తి రైతులు నష్టపోయారు. గతంలో క్వింటాల్ పత్తికి రు. 2500, రు. 2700 చొప్పున అమ్మితే ఈ రోజున రు. 14 వందల నుండి రు. 18 వందల వరకు మాత్రమే అమ్ముతున్నారు. గతంలో మా ప్రభుత్వం వున్నప్పుడు రు. 1200 కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం పెట్టి రైతులను ఆదుకోవడం జరిగింది. గతంలో ప్రతిపక్షనాయకులుగా వున్న రాజశేఖర రెడ్డి గారు మహరాష్ట్ర ప్రభుత్వం వారు రు. 400 కోట్లు పెట్టారని చెబితే చంద్రబాబు నాయుడు గారు చొరవ తీసుకొని రు. 2700, రు. 3000 మధ్య క్వింటాల్ పత్తిని కొనుగోలు

చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. మీరు కూడా రు. 500 కోట్లు పెడతారో, ఎన్ని కోట్లు పెడతారో పత్తి రైతులకు రు. 2500 చొప్పున మినిమం ధర లభించేలా చర్యలు తీసుకోవాలని.......(మైకు కట్ అయింది......)

శ్రీ బొత్సా సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు దయాకర్ రావు గారు నన్ను అభినందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఓక్స్ వ్యాగన్ విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ రోజు ఓక్స్ వ్యాగన్ సంక్షోభం జరిగిన సందర్భంలో వారు, వారితో పాటు వారి నాయకుడు, ఇంకా వారి టీమ్ మొత్తం ఇందులో అవినీతి జరిగింది..... ఇందులో అక్రమాలు జరిగాయి.....

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, లీవిట్...... క్వశ్చన్ కు సంబంధించి రిప్లై ఇవ్వండి.......

శ్రీ బొత్సా సత్యనారాయణః కాబట్టి ఆ మంత్రిని బర్తరఫ్ చేయాలని కోరారు. కాని నేను ధైర్యంగా సి బి ఐ ఎంక్వయిరీ అడిగాను..........

మిస్టర్ స్పీకర్ః నౌ వుయ్ విల్ గెట్ ఇన్టు ది క్వశ్చన్.........

శ్రీ బొత్సా సత్యనారాయణః నేను ఆ విధంగా సి బి ఐ ఎంక్వయిరీ వేయించడం జరిగింది. కాని వారు అధికారంలో వున్నప్పుడు మేము ఎన్నిసార్లు అడిగినా ఒక్కసారి కూడా సి బి ఐ ఎంక్వయిరీకి ఆదేశించలేదు........

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్గారూ, అగ్రికల్చర్ ప్రొడ్యూసెస్కు సంబంధించిన రిప్లై గురించి మాట్లడండి......

శ్రీ బొత్సా సత్యనారాయణః వారు అన్న మాటలు విత్డ్రా చేసుకొమ్మనండి సార్..... ఇక వారు మూడు విషయాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. ఒకటి మొక్క జొన్నకు సంబంధించింది. రెండవది మిర్చికి సంబంధించింది. మూడవది ప్రత్తికి సంబంధించిది. అందులో మొదటి రెండు పంటలు బాగా వున్నాయి. వాటికి సంబంధించిన రైతులందరికీ మంచి ధర దొరుకుతున్నదని వారు ఆనందంతో చెప్పడం జరిగింది. ఇక మూడవ విషయానికి సంబంధించి వారు మహారాష్ట్రతో కంపారిజన్ చేశారు. ఈ రాష్ట్రంలో ప్రతి రైతులు నష్టపోతున్నారని చెప్పడం జరిగింది. గత సంవత్సరంలో మన రాష్ట్రంలోని ప్రత్తి రైతులు నష్టపోయారని వారు ప్రస్తావించడం జరిగింది. అధ్యక్షా, వారు ప్రస్తావించిన విషయాలపై సమాధానం చెప్పడానికి నాకు దయచేసి రెండు మూడు నిమిషాల టైం కేటాయించమని కోరుతున్నాను.ఇది చాలా ఇంపార్టెంట్ విషయం. కాబట్టి ఇవి రాష్ట్రంలోని ప్రజానీకానికందరికీ తెలియాల్సిన విషయాలు. గత సంవత్సరంలో మొక్కజొన్న పంట విస్తీర్ణం ఐదు లక్షల హెక్టార్లు కాగా ఈ సంవత్సరం దానిని సాఫిస్టికేషన్ పద్ధతులను అనుసరించడం వల్ల పంట విస్తీర్ణం పెంచుకోగలిగాం. అందువల్ల ఈసంవత్సరం ఆరు లక్షల 67 హెక్టార్లలలో ఈపంటను వేయగలిగాం. దానికి సంబంధించి గత సంవత్సరం ఉత్పత్తి 14 లక్షల మెట్రిక్ టన్నులు అయితే ఈ సంవత్సరంలో అది 18 లక్షల 71 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయ్యింది. దీనికి సంబంధించి రాష్ట్రంలో 20 మార్కెటింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా చేయడం జరిగింది. ఈ పంట ముఖ్యంగా సెప్టెంబర్ మాసం నుండి జనవరి వరకు వస్తుంది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం క్వింటాల్కు రు. 540 చొప్పున ఎమ్.ఎస్.పి. గా నిర్ణయించడం జరిగింది.
ఉ.9.50

రూ. 540 ల లెక్కన ఎంఎస్పి నిర్ణయిస్తే దాని ప్రకారం ఈ సంవత్సరం 3.93 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను మనం మార్కెటు నుంచి కొనుగోలు చేయడం జరిగింది. సార్, వాళ్లు ఏమడిగారంటే, ఈ సీజనులో రైతులు మొక్కజొన్న, మిర్చి,

పత్తి పంటలకు గిట్టుబాటు ధరలు పొందడం జరగలేదనే విషయం వాస్తవమేనా? అని మూడు విషయాల గురించి అడిగారు. దానికి సంబంధించిన విషయాలే చెబుతున్నాం సార్. 3.93 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను రూ. 280కోట్లతో ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, మీరు స్పెసిఫిక్‌గా ఆన్సర్ చేయమని చెప్పారు కదా, మరి మంత్రిగారెందుకు ఈవిధంగా చెబుతున్నారు. Our supplementary is on cotton only. He has to answer for cotton only.

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ మూడు ఇష్యూస్ వున్నాయి, కాటన్,మేజ్, మిర్చి మూడింటి గురించి మంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ : సార్, వారికి వాస్తవాలు అక్కర్లేదు. మార్కెటులోకి రైతులు తమ పంటను తీసుకొచ్చి అమ్మడం గాకుండా, ఈ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా తాలూకు మార్కెటింగ్ ఆఫీసర్స్ గ్రామ గ్రామానికి పోయి అక్కడ పర్చేజింగ్ సెంటర్లు పెట్టి అక్కడుండే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను కూడా ఇన్వాల్వ్ చేసి ప్రయోగాత్మకంగా కొనుగోలు చేయడం జరిగింది. ఈవిధంగా రైతుల దగ్గరకు పోయి కొనుగోలు చేయడం వల్ల తెలంగాణా ప్రాంతంలోని ఏడు జిల్లాల్లోని రైతులు వారికి ఖర్చయ్యే రూ. 100 కోట్లు ఈ సంవత్సరం ఆదా చేసుకోవడం జరిగింది. దయాకర్‌రావుగారు తాను పాదయాత్ర చేస్తున్నపుడు ఈ విషయాన్ని చూశారు. మొక్కజొన్న పండించిన రైతులు ఎంతో ఆనందంగా వున్న విషయం వారికి తెలుసు . వాస్తవాన్ని వారు ఒప్పుకున్నందుకు వారికి ఈ ప్రభుత్వం తరపున, నా తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఇక మిర్చి విషయానికి వస్తే – రాష్ట్రంలో 6.53 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి ఉత్పత్తి అయింది. ఈరోజు ప్రస్తుత మార్కెట్‌లో క్వింటాళ్లు రూ. 3వేలుంది.

శ్రీ పి. కేశవ్ : సార్, మాకు చెప్పిన రూల్ వారికి కూడా వర్తిస్తుంది కదా . మీరేమో స్పెసిఫిక్‌గా చెప్పమని చెప్పారు. We have seen the written answer. మా సప్లిమెంటరీ ఒక దాని మీద మాత్రమే వచ్చింది, మంత్రిగారేమో మళ్లీ మూడు విషయాల గురించి చెబుతున్నారు. ఇదేమి పద్ధతి సార్?

మిస్టర్ స్పీకర్ : ఈవిధంగా డిమాండ్ వుందని చెబుతున్నారు, he made a mention on that.

శ్రీ బొత్సా సత్యనారాయణ : మిర్చికి ధర కేంద్ర ప్రభుత్వ ఎంఎస్‌పి ప్రకారం లేదు. అయినప్పటికీ మేము తీసుకున్న చర్యల వల్ల మిర్చి రైతులు కూడా ఆనందంగా వున్నారు. ప్రైవేటు మార్కెటులో మంచి ధర వచ్చింది. గుంటూరు, ఖమ్మం, వరంగల్, హైదరాబాదు ఈ నాలుగు సెంటర్లలో 80 శాతం వరకు అక్కడ మార్కెటింగ్ జరుగుతోంది. మిర్చి రైతులు ఈరోజు ఎంతో ఆనందంగా ఉన్నారు.

పత్తి విషయానికి వస్తే – వాస్తవాలు వాళ్లందరికీ తెలుసు . ఈ సంవత్సరం రాష్ట్రంలో 22.24 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతోంది. గౌరవ సభ్యులు దయాకర్‌రావుగారు మాట్లాడుతూ, క్రిందటి సంవత్సరం పత్తి రైతులు సుమారుగా రెండు వేల కోట్ల రూపాయలు నష్టపోయారని చెప్పడం జరిగింది. వాస్తవంగా మాట్లాడుకోవాలంటే గత సంవత్సరం ఈ రాష్ట్రంలో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు ఎన్నడూ కొనుగోలు చేయనంత పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం ప్రభుత్వ ఇంటర్‌వెన్షన్‌తో అది సాధ్యమైంది. ఏదైతే గవర్నమెంటు ఎంఎస్‌పి ఉందో ఆ ప్రైస్‌కు ఆరు లక్షల మెట్రిక్ టన్నులు లాస్ట్

టైమ్ ఈ ప్రభుత్వం సిసిఐ వాళ్లతో కొనుగోలు చేయించిందనే విషయం వారికి కూడా తెలుసు . ఈ సంవత్సరం కూడా ఎప్పుడైతే పత్తి మార్కెటులోకి వచ్చిందో, వచ్చినప్పటి నుంచీ కూడా కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసిన ధర గాని, భారత ప్రభుత్వ మద్దతు ధర కంటె కూడా అధిక ధరలు మార్కెటులో వున్న విషయం వారికి తెలుసు . గత రెండు సంవత్సరాల క్రితం వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రైతులు తమ ఉత్పత్తులకు మద్దతు ధరలు రాలేదని ఎక్కడ చూసినా ఆందోళనలు చేయడం, గొడవలు చేయడం, ధర్నాలకు దిగడం జరిగింది. అయితే ఈ సంవత్సరం గాని, గత సంవత్సరం గాని ఎక్కడైనా రైతులు మార్కెట్లలో ఎప్పుడైనా ఆందోళన చేశారా అని అడుగుతున్నాను. వారికి తెలుసు, ఒకసారి వరంగల్‌లో సిసిఐ వాళ్లు కొనుగోలు మొదలుపెట్టకపోతే అక్కడున్న మా గౌరవసభ్యురాలు సురేఖ గారు ఇతరులు మార్కెటుకు పోయి చూసి, రైతులు ఆందోలన చేస్తున్నారని మాదృష్టికి తీసుకొస్తే, వెంటనే మేము మా ముఖ్యమంత్రిగారి దృష్టికెళ్లి, కేంద్రంలో ఉన్న సిసిఐ ఛైర్మన్‌తో మా ముఖ్యమంత్రిగారు, మా అగ్రికల్చర్ మినిస్టర్‌గారు, మేము, మా అధికారులందరూ కూడా మాట్లాడి వెంటనే కొనుగోలు చేయించడం జరిగింది. 1.50 లక్షల టన్నులను కొనుగోలు చేయించడం జరిగింది . ఈరోజు మీరు క్వింటాలుకు రూ. 1400, 1800 లు మాత్రమే వస్తోందని చెబుతున్నారు, అది వాస్తవం . ఎందుకంటే పత్తిలో నాణ్యత తగ్గిపోయింది. ఫస్ట్ పికింగ్, సెకండ్ పికింగ్, థర్డ్ పికింగ్ లకు సంబంధించి రేట్లు వేరుగా వుంటాయని, థర్డ్ పికింగ్‌లో వచ్చిన నాణ్యత లేని పత్తికి తక్కువ ధర రావడం సహజం . నాణ్యత లేని పత్తికి ఆ ధర వస్తుందని గౌరవ సభ్యులు దయాకర్‌రావుగారికి, కేశవ్ గారికి, అలాగే పత్తి పండించే రైతు లందరికీ తెలుసు .

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ , ఈ సంవత్సరం మహారాష్ట్రలో ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేసి అధిక ధరను ఇచ్చి రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేస్తోందనే విషయాన్ని ప్రస్తావించారు. వాస్తవంగా చూస్తే, ఈరోజు మహారాష్ట్రలో రేటు చూసుకుంటే క్వింటాలుకు రూ. 1400 లు మాత్రమే లభిస్తోంది . ఎంఎస్‌పి కంటె ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఇవ్వ లేదు, మహారాష్ట్ర ప్రభుత్వ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ లేదు. అందుకే మహారాష్ట్ర బోర్డర్‌లో వున్న మన ఆదిలాబాదు, భైంసా మార్కె ట్లకు మహారాష్ట్ర రైతులు వచ్చి తమ పత్తిని కొనమని ఆందోళన చేస్తున్నారే తప్ప మన రాష్ట్రంలో పత్తి పంటకు సంబంధించి రైతులు ఎక్కడ ఆందోళన చేయడం లేదని మనవి చేస్తున్నాను. సిసిఐ వాళ్లను ఇప్పటికే మేము రిక్వెస్ట్ చేశాం . రెండు, మూడు సార్లు వారితో సంప్రదింపులు చేశాం . వారితో సమావేశమైన తర్వాత ఏదైతే below standard పత్తి వుందో దాన్ని కూడా కొను గోలు చేయమని కోరడం జరిగింది. ఈరోజు ఢిల్లీలో బోర్డు మీటింగు జరుగుతోంది, ఆ బోర్డు మీటింగులో మనకు సంబంధించి పాజిటివ్ నిర్ణయం తీసుకుంటారని అనుకుంటున్నాం . రేపటికి ఈ విషయం తెలిస్తే మీకందరికీ దాన్ని తెలియజేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ) ః సార్, నా నియోజకవర్గంలో శివారెడ్డి, వెంకటేశ్వరరావు, మౌలాలి అనే ముగ్గురు పత్తి రైతులు చనిపోయారు. రెండు రోజుల క్రితం అన్ని పార్టీలకు సంబంధించిన రైతులు గంటన్నర సేపు నేషనల్ హైవే-9 పై రాస్తా రోకో చేశారు. కృష్ణా జిల్లా మార్కెట్ యార్డులలో 45వేల క్వింటాళ్ల పత్తి అలా పడి వుంది. రూ. 19.60 కోట్ల విలువైన పత్తి అది.

(ఈసందర్భంగా కొన్ని పత్రాలను గౌరవ సభాపతికి సమర్పించారు.)

రైతులంతా ఎంతో ఆందోళనగా వుంటే ఎంతో ఆనందంగా వున్నారని మంత్రిగారు చెబుతున్నారు. ఇది చాలా సత్య దూరం . ఈ సంవత్సరం సిసిఐ మార్కెటులో మధ్య దళారీలతో కొనుగోలు చేయించింది. బయటి వ్యాపారస్తులు ఎవ్వరూ కూడా కొను గోలు చేయడానికి రాలేదు. నేను, నరేంద్ర గుంటూరుకు వెళ్లి వ్యాపారస్తులను అడిగాం, మీరెందుకు కొనుగోలు చేయడం లేదంటే –

(ఈసందర్భంగా టిడిపి సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి ..... షేమ్, షేమ్ .. అని అన్నారు. )

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన మాట్లాడిన మాటలు వాస్తవం కాదు. లేనివన్నీ చెప్పి అపోహలు సృష్టించి ప్రజలను నమ్మించడానికి వాళ్ల ప్రయత్నం చేస్తున్నారు. సిసిఐ అన్నది ప్రభుత్వ రంగ సంస్థ, అది ప్రైవేటు సంస్థ కాదు. ఇంతకు ముందులా అది వారి జేబు సంస్థ అనుకుంటున్నారు. వారు మాట్లాడిన ఆ మాటలను రికార్డుల నుంచి తొలగించాలని మిమ్ములను కోరుతున్నాను. సిసిఐ ప్రభుత్వ రంగ సంస్థ . వారు మాట్లాడుతున్నది ధర్మమా? ఈరోజు మేము సిసిఐతో సంప్రదించి, మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తూ , ఇంకా మెరుగైన పద్ధతుల్లో నూతన విధానాలు రూపొందించి, స్పాట్ మార్కెటింగ్ వ్యవస్థను తీసుకరావాలనే ఆలోచనలో వున్నాం . కొద్ది రోజుల్లో దాని విషయం కూడా మీకందరికీ తెలియజేస్తాం . మన భారతదేశంలో ఏఏ ప్రాంతంలో ఏఏ పంటలకు ఏవిధమైన ధరలున్నాయో ట్రేస్ చేసి ఆన్‌లైన్‌లో చూపెట్టి, ఆ మేరకు మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరుచుకోవాలనే ఆలోచనతో మేముంటే, ఇంతకు ముందు ఈ వ్యవస్థను చిన్నాభిన్నం చేసి, ఈ వ్యవస్థను కుంగబెట్టి రైతుల నడ్డి విరిచిన వ్యక్తులకు ఈ రోజు మాట్లాడే హక్కు లేదు.

ఉ.10.00

దయచేసి వారు మాట్లాడింది విత్‌డ్రా చేసుకోవాలి. వారు విలువలు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:ఏవైతే ఆరోపణలు చేశారో... those are without proper notice and without any evidence, will not go on record.

శ్రీ బొత్సా సత్యనారాయణ: ఆ విధంగా మాట్లాడి ఈ ప్రభుత్వం మీద బురద చల్లాలని చూస్తున్నారు. ప్రజలలో ఆందోళన సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. అది వాస్తవం కాదు. రైతులలో ఆందోళన ఉన్నమాట వాస్తవము. సబ్‌స్టాండర్డ్ పత్తి కూడా వారి నాణ్యత గురించి కొనుగోలు చేయడానికి చూస్తున్నాము.

(అంతరాయం)

MR.SPEAKER: No more on this. I am sorry. You have ample opportunities coming up to raise. Kindly cooperate. Ample time has been given.

(Telugu Desam members on their legs)

(Interruptions from Telugu Desam members)

(Interruptions from Sri Nomula Narsimhaiah)

MR.SPEAKER: Devender Goud Garu, you can register your protest.

Nomula Narsimhaiah Garu, there is no provision for protest. Unfortunately there is no such rule. Can you quote the rule under which you can protest? It is just a practice, which has been going on.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్ ): అధ్యక్షా, మా సభ్యులు పత్తి ధర పైన మేము ప్రశ్న వేశాము. గతంలో రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు చేసిన కొన్ని విషయాలు ప్రస్తావనకు తీసుకువచ్చారు. మేము కోరాము మద్దతు ధర రు.500 కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం పెడతామని అన్నారు. ఆ విధంగా ఆ రోజు రు.2500 ఇచ్చినా తక్కువగా ఉందని చెప్పినవారు ఈప్రభుత్వం వచ్చిన తరువాత రు.1400 నుండి రు.1500లు కూడా పడక రైతులు రోడ్డు మీద పడుతుంటే

కొనకుండా  పత్తి అక్కడే ఉంటే రైతులు చాలా సంతోషంగా ఉన్నారని అంటున్నారు.   ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ లోపల సిసిఐ మీద ప్రెజర్ తేవడం  లేదా మార్క్‌ఫెడ్ నుండి ఇంటర్‌ఫియర్ అయి  దానిని కొని మద్దతు ధర వచ్చేలా చేయాలని కోరుతున్నాము.  రు.2500 గిట్టుబాటు ధర వచ్చేలా  చూడాలి.  ఈనాడు గిట్టుబాటు ధర లేకుండా ఒక వైపు  పెట్టుబడి పెరుగుతూ ఉంది.  రైతులు చనిపోతున్నారని మా సభ్యులు చెప్పిన తరువాత కూడా ప్రభుత్వం మొండి వైఖరితో  రైతులంతా సంతోషంగా ఉన్నారని కొనవలసిన అవసరం లేదని, క్వాలిటీ తక్కువగా ఉందని , కొనలేమని, కొనమని చెబుతున్నారు.    కాబట్టి దానిని కొననందుకు  నిరసనగా మా యొక్క నిరసన తెలియచేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మొక్కజొన్న కాని మిర్చి కాని  ప్రభుత్వం మీద అసలు ముందుకు రావడం లేదని చెప్పడానికి సిద్ధంగా లేను.   ప్రభుత్వం కొనకున్నా బయట ప్రయివేటు వ్యక్తులు కొంటున్నారు కాబట్టి కొంత వస్తుంది.  సిసిఐ ఇంటర్‌ఫియర్ కాకపోవడం వల్ల  రెండవసారి, మూడవసారి ఏరిన పత్తికి ధర రావడం లేదని చెప్పారు.   కాని మొదటిసారి ఏరిన పత్తి కూడా అక్కడే ఉంది.  పోయిన సంవత్సరం ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయ్యారు.  కాబట్టి చేశారు.   ప్రభుత్వం ఎక్కువ ఇంటర్‌వీన్ కాలేదని వారు రావడం లేదు.  పోయినసారిలాగా లేదు.  నకిరికల్ ఒకటే మూడు రోజులకు ఒకసారి నడుస్తుంది. హాలియా, తిరుమలగిరి, మోతుకూరు నడవడం లేదు.  పత్తి తప్ప ఎక్కువ పెట్టింది లేదు. మిగిలిన వాటి మీద ఎమ్ఎస్‌పి రేటు వస్తుంది.  ప్రయివేటు వారు కొంటున్నారు.   మీ ఇంటర్వెన్షన్ కోసం ప్రయత్నం చేయాలంటే చేయకపోతే ఎలా?  మంత్రిగారు దీని గురించి స్పష్టంగా చెబితే నేను ప్రొటెస్ట్ చేయను.  ఇప్పటి వరకు ఖచ్చితమైన మెజర్స్  తీసుకోకపోవడం వల్ల సిసిఐ రంగంలోకి రాలేదు.    వారు అనౌన్స్ చేసిన సెంటర్స్ ఇంకా ఓపెన్ కాలేదు.   అవి నామమాత్రంగా ఓపెన్ అయ్యాయి.  అందువల్ల రైతులు అన్నిరకాలుగా బాధపడుతున్నారు.  ప్రభుత్వం మొండివైఖరితో ఉంది.   మీరు రైతు కుటుంబం నుండి వచ్చారు కాబట్టి మీరైనా చెప్పండి.  ఈ వైఖరికి నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, పత్తిని తెల్ల బంగారం అంటారు.  రైతులు ఎక్కువగా పత్తి పెట్టుకున్నారు.   మార్కెట్‌లోకి వెళితే అమ్మపోతే అడవి, కొనబోతే కొరివి లాగా ఉంది.    పెట్టుబడులు విపరీతంగా పెట్టి అమ్మడానికి వెళితే కొనే పరిస్థితి లేదు. సిసిఐ నాణ్యమైన పత్తి కొంటామని రిజక్ట్ చేస్తుంది.  సన్నకారు, చిన్నకారు రైతులు  అమ్ముకోలేక అవస్థ పడుతున్నారు.    పెట్టిన పెట్టుబడులకు అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.  ఇప్పటికైనా సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి.  దానికి మంత్రిగారు కొంత ప్రయత్నాలు చేస్తున్నా , చాలా చోట్ల సెంటర్సు తెరవలేదు.  పత్తి చాలా నిలువ ఉంది కాబట్టి  వెంటనే సెంటర్సు తెరవాలని కోరుతున్నాము.  దీని గురించి స్పష్టమైన ఆన్సర్ రాలేదు కాబట్టి సిపిఐ పార్టీ నుండి ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, పత్తి రైతుల గురించి ప్రభుత్వం ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంత శ్రద్ధ తీసుకోలేదు. చాలా దురదృష్టకరం .    ఈ మధ్యనే వర్షాలు వచ్చి చాలామంది పత్తి రైతులు మార్కెట్‌లో పత్తి తెచ్చిన తరువాత నాశనం అయిపోయారు. సెంట్రల్ గవర్నమెంట్ , సిసిఐ నుండి ప్రభుత్వం చొరవ తీసుకొని పత్తి రైతులను ఆదుకొనే ప్రయత్నం చేయడం లేదు.   ముఖ్యమంత్రిగారు ఎక్కువ శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల స్థంబించిపోయింది.  దీని మీద టిఆర్ఎస్ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ బొత్సా సత్యనారాయణ:ఈ ఇష్యూ మీద దేవేందర్‌గౌడ్‌గారు మా ప్రభుత్వం ఉన్నప్పుడు రు.2500 టన్నుకు మార్కెట్ ఇంటర్వెన్షన్‌లో  పర్చేజ్ చేశారని వారు చెప్పడం జరిగింది.  అది వాస్తవం కాదు.  ఎప్పుడూ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వంలో , గత ప్రభుత్వంలో వారు ఉన్నప్పుడు కాని అంతకుముందు మేము ఉన్నుడు కాని ఈ రోజు కాని ఎప్పుడైనా పత్తి పంటకు ఏదైనా కొనుగోలులో ఇబ్బంది వస్తే సిసిఐ వారిని ప్రెజరైజ్ చేసి వారిని ఒప్పించి కొనడం జరిగింది తప్ప  ఆ విషయంలో మాత్రం కాదు.

దేవేందర్‌గౌడ్‌గారికి ఆ విషయాలు తెలుసు. కాని వారు మరచిపోయి ఉంటారు. అయినప్పటికి గత సంవత్సరం మేము తీసుకున్న చర్యల వల్ల ఈ రాష్ట్రంలో ఈ సంవత్సరం కూడా ముందే 6 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నామని చెప్పాను. సిసిఐతో ముఖ్యమంత్రిగారు మాట్లాడరని చెప్పాను. నర్సింహయ్యగారు చెప్పిన దాని ప్రకారం నేను సమాధానం చెప్పాను. వ్యవసాయ శాఖామంత్రి నేను మా సెక్రటరిగారు మేము అందరం మాట్లాడాము.

ఉ. 10.10

లాస్ట్ ఇయర్ 66 సెంటర్స్‌లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఈ సంవత్సరం 64 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము. సెంటర్స్‌ని క్లోస్ చెయ్యలేదు. నాణ్యత లోపించిందని దాని మీద ఇప్పుడే బోర్డు మీటింగ్‌లో డిస్కషన్ జరిగింది. ఇప్పుడే మా అధికారులు మాకు చెప్పారు, నాణ్యత లోపించిన పత్తిని కూడా , ఏదైతే గవర్నమెంట్ రేట్స్‌ని ఫిక్స్ చేస్తామో, ఆ ప్రకారం కొనడానికి అంగీకరించాము, ఈరోజు నుండి ఆ కొనుగోళ్లు జరుగుతాయని తమరి ద్వారా వారికి, బయట ఉన్న పత్తి రైతులకు మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వంలో ఏ రోజు చూసినా పత్తి రైతుల ఆత్మహత్యలే, ఎందుకంటే వారికి సరైన మద్ధతుధర ఇవ్వలేదు, ప్రభుత్వ సహకారం కూడా లేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడైనా పత్తి రెతులు సూసైడ్ చేసుకున్న సంఘటనలు ఉన్నాయా అని వారిని అడుగుతున్నాను. మాది రైతుల ప్రభుత్వమని రాజశేఖర రెడ్డి గారు ప్రమాణస్వీకారం చేసినప్పుడు చెప్పారు. రైతుకు ఏ విధంగా లాభం జరుగుతుందో, ఏ కార్యక్రమాలు చేస్తే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారో, ఆయా కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని మనవి చేస్తున్నాను.

## రాజమండ్రి కేంద్ర కారాగారం ఆధునికీకరణ

**ప్రశ్న నెం.164(4664)**

శ్రీ ఆర్. సూర్య ప్రకాష్‌రావు (రాజమండ్రి) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారాః

అ) తూర్పుగోదావరి జిల్లా , రాజమండ్రి లోని సెంట్రల్ జైలును నవీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఆ) అయితే, సదరు జైలు నవీకరణకు చేపట్టిన చర్యలేమిటి?

**హోంశాఖామాత్యులు ( శ్రీ కె. జానారెడ్డి )ః**

అ) అవునండీ.

ఆ) జైళ్ల సంస్కరణలపై దీర్ఘకాలిక ప్రణాళిక పథకం క్రింద నవీకరణ కోసం రాజమండ్రిలోని సెంట్రల్ జైలుకు, నిర్మాణంలో ఉన్న క్వార్టర్లకు కూడా ఈ క్రింద చూపిన మొత్తాన్ని కేటాయించడమయింది.

| | |
|---|---|
| 1.భవనాలకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, విస్తరణలు/రిమాన్డ్‌బ్లాక్/ | రు.6,75,00,000 |
| 2.క్వార్టర్ల నిర్మాణం | రు.2,56,50,000 |
| మొత్తం | రు.9,31,50,000 |

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు: అధ్యక్షా, రాజమండ్రి కేంద్రకారాగారాన్ని మూడు వందల సంవత్సరాల క్రింద డచ్ వారు నిర్మించారు. 1847 సంవత్సరంలో జిల్లా జైలుగా, 1857 సంవత్సరంలో సెంట్రల్ జైలుగా మారింది. స్వాతంత్ర సమరంలో ఉన్నటువంటి ఎందరో మహానుభావులైన టంగుటూరి ప్రకాశం గారు, వావిలాల గోపాలకృష్ణ గారు, బెజవాడ గోపాల రెడ్డి గారు ఆ జైలులో ఉన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వం అస్థవ్యస్త విధానాల వల్ల, ఒక దళితుడు పోలీస్ స్టేషన్‌కి వచ్చి తనకి అన్యాయం జరిగిందని చెబితే, వాడిని జైలులో పెట్టించింది. నేను నా అనుభవంతో చూసిన విషయాలను గౌరవ హోం మినిస్టర్ గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రధానంగా అక్కడ రమారమి మూడు వేల మంది ఖైదీలు ఉన్నారు. వారిలో నేరం చేసిన ఖైదీలకి, ఇప్పుడున్న వాతావరణానికి అనుగుణంగా, వాళ్లకు వ్యవసాయపరంగా అలాగే వివిధ వృత్తుల నుండి వచ్చేవారికి బహిరంగంగా విశాలమైన జైలును నెలకొల్పే ఆలోచన హోంశాఖ మినిస్టర్ గారి పరిశీలనలో ఉందా? అలాగే శిక్ష కాలం పూర్తి అయిన తరువాత వాళ్లలో మార్పుకు స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ నెలకొల్పే ఆలోచన ఉందా? అలాగే తెలిసో, తెలియకో చేసిన తప్పులతో అక్కడికి వస్తున్న వారికి విద్యాపరమైన సౌకర్యాలు కల్పించడానికి ఆలోచన చేస్తున్నారా అని అడుగుతున్నాను. అన్నింటి కంటే ముఖ్యమైనది ఈ కేంద్రంలో, నెల, సంవత్సరాల తరబడి రిమాండ్‌లో ఉన్నవారిని వారిని కోర్టుకు ప్రొడ్యూస్ చేస్తున్నప్పుడు, వాహనాలు లేవని సంవత్సరాల తరబడి ఉంచుతున్నారు. జైలులో వేల సంఖ్యలో ఉన్న ఖైదీలకు న్యాయస్థానాలను కేంద్ర కారాగారాలలో ఉంచినట్లయితే త్వరితగతిన విచారణ జరగడానికి వీలు ఉంటుంది. ఈ ఖైదీలను కోర్టుకు తీసుకెళ్లేటప్పుడు తప్పించుకునే పరిస్థితులు లేకుండా అక్కడే న్యాయస్థానాలను నెలకొల్పే ఆలోచన మంత్రి గారి పరిశీలనలో ఉందా? మరీ ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఖైదీలను విచారించేటప్పుడు వారికి కోర్టులో జరిగే వాయిదాల విషయాలు, తదితర విషయాలు తెలియజేయడానికి అక్కడే వీడియో కాన్ఫరెన్స్‌లు ద్వారా తెలియపరిచే ఆలోచన ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, రాజమండ్రి జైలులో సుమారు 3500 మంది ఖైదీలున్నారని సభ్యులు చెప్పారు. కాని కేవలం 1781 మంది మాత్రమే ఉన్నారు. మొత్తం రాష్ట్రంలో 4700 మంది ఖైదీలుంటే, అక్కడ 1781 మంది ఉన్నారు. ఈ జైలు మూడు వందల సంవత్సరాల క్రితం నిర్మించినది కాదు. 1847 లో ఈ జైలును నిర్మించారు. ఈ జైలు నిర్మించి సుమారు 158 సంవత్సరాలు అయ్యింది. ఓపెన్ జైలు ప్రతిపాదన ఉందా అని సభ్యులు అడిగారు. ప్రస్తుతం ఆ ప్రతిపాదన ప్రభుత్వం ముందర లేదు, పరిస్థితులను బట్టి తప్పకుండా పరిశీలిస్తాము. ఖైదీలకు శిక్ష పూర్తి అయిన తరువాత ఉపాధి కల్పించే ప్రతిపాదన గురించి అడిగారు. వివిధ రకాల వృత్తులలో నైపుణ్యం పొందడం, ఇప్పుడు కొనసాగుతూనే ఉంది, వాటిని ఇంకా విస్తృత స్థాయిలో చేపట్టడానికి కృషి చేస్తున్నాము. ఆ తరువాత జైలు నుండి కోర్టుకు తీసుకెళ్లడానికి సదుపాయాలు, సౌకర్యాల గురించి అడిగారు. ఎస్కార్ట్స్ ద్వారా కల్పిస్తున్నాము. ఈ మధ్యకాలంలో ఆ ఇబ్బందులను తొలగించడానికి వీడియోల ద్వారా వారిని ప్రశ్నించే విధానం ప్రవేశపెట్టాము. అనేక జైళ్లలో అది జరుగుతుంది.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు: అధ్యక్షా, మంత్రి గారు ఎన్నోసంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న శాంక్షన్స్ అయిన ఆరు కోట్ల డబ్భై అయిదు లక్షలు జైలు ఆధునికీకరణకు అలాగే రెండు కోట్ల డెబ్భై అయిదు లక్షల రూపాయలు క్వార్టర్స్‌కి ఇచ్చినందుకు మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## రైతులకు ఇచ్చిన రుణాలపై స్టాంపు డ్యూటీని విధించుట

ప్రశ్న నెం.165(5427)

సర్వశ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం), డి. నరేంద్రకుమార్ (పొన్నూరు), కె. హరీశ్వర రెడ్డి (పరిగి), కె. బలరామకృష్ణమూర్తి, ఇ. దయాకర్ రావు, సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) – గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ.	బ్యాంకులు రైతులకు ఇస్తున్న రుణాలపై 1 శాతం స్టాంపు డ్యూటీని కొత్త విధిస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ.	గతంలో ఎప్పుడు లేని విధంగా 1 శాతం స్టాంపు డ్యూటీ వసూలు చేస్తున్నందున రైతులపై అధనపు భారాన్ని మోపుతున్న విషయం వాస్తవమేనా,

ఇ.	రైతుల రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడమవుతుందని ఎన్నికల ముందు చెప్పిన విషయం వాస్తవమేనా,

ఈ.	అయితే అధనపు భారం మోపడానికి గల కారణాలు ఏమిటి?

**సహకార శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ)**

అ.	లేదండీ.

ఆ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ.	అవునండీ.

ఈ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం లేదండీ అని మంత్రి గారు చెప్పారు. అది వాస్తవం కాదు. గత సంవత్సరం ఆగష్టు నెల నుండి రైతులు ఎవరైతే భూములు తాకట్టు పెట్టి బ్యాంకులలో రుణాలు తీసుకుంటున్నారో దాని మీద హాఫ్ పర్సెంట్, పనిముట్ల మీద హాఫ్ పర్సెంట్ మొత్తం వన్ పర్సెంట్ అధనంగా వసూలు చేస్తున్న మాట వాస్తవం. ఆగష్టు నుండి ఫిబ్రవరి వరకు ఏడెనిమిది నెలల కాలంలో ఎనిమిది వందల కోట్ల రూపాయలు రైతుల నుండి వసూలు చేశారా అనేది మంత్రి గారు తెలియజెయ్యాలి. అదే విధంగా రుణాల పై వడ్డీ రేట్లు తగ్గిస్తామని ఎన్నికలలో చాలా ఖచ్చితంగా చెప్పారు, రిజిస్ట్రేషన్ల విషయంలో మహిళా సోదరీమణులకు యాభై శాతం తగ్గిస్తామని చెప్పారు. అంతే కాకుండా వన్ టైం సెటిల్‌మెంట్ చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది, దాని గురించి మాట్లాడడం లేదు. ల్యాండ్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ మీద పద్నాలుగు శాతం ఇంట్రస్ట్ వేస్తున్నారు. భూమి అభివృద్ధి చెందితేనే పంటలు పండడానికి అవకాశం ఉంటుంది. దీని మీద మంత్రిగారు ఏమి చెబుతారు? కేవలం మార్చి నెలలోపు కట్టిన రైతాంగానికే రుణాలలో సబ్సిడీ ఇస్తామని చెబుతున్నారు. అధ్యక్షా మీరు రైతు కుటుంబానికి చెందినవారే, మంత్రి గారు రైతు కుటుంబానికి చెందిన వారే, నేను రైతు కుటుంబానికి చెందినవాడినే. మార్చి నెలలో హార్వెస్టింగ్ క్రాప్ వచ్చే పరిస్థితి లేదు. క్రాప్ ఏప్రిల్‌లో వస్తుంది. మార్చి నెలాఖరు దాకా ఉన్నటువంటి ఈ గడువును ఏప్రిల్, మే వరకు పొడిగిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, బ్యాంకులు రైతులకు ఇస్తున్న రుణాలపై 1 శాతం స్టాంపు డ్యూటీని కొత్తగా విధిస్తున్న విషయం వాస్తవమేనా అని అంటే లేదండీ అని చెప్పాము. గత సంవత్సరం ఆగష్టు నుండి స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి రెండు లక్షల రూపాయల వరకు ఇచ్చినటువంటి రుణాలపైన పూర్తిగా ఎగ్జెంప్షన్ ఇచ్చారు.
ఉ 10.20

రెండు లక్షలు దాటితే అది కూడా క్రాప్ లోన్స్ మీద సహకార వ్యవస్థలో ఉండదు. లాంగ్ టర్మ్ లోన్స్ విషయంలోనే రెండు లక్షలు దాటితే రెండు లక్షలు దాటిన వాటికి 3 శాతం స్టాంప్ డ్యూటీ అదీ half percent registration value కలక్ట్ చేస్తున్నారు తప్ప one percent వసూలు చేయడం అన్నది ఎక్కడా లేదు. దానికని లేదు అని చెప్పాను. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఈ రాష్ట్రంలో 91 శాతం మంది ఉన్నారు. వీరికి రెండు లక్షల వరకు పూర్తి ఎక్జంప్షన్ ఉంది. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ అంటే పది

ఎకరాలు డ్రై, అయిదు ఎకరాలు వెట్ ల్యాండ్ వరకు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌గా ట్రీట్ చేస్తారు. ఈ రాష్ట్రంలో ఉన్న రైతులలో వీరు 91 శాతం మంది ఉన్నారు. అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. ఇంటరెస్ట్ తగ్గిస్తామని ఎన్నికల ముందు చెప్పారు అనే మాట. చెప్పాము. చేస్తున్నాము. 2004-2005 సంవత్సరానికి రైతులకు 6 శాతం ఇంటరెస్ట్ సబ్సిడీ భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వచ్చినప్పటి నుంచీ చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో సహకార రంగంలో 5 శాతానికే వడ్డీకి దొరుకుతున్న మాట ఈ రాష్ట్రంలో ఉంది. ఏదైతే ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పారో రైతులకు వడ్డీ తగ్గించాలనేది భారత దేశం మొత్తం మీద తగ్గించాలన్నటువంటి దాని మీద గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారితో మాట్లాడిన దాని మీద గత సంవత్సరంలో కమర్షియల్ బ్యాంక్స్ కొంత వడ్డీ తగ్గించాయి. ఈ సంవత్సరంలో కేంద్రం పార్లమెంట్‌లో కూడా 2006-2007 బడ్జెట్‌లో పెట్టింది. మీరు చూస్తే 9 శాతం నుంచీ రైతుకు ఇచ్చే రాయితీలో 7 శాతానికి తగ్గించిన మాట మీరు చూశారు. ఈ రోజు వరకు స్వతంత్రం వచ్చిన తరువాత భారత దేశంలో రైతు గురించి ఆలోచన చేసిన ప్రభుత్వం కేంద్రంలో ఉన్న యు.పి.ఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ఈనాడు ఉన్న రాజశేఖర రెడ్డి గారి రైతుకు వడ్డీ రాయితీ ఇచ్చింది. గత సంవత్సరం ఇచ్చిన వడ్డి రాయితీలో రు.86 కోట్లు బడ్జెట్‌లో పెట్టి బడ్జెట్‌లో ఇచ్చారు. దాదాపు 12.12 లక్షల మంది బెనిఫిట్ పొందారు. ఈ సంవత్సరం కరెంట్ ఇయర్ వచ్చేసరికి రు.140 కోట్లు వడ్డీ రాయితీ క్రింద వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. దాదాపు 19 లక్షల మంది రైతులు ఈ రాష్ట్రంలో సహకార రంగంలో వడ్డీ రాయితీలో లబ్ధి పొందారు. వడ్డీ రాయితీని మార్చి, ఏప్రిల్ వరకు పొడిగిస్తారా అని వారు అడిగారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- గౌరవ మంత్రి గారు వారి రిటెన్ రిప్లయ్‌లో లేదు అన్నప్పటికీ కూడా వారు చెప్పినప్పుడు వాస్తవం ఒప్పుకున్నారు. సంతోషం. నా రిక్వెస్ట్ ఏమంటే మీరు ఎన్నికల ముందు చెప్పారు కనుక ఈనాడు ఆగస్టు నుంచి అదనంగా ఇస్తున్న one percent కానీ half percent కానీ three percent కానీ దానిని తక్షణమే రద్దు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. ఏదైతే six percent కానీ seven percent కానీ రాయితీ ఈనాడు ప్రభుత్వం ఇస్తున్నదో అది సొసైటీలనే కట్టుకోమంటున్నారు. రైతు ముందుగా మొత్తం 14 శాతం, 13 శాతం ఇంటరెస్ట్ చెల్లించిన తరువాత మేము ఇస్తాము అంటున్నారు. అలాగే ఇచ్చినవి కూడా సొసైటీలనే భరించమంటున్నారు. ఈనాడు సొసైటీలు ఈ వడ్డీ రాయితీలు భరించే పరిస్థితి లేదు. కనుక తక్షణమే నిధులు విడుదల చేసి మీరు ఏదైతే హామీ ఇచ్చారో ఆ సొసైటీలన్నిటికీ డబ్బు ఇస్తే అది రైతాంగానికి అందుతుంది. అదీ కాకుండా రైతులు కట్టినప్పుడు six percent కానీ seven percent కానీ రాయితీ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటే రైతుకు వెసులుబాటు ఉంటుంది కానీ ముందు మీరు కట్టండి, తరువాత ఇస్తాము అంటే రైతుకు ఆర్థిక భారం పెరుగుతుంది. ఇది గౌరవ మంత్రి గారు ఆలోచన చేయాలి. One time settlement గురించి మంత్రి గారు చెప్పారు. ఎన్నికల ముందు పదే పదే చెప్పారు. One time settlement చేసి తీరుతాము అన్నారు. కమర్షియల్ బ్యాంక్స్ చేస్తున్నాయి మేము కూడా చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ:- One percent అన్నది ఎక్కడా లేదు. అప్పుడు చెప్పాను. ఇప్పుడూ చెప్పాను. ముందు ఉంది అన్నారు. తరువాత లేదు అన్నారు అనే మాట లేదు. మీరు ప్రశ్నలో ఏదైతే one percent అన్నారో ఆ ప్రస్తావన ఎక్కడా లేదు. 1985 నుంచీ 2004 వరకు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు కంప్లీట్‌గా ఎక్జంప్షన్ ఉండేది. రేషనలైజేషన్ చేయాలనే ఉద్దేశ్యంతో 2004 లో ఒక లక్షకు సీలింగ్ పెట్టారు. దానిని మళ్లీ 2005 లో రివైజ్ చేశారు. One time settlement గురించి అడిగారు. గత సంవత్సరం 2005 జూన్ వరకు కూడా ఆప్కాబ్ ఒక ఫెసిలిటీ కల్పించింది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేస్తే పీనల్ ఇంటరెస్ట్ తీసి వేస్తాము అని రీసెంట్‌గా కూడా మళ్లీ ఒక స్కీమ్ ఎనౌన్స్ చేసింది. ఆప్కాబ్ ద్వారా పీనల్ ఇంటరెస్ట్ waiver of interest over dues మీద కూడా తీసి వేయాలని ఈ సంవత్సరం ఆప్కాబ్ వారు కొత్తగా బోర్డులో వారు శాంక్షన్ చేసుకుని ఎనౌన్స్ చేశారు. ఇది క్రాప్ లోన్స్‌కు లేదు. లాంగ్ టర్మ్ లోన్స్ కూడా ఇందాక నేను చెప్పినట్లు రెండు లక్షలకు మించి స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఉంటే ఇచ్చే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రంలో హయ్యస్ట్ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా రు.13 వేల కోట్లు ఈ

సంవత్సరంలో రుణాలు ఇస్తే స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు రు.11 వేల కోట్లు ఉంది. ఈ రోజు వడ్డీ రాయితీ ఇస్తామని చెప్పాము. రీ ఇంబర్స్‌మెంట్ ప్రభుత్వం నుంచి ఖచ్చితంగా ఇస్తాము. ఏదైతే క్లెయిమ్స్ వస్తాయో ఆ క్లెయిమ్స్ వచ్చినప్పుడు ఖచ్చితంగా వాటి గురించి బడ్జెట్‌లో పెట్టారు కనుక ఆ మేరకు ప్రభుత్వం నుంచి వారికి రీ ఇంబర్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.5039 (166) postponed at the request of the Member.

## చిన్న తరహా నీటిపారుదల రంగానికి నీటిని కేటాయించుట

ప్రశ్న నెం .167 (5392 )

శ్రీ కె. నగేష్ (ఆలేరు), శ్రీ సి. లక్ష్మారెడ్డి (నర్సంపేట), శ్రీ ఎం . సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ), శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్), శ్రీ కె. లింగయ్య (నేరేళ్ల), శ్రీ యస్. రామలింగారెడ్డి (దొమ్మాట) – గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర , సాంకేతిక విజ్ఞాన, చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కృష్ణా బేసిన్‌లో చిన్నతరహా సాగునీటి కోసం 90 టియంసి ల నీటిని బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ప్రస్తుతం ఎంత పరిమాణంలో నీటిని వినియోగించడమవుతుంది?

ఇ) అనేక చెరువులు, కుంటలు అధ్వాన్న స్థితిలో వుండడం వల్ల నీటిని పూర్తిగా వినియోగించుకోలేక పోతున్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే వినియోగంలో వున్న చెరువుల సంఖ్య ఎంత? అధ్వాన్న స్థితిలో వున్న చెరువుల సంఖ్య ఎంత?

ఉ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర , సాంకేతిక విజ్ఞాన, చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ యస్. విజయరామరాజు): అధ్యక్షా,**

అ) లేదండీ. బచావత్ ట్రిబ్యునల్ తమ తుది ఉత్తర్వులో చిన్న తరహా సాగు నీటి క్రింద కృష్ణా బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ 116.26 టియంసిల నీటిని వినియోగించడాన్ని సమర్థించింది.

ఆ) కృష్ణా బేసిన్‌లో చెరువులు, ఆనకట్టలు, ఎత్తిపోతల సాగునీటి పథకాల ద్వారా చిన్నతరహా సాగునీటి క్రింద ప్రస్తుతం నీటి కేటాయింపులన్నింటిని వినియోగించుకోవడమవుతున్నది. వాస్తవానికి వర్షాలు బాగా పడిన సంవత్సరాలలో చిన్నతరహా సాగు నీటి క్రింద సుమారు 163 టియంసిల నీటిని, క రువు తీవ్రత గరిష్ట స్థాయిలో వున్న సంవత్సరాలలో 43 టియంసిల నీటిని ఉపయోగించుకోవచ్చు.

ఇ) లేదండీ. చిన్నతరహా సాగునీటి క్రింద కృష్ణా బేసిన్‌లో మొత్తం 17786 చెరువులు వున్నాయి. ఇందులో 40 హెక్టార్లకు పైబడినవి 2459 వున్నాయి. 40 హెక్టార్ల లోపున 15327 వున్నాయి. 2005, జూలై నుండి డిసెంబరు వరకు వచ్చిన వరదల వల్ల 2535చెరువులకు గండ్లు పడడం లేదా దెబ్బతినడం జరిగింది. పొలాలలోని పంటను కాపాడడానికి గండ్లు పడిన చెరువులను తాత్కాలికంగా పునరుద్ధరించడమయింది. గండ్లు పడిన చెరువులను శాశ్వతంగా పునరుద్ధరించే పనిని దశల వారీగా ప్రతిపాదించడమైనది.

ఈ) 14538 చెరువులు వినియోగంలో వున్నాయి. మిగిలిన 3248 చెరువులు శిధిలావస్థలో వున్నాయి.

ఉ) 2004-05సంవత్సరంలో, రాష్ట్రమంతటా విస్తరించిన చిన్నతరహా సాగునీటి వనరుల పునరుద్ధరణ /నిర్వహణ నిమిత్తం ఖర్చు చేయడానికి 28-02-2005 తేదీ గల యఫ్.ఎం .యస్ . నం . 28 జీవోలో ప్రభుత్వం రు. 120 కోట్లు ( రు. 60 కోట్లు నగదు, రు. 60 కోట్లు బియ్యం ) మంజూరు చేసింది. రాష్ట్రమంతటా గండ్లు పడి లేదా ప్రమాదకర స్థితిలో

వున్న 40 హెక్టార్లకు లోపు వున్న చిన్నతరహా సాగునీటి చెరువుల మరమ్మత్తులను చేపట్టడానికి 10.10.2005 తేదీ గల యఫ్.ఎం .ఎస్. నెం . 123 జీవోలో రు. 37.97 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. తదుపరి, గత 18 నెలలలో ఎక్కువ పొడవునా గండిపడిన చెరువులు లేదా కాలువల మరమ్మత్తుకు రు. 168 కోట్లను మంజూరు చేయడమయింది. 20 హెక్టార్ల పైబడి వున్న చెరువుల మరమ్మత్తు , పునరుద్ధరణకోసం రు. 1000 కోట్లకు ఒక సవివరమైన ప్రాజెక్టు నివేదికను కేంద్రప్రభుత్వ చిన్నతరహా సాగునీటి వనరుల మంత్రిత్వ శాఖ, ప్రపంచబ్యాంకు సహకారంతో రూపొందించడమవుతున్నది.

ఉ. 1030

డాక్టర్ కె. నగేష్: అధ్యక్షా, ఈ ప్రశ్నను ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం గురించి అడుగుతున్నాను. బచావత్ ట్రిబ్యునల్ రిపోర్ట్ లోని పేజ్ నంబర్ 198లో ఈ ఎలకేషన్స్ గురించి వుంది. తెలంగాణా ప్రాంతంలోని జిల్లాలు మైనర్ యిరిగేషన్ క్రిందికి రావడం కోసం 90 టియంసి నీటిని అవార్డ్‌గా యిచ్చారు. అంతే కాకుండా రాజారావు ఆధ్వర్యంలోని ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్‌లోని పేజ్ నంబర్ 161లో కూడా 90 టియంసి నీటిని తెలంగాణాకు ఎలకేట్ చేసినట్లుగా వుంది. అధ్యక్షా, బుక్ నా దగ్గర వుంది. అధికారులు తప్పుడు సమాచారం యివ్వకుండా వుండడం కోసం కావాలంటే బుక్ తమకు పంపుతాను. తెలంగాణా ప్రాంతానికి జీవనాధారం మైనర్ యిరిగేషన్ చెరువులు, కుంటలు. అవి గొలుసుకట్టు చెరువులుగా కాకతీయుల కాలంలోను, అదే విధంగా పరభాష, పరమతస్థులైన అజంజాహీ, కుతుబ్‌షాహీల కాలంలోను వేళ్లూనుకొని వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో , ముఖ్యంగా తెలంగాణాలో ఇప్పటికీ 70 శాతం వ్యవసాయం వాటిపై ఆధారపడి వుంది. అటువంటి చెరువులు, కుంటలు తెలంగాణా ప్రాంతంలో నిర్లక్ష్యానికి గురి అయినాయి. 90 టియంసి నీటిని ఎక్స్‌పర్ట్ కమిటీ తెలంగాణాకు కేటాయించింది. ' లేదు ' అనడం సబబు కాదని మనవి చేస్తున్నాను. ఎంత పరిమాణంలో నీటిని వినియోగించడం అవుతోంది అనే ప్రశ్నకు నాకు సమాధానం రాలేదు. తెలంగాణా ప్రాంతంలో నూటికి నూరు శాతం కృష్ణా బేసిన్ మీద ఆధారపడి వున్న జిల్లాలు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ . ప్రభుత్వం యిచ్చిన స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ ప్రకారం రంగారెడ్డి జిల్లాలో 1695 హెక్టార్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో 2479హెక్టార్స్, నల్గొండ జిల్లాలో 7216 హెక్టార్స్, మొత్తం కలిపి 4 టియంసి నీటిని కేటాయించగా, 2003-04 సంవత్సరంలో చెరువుల క్రింద సాగు అయినట్లు చూపించారు. 2004 - 05 సంవత్సరంలో రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో 5 టియంసి నీటిని ఉపయోగించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈయొక్క తెలంగాణా జిల్లాలకు మూలాధారమైన చెరువులు, కుంటలను పట్టించుకోకపోవడం వలన యిప్పటికే వీరికి నష్టం జరిగి వ్యవసాయం చేయలేని పరిస్థితుల్లో వున్నారు. ఈ చెరువులు, కుంటలను పునరుద్ధరించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఈ విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రపంచ బ్యాంకు నుండి, యితర దేశాల నుండి అప్పు తెచ్చి సాగునీటి ప్రాజెక్టులకు కేటాయిస్తున్నాము. ఈ అంశాలను కూడా గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కృష్ణా బేసిన్‌లో అప్పుడున్న పరిస్థితుల్లో నిజాం కాలం నాటి చెరువులు చాలా వున్నాయి. రాజారావు కమిటీ రిపోర్ట్‌లోని పేజ్ నంబర్ 30లో " It was estimated that there were 32000 tanks during 1914-15 in Telangana. According to Hyderabad District Gazeteers in 1931-36 the total area cultivated under large and small tanks is 8.82 lakh acres. "
8.82 లక్షల ఎకరాల ఆయకట్ అంటే 140 టియంసిల నీటిని వినియోగించుకోగలసిన శక్తి గల ఆయకట్ వుండే పరిస్థితి. 1956లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణాలోని చెరువుల క్రింద వున్న ఆయకట్12 లక్షల ఎకరాలు. తెలంగాణా ఆంధ్ర రాష్ట్రంలో కలిసిన పాపానికి 12 లక్షల ఎకరాల నుండి 3 లక్షల ఎకరాలకు ఆయకట్ పడిపోయింది. ఇవి 2004-05 లో ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

మిస్టర్ స్పీకర్: వివరాలు చెప్పారు కదా, ఇక సూటిగా ప్రశ్న అడగండి.

డాక్టర్ కె. నగేష్: అధ్యక్షా, సమాధానం పెద్దగా వుంది, క్లారిఫికేషన్స్ అడగాలి కదా. రెండు పేజీల సమాధానం యిచ్చారు. ఎఇ, డియి, యస్ఇ, జెయి, సియి మొదలైన అధికారులు ఏడంచెలలో వుండి , ఎంతో మంది చదువుకున్న అధికారులు వుండి కూడా సమైక్యాంధ్రలో ఇన్ని వేల చెరువులను నాశనం చేసే పరిస్థితి ఏర్పడింది. చదువుకోని వారు, అక్షర జ్ఞానం లేని వారు వెయ్యి సంవత్సరాల కాలంపాటు 1 లక్షా 20 వేల చెరువులను తెలంగాణా ప్రాంతంలో కాపాడారు. ఇది ఆంధ్ర ప్రాంత వాసులు తెలంగాణాకు చేసిన అన్యాయానికి నిదర్శనం . డెల్టాకు ఖరీఫ్ పంట కోసం జూలై, ఆగస్టు మాసాలలో నీరు రావాలంటే తెలంగాణాలోని చెరువులు, కుంటలు తెగిపోయి సిధిలావస్థలో వుంటేనే వస్తాయి. కృష్ణా , గోదావరి బేసిన్‌కు నీరు రావాలంటే సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో వస్తాయి. తెలంగాణా ప్రాంతంలోని చెరువులు, కుంటలు సిధిలావస్థలో వుంటే , తెలంగాణాలో పడ్డ వర్షాల వల్ల కృష్ణా, గోదావరి బేసిన్‌కు నీళ్లు వస్తాయి కాబట్టి ఆంధ్ర ప్రాంత ఇంజనీర్స్ యిదంతా వుద్దేశపూర్వకంగా చేశారు.

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్, మీరు చాలా వివరణ యిచ్చారు . స్పెసిఫిక్‌గా క్వశ్చన్స్ అడగండి.

డాక్టర్ కె. నగేష్: నేను అనవసరంగా మాట్లాడడం లేదు. తెలంగాణా ఆంధ్రలో విలీనం కాకముందు తెలంగాణాలోని 63 శాతం భూమి చెరువుల క్రింద సాగుబడిలో వుంది. ఇప్పుడు 77 శాతం భూమి బోరు బావుల మీద ఆధారపడి వుంది. నేను యింపార్టెన్స్ చెప్పడం కోసం చెబుతున్నాను. మైనర్ యిరిగేషన్‌కు నీరు కేటాయించకపోవడం వల్ల చెరువులు శిధిలం కావడానికి కారకులు ఎవరో గమనించవలసిందిగా కోరుతున్నాను. గత 50 సంవత్సరాల్లో మేజర్ యిరిగేషన్ కోసం పెట్టిన పెట్టుబడి రు.15410 కోట్లు కాగా మైనర్ యిరిగేషన్ కొరకు గత 50 సంవత్సరాల్లో రు. 1991 కోట్లు సర్.

మిస్టర్ స్పీకర్ : కం టు ది పాయింట్.

డాక్టర్ కె. నగేష్: అధ్యక్షా, నేను టైమ్ వేస్ట్ చేయడం లేదు. మేజర్ అండ్ మీడియం యిరిగేషన్ క్రింద తెలంగాణాలో 8.85 శాతం ఆయకట్ వుంది. ఆంధ్రలో మేజర్ అండ్ మీడియం యిరిగేషన్ క్రింద 91.5 శాతం ఆయకట్ వుంది. ఎందుకు చెబుతున్నానంటే ఇప్పుడు జలయజ్ఞం డబ్బంతా ఆంధ్ర ప్రాంతానికే వచ్చింది. తెలంగాణాకు నష్టం వాటిల్లుతోందని చెప్పడానికి యిదంతా చెబుతున్నాను.

( మైక్ తొలగించడం జరిగింది )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, జవాబు చెబుతారా?

శ్రీ యస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు నగేష్ గారు నేను చదివిన సమాధానం సరిగా అర్థం చేసుకోలేదు. దేనికి ' లేదు ' అన్నానంటే ' 90 టియంసి నీటిని బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన విషయం వాస్తవమేనా ' అంటే లేదు అన్నాను. 90 టియంసి కంటే ఎక్కువ యూజ్ చేస్తున్నాము. బచావత్ ట్రిబ్యునల్ మనకు కేటాయించిన నీరు 116.26 టియంసి. మనకు కేటాయించిన నీటికంటే అధికంగా కృష్ణా బేసిన్ నుండి యూజ్ చేస్తున్నాము. తెలంగాణాకు అన్యాయం గత పది సంవత్సరాల్లో జరిగింది. నేను నిన్న కూడా చెప్పాను మైనర్ యిరిగేషన్ టోటల్ బడ్జెట్‌లో 60 శాతం ఫండ్స్ వోస్లీ తెలంగాణాకు ఖర్చు చేస్తున్నాము. అదే విధంగా ఎలకేషన్ ఆఫ్ వాటర్ ఫర్ కోస్టల్ ఆంధ్ర 11.54 టియంసి కాగా అందులో 9.006 టియంసి మాత్రమే కోస్టల్ ఆంధ్రకు ఉపయోగిస్తున్నాము. తెలంగాణాకు 90.82 టియంసి నీరు ఎలకేట్ అవుతే యాక్చువల్‌గా 109.516 టియంసి నీటిని వాడుతున్నాము. అంటే ఎలకేషన్ కంటే అధికంగా వాడుతున్నాము. రాయలసీమకు సంబంధించి 13.90టియంసి వాటర్ ఎలకేట్ అవుతే 10.59 టియంసి నీటిని వాడుతున్నాము.

ఉ.10.40

అలాగే తెలంగాణ ప్రాంతంలో 1651, ఆంధ్రలో 1182, రాయలసీమలో 453 ట్యాంకులున్నాయి. వీటన్నింటికి టెంపరరీగా రిపేర్లు చేయడంతోపాటు, రెస్టొరేషన్ చేశాము. దానికి సంబంధించి రూ.120 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇందులో Rs. 60 crores in cash and Rs. 60 crores in the shape of kind. అలాగే మేము వరల్డ్ బ్యాంక్‌ను వేయి కోట్ల రూ.లు ఇవ్వవలసిందిగా రిక్వెస్టు చేశాము. అది వచ్చినపుడు, ఏవయితే చివర్లో ఉన్నాయో, అదే విధంగా ఈమధ్య పంచాయితీరాజ్ నుండి మేము హ్యాండోవర్ చేసుకున్న ట్యాంకులు ఉన్నాయో వాటికి రిపేర్లు,రెస్టొరేషన్ చేసేందుకు ఒక సమగ్రమైన ప్రణాళిక రూపొందించాము. దానిని సమర్థవంతంగా అమలు చేస్తాము.

డా.కె.నగేష్ : అధ్యక్షా, ప్రభుత్వం తెచ్చే వేయి కోట్ల రూ.లను ఏయే జిల్లాలకు ఎంతెంత కేటాయిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు తెలంగాణ ప్రాంతంలో గొలుసుకట్టు చెరువులు మొత్తం ధ్వంసం అయిపోయాయి. మీరు కూడా గత సంవత్సరం చూశారు. వలిగొండ దగ్గర ఘోర ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో అంతా ఆంధ్రా వాళ్లే చనిపోయారు. యశ్వంతపురం వాగు కూడా అట్లాగే అయింది. తెలంగాణకు వచ్చే ట్రెయిన్లు అన్నీ ట్రాక్ చెడిపోవడం వల్ల అక్కడి జనం అంతా చనిపోతున్నారు.....

మిస్టర్ స్పీకర్ : నగేష్‌గారు మీరు అడుగుతున్నది చెరువులు, కుంటల రిపేర్ల గురించి.

డా.కె. నగేష్ : అధ్యక్షా, వేయి కోట్ల రూ.లు కాదు, పది వేల కోట్ల రూ.లతో ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రాంతంలో ఉన్న గొలుసుకట్టు చెరువులన్నింటిని రిపేర్లు చేయించి, రెస్టోర్ చేయించడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రెండవది, ప్రపంచ బ్యాంక్ నుండి వేయి కోట్ల రూ.లు అడుగుతున్నామని చెపుతున్నారు. వేయి కోట్లు కాదు, పది వేల కోట్ల రూ.లు తెప్పించవలసిందిగా కోరుతున్నాను. 1969/70 సంవత్సరంలో మైనర్ ఇరిగేషన్ మెమోరియల్స్ తయారుచేయబడింది. మెమోరియల్స్ అనే పదాన్ని ఇంజనీర్లు వేరేగా అనుకోవచ్చు. మెమోరియల్స్ అంటే మొత్తం సర్వే చేసి, ఆయకట్టు మొదలైనవి చెక్ చేసి ఒక లిస్టు తయారుచేస్తారు. ఆ విధంగా 1969 సం.లో మెమోరియల్స్ లిస్టు తయారుచేశారు. దాని ప్రకారం ఏ యే గ్రామాల్లో ఎన్నెన్ని చెరువులు, కుంటలు ఉన్నాయో నియోజకవర్గాల వారీగా గౌ.సభ్యులందరికీ అందచేయవలసిందిగా కోరుతున్నాను. 12 లక్షల ఎకరాల పాత ఆయకట్టును మొత్తం రెస్టోర్ చేయడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ఇరిగేషన్ రంగానికి కేటాయించిన మొత్తం పది వేల కోట్ల రూ.లను మైనర్ ఇరిగేషన్ రంగానికే ఇవ్వాలని వారు అడుగుతున్నారు.

శ్రీ ఎస్. విజయరామరాజు : సార్, వారు నియోజకవర్గాల వారీగా లిస్టు కావాలన్నారు. నియోజకవర్గాల వారీగా ఉండదు, జిల్లాల వారీగా చెరువులు, కుంటలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. I have got district wise information. ఆ ప్రకారం వివరాలు మా దగ్గర ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఏ యే జిల్లాల్లో ఎంత ఖర్చు పెట్టారు అని అడిగారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఆయా జిల్లాల్లోని అవసరాల్ని బట్టి, ఒక జిల్లాలో ఎక్కువ చేస్తాము, ఒక జిల్లాలో తక్కువగా చేస్తాము. This Government is committed. రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి పెద్ద పీట వేసింది. మేము తప్పకుండా అన్నీ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ 4637 .......

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )
ఈ రోజు డిమాండ్స్ ఉన్నాయి. అందులో మాట్లాడండి.

డా.జి. విజయరామారావు : సార్, ప్రొటెస్టు చేస్తాము.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ ప్రొటెస్టు అంటే, you are polluting the very purpose of protest. ప్రొటెస్టు అనేది రూల్స్‌లో లేదు, ప్రొసీజర్‌లో లేదు. ఒక సాంప్రదాయంగా నడుస్తోంది. అడిగింది అంతా అడిగి, చివర్లో ప్రొటెస్టు చెప్పడం ఏమిటండీ? You will be diluting the issues. Today, we have discussion on irrigation demands and you can avail that option.

డా.జి.విజయరామారావు : మిస్టర్ స్పీకర్ సార్, స్వాతంత్ర్యానంతరం సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత సాగునీటి రంగంలో అందులో ప్రత్యేకంగా భారీ సాగునీటి రంగానికి 1956 తర్వాత మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన నిధులు రూ.16 వేల కోట్లు. ఈ 16 వేల కోట్ల రూ.లను భారీ నీటిపారుదల రంగానికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు పెట్టితే, అందులో తెలంగాణ ప్రాంతంలో ఎన్ని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టారో మీకు తెలియంది కాదు. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినంత వరకు 1956 తర్వాత, 1500, 2000 వేల కోట్ల రూ.లు దాటలేదు.....

మిస్టర్ స్పీకర్ : మీరు నిరశన చెపుతానని ఇదంతా చెప్పితే ఎట్లా?

డా.జి. విజయరామారావు : ఈనాడు ప్రతిపాదిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు 1600 కోట్ల రూ.లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టబోతున్నది. భారీ నీటిపారుదల రంగానికి ఎంత అయితే ప్రాధాన్యత ఇస్తున్నారో, తెలంగాణ ప్రాంతం అంతా మైనర్ ఇరిగేషన్‌పైన ఆధారపడి ఉంది కాబట్టి, దానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. తెలంగాణ ప్రాంతంలో బచావత్ అవార్డు ప్రకారం అలొకేట్ చేసిన నీటిని ఎప్పుడు కూడా వాడుకోకపోవడానికి కారణం ఏమిటంటే, మా ప్రాంతంలోని చెరువుల్ని, కుంటల్ని, గొలుసుకట్టు చెరువుల్ని ఎప్పుడు కూడా రిపేరు చేయలేదు. డబ్బుల కేటాయింపులు జరగలేదు. సార్, తాజా ఉదాహరణ ఒకటి చెపుతాను.....

MR. SPEAKER: Please register your protest and occupy your seat. Don't go into the details.

డా.జి. విజయరామారావు : ప్రొటెస్టు చెపుతున్నాను సార్. సార్, పోయిన జూలై, సెప్టెంబరు మాసాల్లో వరంగల్ జిల్లాలో పడిన భారీ వర్షాల వల్ల 800 చెరువులు, కుంటలు తెగిపోయాయి. అట్లాగే కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో వందలాది చెరువులు, కుంటలు తెగిపోయాయి. వరంగల్ జిల్లాలో 16 వేల కోట్ల రూ.లతో తెగిపోయిన చెరువుల్ని, కుంటల్ని కింద ఉన్న ఆయకట్టుదారులు రిపేర్లు చేసుకుంటే ఇప్పటి వరకు వాటికి పేమెంట్ చేయలేదు. ఆ రైతాంగం అంతా పోయిన వారం జిల్లా కలెక్టరు ఆఫీసు ముందు ధర్నా చేశారు. నిరాహార దీక్షలు పట్టారు. జిల్లాకు చెందిన భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారికి నివేదించారు. కలెక్టరుకు నివేదించిన ఏ మాత్రం అధికార యంత్రాంగం శ్రద్ధ చూపించలేదు. తెలంగాణ ప్రాంతంలోని గొలుసుకట్టు చెరువులపై, మైనర్ ఇరిగేషన్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుండి కూడా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇప్పుడు కూడా ప్రభుత్వం భారీ నీటిపారుదల రంగానికే ఎక్కువుగా నిధులు కేటాయిస్తోంది. ప్రత్యక్ష సాక్ష్యం .........

మిస్టర్ స్పీకర్ : ఎస్...క్వశ్చన్ నంబరు ........

డా.జి.విజయరామారావు : సార్, తెలంగాణ ప్రాంతంలోని చెరువులకు, కుంటలకు రిపేర్లు చేయించనందుకు నిరశనగా, టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఎస్. విజయరామరాజు : సార్, నేను చాలా క్లియర్‌గా, categorical గా రిప్లయ్ ఇచ్చాను. కాని వారు లేనిపోని నిందలు, నీలాపనిందలు వేస్తూ వాకౌట్ చేయడం అంటే వారి విజ్ఞతకే విడిచిపెడుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 60% of the funds of Minor Irrigation budget is spent for Telangana region only. అలాగే వరల్డ్ బ్యాంక్ నుండి తెచ్చే వేయి కోట్ల రూ.ల్లో కూడా అధికంగా తెలంగాణలోని చిన్న నీటి వనరుల అభివృద్ధి కొరకే ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడి, ఏవయితే abandoned ట్యాంక్‌లుగా మారాయో, వాటిని పునరుద్ధరించడం కొరకు ఖర్చు పెట్టడం జరుగుతుంది. ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు కూడా స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. We will do it. Our Government is committed. ఎక్కడా నిర్లక్ష్యం లేదు. As far as irrigation is concerned, Dr. Y.S. Rajasekhara Reddy's administration is a golden period.

## వరద నీటి వల్ల జరిగే నష్టం

ప్రశ్న నెం.168 (4637)

సర్వశ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి), ఆర్.సూర్యప్రకాశరావు, ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట!, బి.సారయ్య (వరంగల్), గాలి ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు) –
గౌ. భారీ, మధ్య తరహాసాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) గత వర్షా కాలంలో వివిధ నదులలో ఎంత మేర వరద నీరు చేరింది. వినియోగించిన వృధాగా పోయిన నీటి పరిమాణమెంత?

(ఆ) వరద నీటి వల్ల జరిగిన నష్టాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహాసాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

(అ) రాష్ట్రంలో వివిధ భారీ నదులు ప్రవహిస్తున్నాయి. ఇఎన్‌సి(ఐ) పరిధి క్రింద నదులలో చేరిన వరద నీరు, వినియోగించిన, వృధాగా పోయిన నీటి పరిమాణం మొదలైన వాటి గురించి ఒక్కొక్క నదికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింద చూపడమయింది :

| వరుస సంఖ్య | నది | టిఎంసిలలో చేరిన వరద నీరు | టిఎంసిలలో వినియోగించిన నీరు | టిఎంసిలలో వృధాగా పోయిన (మిగులు) వరద నీరు |
|---|---|---|---|---|
| 1. | ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది | 1341.767 | 125.990 | 1215.777 |
| 2. | ధవళేశ్వరం వద్ద గోదావరి నది | 4054.52 | 114.18 | 3940.34 |
| 3. | పెన్నార్ నది | 185.040 | 51.019(సోమశిల)<br>32.000 (కండలేరు)<br>6.000(పెన్నార్ డెల్టా) | 89.000 |
| 4. | ఏలేరు | 7.50 | 3.20 | 4.30 |
| 5. | గొట్టా బ్యారేజి వద్ద వంశధార | 99.852 | 12.484 | 87.368 |

(ఆ) నదులలోకి వచ్చి చేరే వరద నీటిని ముందుగా గుర్తించి, అన్ని ముందు జాగ్రత్త చర్యలను చేపట్టడమయింది.
ఉ.10.50

రాష్ట్రంలోని నదులలో 5,688.68 టిఎంసి వరద నీరు వస్తే, కేవలం 354.87 టిఎంసిలను మాత్రమే వాడుకోవడం జరిగింది. 5,333.81 టిఎంసి నీరు సముద్రంలో కలిసిపోతోంది.

బి. నదులలోకి వచ్చి చేరే వరద నీటిని ముందుగా అంచనా వేసి, అన్ని ముందు జాగ్రత్త చర్యలను చేపట్టడమయింది.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు తెలియజేసినట్లు రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక మంచి వర్షాలు పడ్డాయి. రాష్ట్రంలోఉండే అన్ని ప్రధాన నదులలో గొప్ప వరద వచ్చి చేరింది. దురదృష్టం ఏమిటంటే, ఈనాడు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులు గతంలోనే కట్టి ఉంటే, ఈ వరద నీరు దుర్భిక్ష ప్రాంతాలలో ఎక్కువ వినియోగం అయ్యేది. ఆ ప్రాంతాలు సుభిక్షం అయ్యే అవకాశం ఉండేది. మంత్రి గారు ఇచ్చిన సమాధానం ప్రకారం 5 ప్రధాన నదులలో 5,688 టిఎంసి వరద నీరు ఈ సంవత్సరం వృధాగా సముద్రంలోకి పోయింది. అందులో కేవలం 354 టిఎంసి మాత్రమే వాడుకోవడం జరిగింది. దాదాపు 533 టిఎంసి నీళ్ల సముద్రంలో కలిసిపోయిందని చెప్పారు. వాస్తవంగా ఈ రాష్ట్రంలో చూస్తే, రాష్ట్రంలో ఉండే భూభాగంలో కేవలం 3 కోట్ల 21 లక్షల ఎకరాల భూమి మాత్రమే సాగుకు అనుకూలంగా ఉంది. మన లెక్క ప్రకారం ఒక్క టిఎంసి నీళ్ల 10 వేల ఎకరాలకు సరిపోతాయి అనుకుంటే, ఈ సాగుకు అనుకూలంగా ఉండే 3 కోట్ల 21 లక్షల ఎకరాలకు ప్రత్యేకంగా నీరు ఇవ్వడానికి 3,200 టిఎంసి సరిపోతాయి అని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఈ వరద జలాలే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 40 నదీ బేసిన్సు ఉంటే, మనకు ఉండే నికర జలాలే 2,765 టిఎంసి ఉన్నాయి. 2,760 టిఎంసి నికర జలాలలో కేవలం 1,703 టిఎంసి మాత్రమే మనం ఇంతవరకూ వాడుకోవడం జరుగుతోంది. నికర జలాలు 1,062 టిఎంసి ఇంకా వాడుకోని దుస్థితి మనకు

ఉంది. ఒక పక్క నికర జలాలు 1000 టిఎంసి పైన ఉన్నపుడు వరద జలాలు దాదాపు 5 వేల టిఎంసి ఉన్నపుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టులను మొదలు పెడితే మన ప్రధాన ప్రతిపక్షం నీళ్లు ఎక్కడ ఉన్నాయి అన్నారు మొదట. వాటి లెక్క చూపిస్తే డబ్బు ఎక్కడిది అన్నారు. నీళ్లు, డబ్బు చూపిస్తే అవినీతి అంటున్నారు ఇపుడు. 9 సంవత్సరాలు పరిపాలన చేసి కరువుతో విలవిల లాడుతున్నపుడు ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టిన పాపాన పోలేదు. ఈవేళ జరుగుతున్న కార్యక్రమాన్ని కూడా హర్షించలేకపోతున్నారు.

నికర జలాలపై హక్కు పూర్తిగా మనకు ఉంది కాబట్టి, ఈ 1000 టిఎంసి నీళ్లను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే, వాడుకోడానికి బాగుంటుంది. అదే విధంగా తమ ద్వారా కోరేది, అతి తక్కువ వర్షపాతం ఉండే జిల్లా అనంతపూరు, మహబూబునగరు, ప్రకాశం, మెదక్ జిల్లాలు. ఈ 4 జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. నికర జలాల కేటాయింపు పూర్తి అయిపోయింది. వరద జలాలను ఈ ప్రాంతాలకు తరలించే విధంగా అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, త్వరిత గతిన పూర్తి అయ్యే విధంగా ప్రయత్నం చేయమని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా మహబూబు నగరు జిల్లాలో ఒక్క బీమా ప్రాజెక్టు తప్ప, మిగతా ప్రాజెక్టులకు నికర జలాలు లేవు. ఆ ప్రకారంగా నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు, ముఖ్యంగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జిల్లాలో ఉండే సగం భూభాగానికి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. కనీసం 70 టిఎంసి వరద జలాలను ఆ ప్రాజెక్టుకు కేటాయించి, ఆ ప్రాజెక్టు ద్వారా ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేయమని కోరుతున్నాను.

మనం చిట్టచివరగా ఉన్నాం. వరద జలాలను వాడుకునే హక్కు ఉంది. ఎవరెన్ని అభ్యంతరాలు చెప్పినా, భగవంతుడు, వాతావరణం అనుకూలిస్తే ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే అవకాశం ఉంది. కాబట్టి ఆ విధంగా ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చిన్నారెడ్డి గారికి ధన్యవాదాలు. ఇంకా నికర జలాలు 1000 టిఎంసి పైచిలుకు వాడుకోవడం లేదన్న వాస్తవాన్ని ఈ సభ దృష్టికి తెచ్చారు. అది వాస్తవం. ఈ ప్రభుత్వం వచ్చేక రాజశేఖరరెడ్డి గారు ఈ నదీ జలాలు వాడుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జలయజ్ఞంలో భాగంగా పెద్ద ఎత్తున నీటివనరులను సమీకరించడంలో స్పష్టంగా ముందుకుపోతున్నారని మనవి చేస్తున్నాను. ఈ 2 సంవత్సరాల కాలంలో 5 సంవత్సరాలలో 26 పెండింగ్ ప్రాజెక్టులను గతంలో అనుకున్నవి, ఆమోదయోగ్యం గాని, రాజకీయాలకు పరిమితమైన ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయి ఇప్పుడు. అందుకే వచ్చే ఖరీఫ్ నాటికి ప్రభుత్వం ఈ పథకాల ద్వారా ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా పథకాన్ని తయారు చేసి, అమలు చేయిస్తోంది. ఫ్లడ్‌ఫ్లో వాటర్‌ను ఉపయోగించి అనంతపురం, మెదక్, మహబూబునగరు, ప్రకాశం లపై ప్రత్యేక శ్రద్ధ చూపించమన్నారు. మహబూబునగరు గురించి మనకు తెలుసు. ఒక్క బీమా ప్రాజెక్టు తప్ప మిగతా ప్రాజెక్టులకు కేటాయింపు లేకపోయినా వరద నీటిని ఉపయోగించి, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగరు మిగతా ప్రాజెక్టులను చేపట్టి, అవి వివిధ దశలలో ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో ఈ విధంగా కార్యక్రమం తీసుకున్న సంగతి తెలుసు. మెదక్ ప్రాణహిత దాదాపు 160 టిఎంసి తెలంగాణా మెట్ట ప్రాంతాలకు సర్వే ఆర్డరు చేయడం జరిగింది. ఈ రకంగా రాష్ట్రంలో పారుతున్న నీటిని వృధాగా పోతున్న నీటిని ఇంతవరకూ ఉపయోగించుకోలేకపోయిన స్థాయి నుంచి ఉపయోగించుకునే స్థాయికి ప్రభుత్వం వెళ్లి, ఆ కార్యక్రమాలను చేస్తోంది.

డా. జి. చిన్నారెడ్డి : ఈ వరద జలాలు ఎక్కువ నీరు గోదావరిలో ఉన్నాయి. దాదాపు కృష్ణా నదిలో ఉండే నీరు అంతా మనం వాడుకోవడం జరుగుతోంది. గోదావరిలో వర్షపాతం సరిగ్గా లేనపుడు కూడా 3000 టిఎంసి సముద్రంలో కలుస్తోంది. నికర జలాలలో కూడా 1480 టిఎంసి కేటాయింపులు ఉంటే కేవలం 644 టిఎంసి మాత్రమే మనం వాడుకుంటున్నాం. ఇంకా దాదాపు

800 టిఎంసి నీళ్లు నికర జలాలు వాడుకోవలసి ఉంది. అందుకని, గోదావరి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి, తెలంగాణా ప్రాంతానికి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుగా చాలా కాలం నుంచి, వింటున్న ఇచ్చంపల్లిని చేపడితే బాగుంటుంది. దాని ద్వారా ఫ్లడ్‌ఫ్లో ఇరిగేషనుకు అవకాశం ఉంటుంది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం ఉంటుంది.

పోలవరం పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతోంది. అదే పద్ధతిలో ఈ ప్రాంతంలో ఇచ్చంపల్లి నిర్మాణం కావాలని, ఈ ప్రాంతం ప్రజలు కోరుకుంటున్నారు. ఆ విధంగా గోదావరి నికర జలాలు ఈ 800 టిఎంసి దాదాపు 3000 టిఎంసి వరద జలాలు అత్యధికంగా వాడుకోడానికి దుర్భిక్ష ప్రాంతాలైన తెలంగాణా ప్రాంతాలకు ప్రాధాన్యత నివ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వారి సూచన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇచ్చంపల్లి వరకు గోదావరి నదిపై ఎల్లంపల్లి, చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్, దుమ్ముగూడెం, ఇందిరాసాగర్, ఎత్తిపోతల నీటి ద్వారా తెలంగాణాకు సాగునీరును అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇచ్చంపల్లి అంతర్‌రాష్ట్ర వివాదాలలో కూడుకున్న పరిస్థితి. అధికారుల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో మంత్రుల స్థాయి చర్చలు జరిగే అవకాశం ఉంది. సమయం అడిగేము. పూర్తి స్థాయిలో ఆలోచన చేసి, పరిష్కారం చేసుకున్న తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

ఉ . 11 . 00

## జూనియర్ కళాశాలలకు ప్రభుత్వ సహాయం

ప్రశ్న నెం.169(5367)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, జి . దేముడు (చింతపల్లి), పి . వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలి (విజయవాడ పశ్చిమ), ఆర్ . రవీంద్రకుమార్ (దేవరకొండ),పి . వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)– గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ?

అ) రాష్ట్రంలో ప్రభుత్వం నుండి సహాయం పొందుతున్న జూనియర్ కళాశాలల సంఖ్య ఎంత ?

ఆ) ప్రభుత్వం నుండి కొన్ని బోగస్ కళాశాలలు కూడా సహాయం పొందుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

ఇ) అయితే, అట్టి బోగస్ కళాశాలల సంఖ్య ఎంత ? వాటి వివరాలు ఏమిటి ?

ఈ) విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్య ఏమిటి ?

**ఉన్నత విద్య, సాంకేతిక విద్యా శాఖ మంత్రి (శ్రీ పి . వెంకటేశ్వర రావు):**

అ) ప్రభుత్వం నుండి 205 ప్రయివేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు సహాయక గ్రాంటును పొందుతున్నాయి .

ఆ) అట్టి కేసు ఏదీ ప్రభుత్వదృష్టికి రాలేదు .

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ఎయిడెడ్ జూనియర్ కాలేజ్‌లకు సంబంధించి ఈ ప్రశ్న వేశాము . అందులో కొన్ని సరిగా నడవడంలేదు, కొన్ని బోగస్ వున్నాయనే వార్తలు వచ్చాయి . మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెబుతారని

అనుకున్నాము . బోగస్ కళాశాలలు ఈ మధ్య కమీషనర్‌గారు ఆకస్మిక తనిఖీలు చేసి గుర్తించారు అనుకున్నాము . కానీ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు . దానికి సంబంధించి కొన్ని అనుబంధ ప్రశ్నలు తమరి ద్వారా మంత్రిగారికి వేస్తాను . 205 ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజ్‌లలో ఈ సంవత్సరం గుర్తింపు పొందినవి ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ఏ ప్రాంతంలో ఎన్ని ఉన్నాయి ? నిబంధనలు పాటించని కాలేజ్‌లను గుర్తించి, పరిశీలించే అవకాశం ఉందా ? ఏ నిబంధనలను అనుసరించి వాటిని గుర్తిస్తున్నారు అని నా ప్రశ్న . 2005 లో ఎయిడెడ్ కళాశాలకు ఎంత డబ్బు విడుదల చేస్తున్నారు ? ఎన్ని విడతలుగా చేస్తున్నారు . ఎ . పి ఎయిడెడ్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అండ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ కు సంబంధించి రీ డిప్లాయిమెంట్ ఆఫ్ స్టాఫ్ మరియు ఇతర డిమాండ్లపై ప్రిన్సిపల్ సెక్రటరీగారికి రిప్రజెంట్ చేస్తే వారు ఒక మెమో ఇచ్చారు . ఆ మెమో నెం . 1390, తేదీ . 13 . 2 . 2006 ను విడుదల చేశారా ? చేస్తే దానిని కమీషనర్‌గారు అమలుచేయడంలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి . దానికి మంత్రిగారి సమాధానం ఏమిటి ?

శ్రీ పి . వెంకటేశ్వర రావు : సార్, ఎయిడెడ్ కళాశాలలకు సంబంధించి 1985 వరకు వచ్చిన కళాశాలలకు ఇస్తున్నాము . 85 తరువాత యాక్ట్ మారినందున తరువాత వచ్చినవాటికి ఇవ్వడంలేదు . 205 కళాశాలలకు జిల్లావారీ సమాచారం ఉంది గానీ రీజియన్‌వైజ్ రెవ్యూ చేయలేదు . రీయన్ వైజ్ వస్తారని అనుకోలేదు . 23 జిల్లాలకు సంబంధించిన వి కావాలంటే వారికి చెబుతాను .

మిస్టర్ స్పీకర్ : సమాచారం వారికి పంపండి .

శ్రీ పి . వెంకటేశ్వ రావు : తప్పకుండా పంపుతాను సార్ . గ్రాంట్ ఎంత ఇస్తున్నారు అని అడిగారు . రు . 86 .24 కోట్లు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలకు ఇస్తున్నారు . రీ డిప్లాయ్‌మెంట్‌పై గౌరవసభ్యులు చెబుతున్న విషయం అక్కడ ఎయిడెడ్ కళాశాలలో సరిపడిన స్టాఫ్ స్ట్రెంగ్త్ లేకపోతే అక్కడి లెక్చరర్లను తీసి గవర్నమెంట్ కాలేజ్‌లలో నియామకం చేయడం జరుగుతున్నది . ఆ రకంగా 540 మంది రేషనలైజేషన్ ఆఫ్ సర్‌ప్లస్ స్టాఫ్‌గా డిక్లేర్ చేసి వారికి వూరికే జీతాలు ఇస్తామనేది కాకుండా వారి సేవలు ఉపయోగించుకుని వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి : బోగస్ కాలేజ్‌లను ఏమన్నా గుర్తించారా అని స్పెసిఫిక్‌గా అడిగాము . దాని గురించి ఉత్పన్నం కాలేదని అన్నారు . రీ డిప్లాయ్‌మెంట్ గురించి ఎన్ని కాలేజ్‌ల నుండి లెక్చరర్లను మార్పుచేశారు ? ఎన్ని కాలేజ్‌లు మూతవేశారు ? మూతవేసే పరిస్థితులు ఏమన్నా ఉన్నాయా అంటే దానికి సంబంధించి సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పి . వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఇది కూడా డీటెయిల్డ్ లిస్ట్ గౌరవసభ్యులకు పంపుతాను . ఏ కాలేజ్‌లో ఎంతమంది ఉన్నారనే విషయం మా దృష్టికి రాలేదు . స్పెసిఫిక్‌గా ఫలానా కాలేజ్ బోగస్ అని గౌరవసభ్యులు పంపితే తప్పకుండా వారిపైన యాక్షన్ తీసుకుంటాము . పి . ఆర్ . ఎస్ కాలేజ్ అని ఇంతకుముందు ఒకటి వచ్చింది . ఇంతకుముందు 1, 2 కాలేజ్‌లలో జరిగినప్పుడు దానిపై యాక్షన్ తీసుకుని క్లోజ్ చేశాము . ప్రస్తుతం బోగస్ కాలేజ్‌లు ఏమీ లేవు . అటువంటి ఉంటే గౌరవసభ్యులు మా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము . ఏ ఏ కాలేజ్‌లలో ఎంతమందిని రీ డిప్లాయ్ చేశారనే విషయం అడిగారు కనుక గౌరవసభ్యులకు ఆ సమాచారం పంపుతాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః అధ్యక్షా, ఎయిడెడ్ కాలేజ్‌లలో పనిచేసే లెక్చరర్లు జీతాలు రావడంలేదని అనేక ఫిర్యాదులు చేస్తున్నారు . వాళ్లకు రు . 86 .24 కోట్లు ఇస్తున్నామని చెబుతున్నారు . దీనికి సమాధానం కావాలని కోరుతున్నాను .

శ్రీ పి. వెంకటేశ్వర రావు ః అధ్యక్షా, జీతాలు ప్రతి నెల పంపుతున్నాము . ఎక్కడ కూడా శాలరీస్ ఆపడం జరగలేదు . ఒకవేళ ఫలానా లెక్చరర్ ఫలానా కాలేజ్‌లో రాలేదని చెబితే తప్పకుండా వాళ్లకు ఇస్తాము . ఈ రోజు వరకు ఏ అసోసియేషన్ నుండి మాకు జీతాలు రాలేదని రిప్రజెంటేషన్ రాలేదు . అన్ని కాలేజ్‌లకు సక్రమంగా వెళుతున్నది . అటువంటిది స్పెసిఫిక్‌గా ప్రభుత్వదృష్టికి తెస్తే తప్పకుండా వెంటనే తగుచర్య తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .169-ఎ(5328-ఎం)

శ్రీ పి. సాంబశివ రాజు (సతివాడ) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) తారక రామ తీర్థసాగరు ప్రాజెక్టుకు సంబంధించి విశాఖపట్టణం కన్సల్టెన్సీ ఇంజనీరింగు కన్సార్టియం నుండి ప్రభుత్వానికి ఏదేని ప్రతిపాదన అందిందా ? ఈ ప్రతిపాదనను అంగీకరించినట్లయితే ప్రభుత్వానికి రు . 100 కోట్ల ఆదా కాగలదన్న విషయం కూడా వాస్తవమేనా ?

ఆ) అయితే, ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నదా ?

ఇ) ఈ ప్రాజెక్టును చేపట్టినట్లయితే, 40 గ్రామాలకు మంచినీటికి ఇబ్బంది ఏర్పడుతుందనే విషయం వాస్తవమేనా ?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య )ః**

అ) అవునండీ .

ఆ) అవునండీ . ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది .

ఇ) ఇందువల్ల కలిగే ప్రభావాన్ని మదింపు చేయడం జరుగుతున్నది.

శ్రీ పి . సాంబశివ రాజు : అధ్యక్షా, విశాఖపట్టణం కన్సల్టెన్సీ ఇంజనీరింగ్ కన్సార్టియం నుండి ప్రభుత్వానికి మెమొరాండం పంపారు . ప్రధానంగా రెండు అంశాలు వారి దగ్గర పెట్టాము . రామతీర్థసాగర్ కు ముంగనాపల్లి దగ్గర బ్యారేజ్ కడితే సుమారు రు . 3 కోట్లు ఆదా చేయవచ్చు అనేది ఒక అంశం . రెండవది విజయనగరం చుట్టుప్రక్కల 40 గ్రామాలకు చంపావతి నుండి నూతుల ద్వారా మంచినీటిని అందిస్తున్నాము . దానికి ఎఫెక్ట్ వస్తుందని రెండు ప్రధానాంశాలు వారి దృష్టికి పెట్టాము . దీనిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేయాలని కోరుతున్నాను

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ కోటగంభీరు వద్ద బ్యారేజ్ కట్టి డైవర్షన్ చేయడం గురించి ఆ ప్రాంతాలకు త్రాగునీటికి ఆటంకం ఏర్పడుతుందనే ఆందోళనకు ఆస్కారం లేదు . ఇది అపోహ మాత్రమే . ఏది ఏమైనా ఈ విశాఖపట్టణం కన్సల్టెన్సీ ఇంజనీరింగ్ కన్సార్టియం వారు ఇచ్చిన రిప్రజెంటేషన్ ప్రభుత్వానికి అందింది . దీనిపై మార్చి 1 వ తేదీన సంబంధిత చీఫ్ ఇంజనీర్, మీడియం ఇరిగేషన్‌ను ఎగ్జామిన్ చేయాలని పంపాము . వారు పరిశీలించిన తరువాత ఆ వివరాలు తెలియజేస్తాను . ఈ ప్రతిపాదన ఆ బ్యారేజ్ నుండి నీటిని తీసుకొని పోవడం గురించి ఆ ప్రాంతాలలో త్రాగునీటి అవసరాలకు ఏ మాత్రమయినా భంగం కలిగివుంటే అవసరమైతే డెడ్ స్టోరేజ్ నుండి సంవత్సరం అంతా త్రాగునీరు ఇచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు . అనుమానాలకు ఆస్కారం లేకుండా ఈ ఎగ్జామినేషన్ చేయించిన తరువాత సభ్యులకు తెలియజేస్తాము .

శ్రీ కె . కళా వెంకట రావు (ఉణుకూరు): అధ్యక్షా, ఈ బ్యారేజ్ వలన విజయనగరం టౌన్‌కు మంచినీటిని సరఫరా చేసే ప్రతిపాదన గతంలో ఉంది . ఇప్పుడు కూడా ఉందా లేదా అని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . అప్పుడు ఈ బ్యారేజ్ వలన 35 వేల మందికి మంచినీరు అందుతుంది తప్ప క్రింద వున్న గ్రామాలకు త్రాగునీటికి ఏ మాత్రం నష్టం లేదని గతంలో తేల్చారు . ఈ ప్రాజెక్టు కట్టడానికి ఇప్పుడున్న ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కాబట్టి ఇందులో ఏ విధంగా టెక్నికల్ అభ్యంతరాలు, పైన ఉన్న గ్రామాలకు ఇబ్బంది లేదనే విషయం గమనించి పూర్తి చేస్తామని అన్నారు . ఎప్పటిలోగా చేస్తారు అని తమరిద్వారా అడుగుతున్నాను .

శ్రీ పి. సాంబశివ రాజు : అధ్యక్షా, ఈ ప్రాజెక్టు కట్టవద్దని మేము అనడంలేదు . గౌరవ ముఖ్యమంత్రిగారు పోయిన సంవత్సరం మే నెలలో రామతీర్థ మంచినీటి పథకానికి 40 గ్రామాలకు త్రాగునీరు వచ్చే దాంట్లో రు . 9 కోట్ల ఖర్చుతో అయేదానిని శంకుస్థాపన చేశారు . అది పూర్తిగా అయిపోయి నీరు విడుదల చేయడం జరుగుతున్నది . దానికి దీనివలన ఎఫెక్ట్ అవుతుందని నిపుణులు చెబుతున్న సందర్భంగా ఈ ప్రశ్న వేయడం జరిగింది కనుక దీనికి ఎఫెక్ట్ లేకుండా ఏ కార్యక్రమాలు తీసుకుంటారో, మంత్రిగారు వివరంగా చెప్పాలని కోరుతున్నాను .
ఉ.11.10

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ): మా జిల్లా కాబట్టి నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీ జిల్లా కాకపోయినా మీకు అవకాశం వస్తుంది.

శ్రీమతి పి. అరుణ: ధన్యవాదాలు అధ్యక్షా, అసలు తారకరామ తీర్థ సాగరు ప్రాజెక్టుకి శంఖుస్థాపన చేస్తారా, చేయరా? ప్రజలలో ఆ అనుమానం ఉంది. మంచినీరు కావాలని పెద్దలు సాంబశివరాజుగారు చెప్పారు. ఆ ప్రాజెక్ట్ కడితే దాదాపు 40,000 ఎకరాల ఆయకట్టు సాగు అయ్యే అవకాశం ఉంది. శాసనసభలో ఈ ప్రభుత్వం ప్రాజెక్టులన్నీ చేస్తామని చెబుతోంది. సేద్యానికి

నీరు తప్పకుండా కావాలి. త్రాగునీరు కూడా కావాలి. కాబట్టి రెండూ పూర్తి చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. త్వరలో పూర్తి చేయాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. దీనికి నిధులు కేటాయించిన మాట వాస్తవమా, కాదా. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయిందని తెలిసింది. కాబట్టి నిధులు శాంక్షన్ అయినాయా, కాలేదా చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఈ పథకం వల్ల ఈకెనాల్ ద్వారా ప్రక్కన ఉండే 34 గ్రామాలకు త్రాగునీటి అవసరంతోబాటు షుమారు 24,710 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే కార్యక్రమం జరుగుతుంది. Construction of barriage across Champavathi River at Kotagan Reddy Village in Gundla Mandal and formation of in-land reservoir namely Kumli Reservoir by improving the existing Kumli Tank and excavation of diversion channel for a length of 12.25 k.ms. and excavation of left and right canals including their network for a length of 6.1 k.ms. to 19.27 k.ms. to feed the entire ayacut area. త్రాగునీటి అవసరాలకు ఇబ్బంది అనే మాట వాస్తవం కాదు. దానికి ఆస్కారం లేదు. దీని వల్ల మనం సమర్ధవంతంగా వేసవిలో కూడా నీటిని విడదుల చేసే అవకాశం ఉంది కాబట్టి ఈ అనుమానానికి ఆస్కారం ంలేదు. ఈ ప్రాజక్ట్ ఎప్పుడు మొదలు పెడతారు, ఫౌండేషన్ ఎప్పుడు చేస్తారని అడిగారు. గతంలో జి.ఓ.యం.యస్. నెంః159, తేది. 16.10.2003లో అప్పుడు రు.221 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. దానికి టెండర్స్ పిలవడం జరిగింది. టెండర్స్ ప్రక్రియ ఎవాల్యూయేషన్‌లో ఉంది. రు.173 కోట్లకు ఈ టెండర్ బిడ్ రిసీవ్ చేసుకోవడం జరిగింది. ఎవాల్యూయేషన్ కమిటి తరువాత ప్రభుత్వ అప్రూవల్ తరువాత వెంటనే పనులు ప్రారంభించే దశలో ఉన్నాము. 2006-07కి ఈ ప్రాజెక్ట్ గురించి రు.67,000 కోట్లు కేటాయించడం జరిగింది.

## 2002,డి.ఎస్.సి.లో ఒరిస్సా, కర్నాటకకు చెందిన హిందీ పండిట్ల ఎంపిక

స్వల్ప వ్యవధి ప్రశ్న నెంః 169 బి(5324 ఐ)

సర్వశ్రీ/శ్రీమతి సి.హెచ్. బాబురమేష్ (ఎల్లవరం ), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), పి. సుజాత(ఆచంట), డి. రమేష్ (మదనపల్లి), ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు)-గౌ.లైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) డి.ఎస్.సి. 2002లో ఎంపిక అయి ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలకు చెందిన హిందీ పండిట్లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఇప్పటివరకూ, నియామక ఉత్తర్వులను జారీ చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు( శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి )ః**

అ, ఆ) గౌరవ సభ్యులడిగిన ప్రశ్న ప్రకారం డి.ఎస్.సి 2002లో ఎంపికయి ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలకు చెందిన హిందీ పండిట్లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్ ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించలేదు.

బహుశా గౌరవ సభ్యులు అడుగుదామనుకున్న ప్రశ్న '' ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలో శిక్షణ పొంది డి.ఎస్.సి2002లో అర్హత సాధించిన అభ్యర్ధుల నియామకాలకు సంబంధించి '' కావచ్చని అనుకుంటున్నాను. దానికి సంబంధించి డి.ఎస్‌సి 2002 హిందీ అభ్యర్ధులు శిక్షణ పొందిన ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాల్లోని ఆయా శిక్షణా సంస్ధలకు ఎన్.సి.టి.ఇ., వారు గుర్తింపును నిరాకరించక మునుపు శిక్షణ పొందిన 303 మంది హిందీ అభ్యర్ధులకు 3.11.2005వ తేదీన జారీచేసిన జీ.వో. 681 ద్వారా నియామకం జరపమని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

అయితే కొన్ని న్యాయపరమైన చిక్కుల కారణంగా వెంటనే ఈ జీ.వోను అమలుచేయలేక పోయాము. ఈనెల 6.3.2006వ తేదీన ఈ విషయాన్ని పునఃపరిశీలించి నియామకాలను అమలు చేయాల్సిందిగా పాఠశాల సంచాలకులవారికి మెమో నెం:2111 ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. బాబురమేష్‌: కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన హిందీ పండిట్స్ క్వశ్చన్. వాస్తవంగా మంత్రిగారు చెప్పినట్లు ఇది హైదరాబాద్ హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలలో హిందీ పండిట్ ట్రైనింగ్ కళాశాలలు ఉన్నాయి. అందులో మన ఆంధ్రప్రదేశ్‌కి చెందిన విద్యార్థులు ట్రైనింగ్ అయ్యారు. డిఎస్‌సి 2002లో 938 మందికి ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ వారు అప్పుడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది మంత్రిగారు చెప్పినట్లు జి.వో.నెం:681 ప్రకారంగా 303 మందికి ఇవ్వడం జరుగుతోంది, ఉత్తర్వులు ఇస్తున్నామని చెప్పారు. ఆ ఉత్తర్వు కూడా ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తరువాత దానికి వేరుగా అర్థం చేసుకొని ఉత్తర్వు నెం:681 తీసుకొని 303 మందికి మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మిగతా 635 మందికి ఏజ్ బార్ అవుతోంది, వారి కుటుంబంలో వారు నిరుద్యోగులుగా ఉన్నారు కాబట్టి న్యాయపరమైన సమస్యగా అవసరమయితే చట్టం చేసి మార్పు తీసుకువచ్చి, ఆ విధంగా చేయడానికి అవకాశం ఉందని గతంలో మంత్రిగారు ఒక జిల్లా సమావేశంలో చెప్పారు. డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు అప్పుడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు ఈ సమస్య న్యాయమైనదని అప్పటి ముఖ్యమంత్రిగారైన చంద్రబాబునాయుడుగారికి లేఖ ద్వారా తెలియచేస్తే ఈ 2002 డిఎస్‌సి, అభ్యరులకు హిందీ పండిట్స్‌కి అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పుడు వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక ఉన్నత స్థాయి సమావేశంలో వీరికి ఉద్యోగాలు ఇస్తామని దసరా కానుకగా ప్రకటిస్తామని 2004లో చెప్పారు. ఆ 303 మందికి కాకుండా, 938 మంది క్వాలిఫై అయిన వారికి ఉద్యోగ భృతి కల్పించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఈ ఒరిస్సాలో ట్రైనింగ్ పొంది ఎన్.సి.టి.ఇ., ఆమోదం లేకపోవడం వల్ల 303 మందికి ఇవ్వలేకపోయారు. ఒరిస్సాలో ట్రైనింగ్ పొంది శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. తెలిసో, తెలియకో అక్కడ ట్రైనింగ్ పొందినవారు దురదృష్టం ఏమంటే, 2002 డిఎస్‌సి.,లో మొదటి రెండు, మూడు ర్యాంకులు వచ్చిన వక్తులు ఈ 303 మందిలో ఉన్నారు. మొదటి ర్యాంక్ వచ్చిన వారు ఈ రోజు వరకూ ఉద్యోగాలు పొందలేదంటే అర్థం చేసుకోవాలి. కోర్ట్ కూడా వారికి ఫేవర్‌గా రెండు మూడు రోజుల ముందు ఆదేశాలు ఇచ్చింది. ఈ మధ్యనే రెండు, మూడు రోజుల క్రితం వారంతా మంత్రిగారిని కలిసారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. నాలుగు సంవత్సరాలు వెనకబడ్డారు కాబట్టి తక్షణం మంత్రిగారు అధికారులను పిలిపించి గతంలో ఇవ్వాల్సిన ఈ 303 మందికి ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: ఎన్‌సిటిఇ., గుర్తింపులేని సంస్థల్లో శిక్షణ పొందడం వల్ల వారి సర్టిఫికేట్ చెల్లదు కాబట్టి ఈ విషయంలో న్యాయపరంగా ఎదురయ్యే చిక్కుల్ని దృష్టిలో పెట్టుకొని 429 నియామకాల్ని నిలిపి ఉంచాల్సి వచ్చింది. డిఎస్‌సి 2002లో నిలిపివేసిన పోస్టుల నియామకం కోర్ట్‌లో ఉన్నందువల్ల ఎన్‌సిటిఇ నిర్ణయం తర్వాత కార్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల్లో శిక్షణ పొందిన డిఎస్‌సి 2002 హిందీ అభ్యర్థులు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి తమకు కూడా ఉద్యోగాలివ్వాలని కోరారు. దీనికి సంబంధించి 429 పోస్టులని రిజర్వ్ చేసి ఉంచాల్సిందిగా ఏపిఏటి వేర్వేరు మధ్యంతర ఆదేశాల్ని జారీచేసింది. కోర్టు ఆదేశాలకు అనుకూలంగానే 429 పోస్టుల్ని రిజర్వ్ చేసి డిఎస్‌సి 2002– 2003 హిందీ అభ్యర్థుల నియామకాల్ని చేపట్టాము. కోర్టు తుది తీర్పు వచ్చాక రిజర్వ్ చేసిన 429 పోస్టుల విషయంలో తగు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా .

ఉ.11.20

# సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy in each of the following Regulations made by the Andhra Pradesh Electricity Regulatory Commission, in compliance with Section 182 of the Electricity Act, 2003.:

| S.No. | Regulation No. | Name of Regulation | Dt. of Notification |
|---|---|---|---|
| 1. | 1 of 2005 | A.P.Electricity Regulatory Commission (Levi of Fees for various services rendered by the Commission Regulation, 2005) | 27-5-2005 |
| 2. | 2 of 2005 | A.P. Electricity Regulatory Commission (Terms and Conditions of open access to Intra-State Transmission and Distribution Networks) Regulation, 2005. | 01-07-2005 |
| 3. | 3 of 2005 | A.P.Electricity Regulatory Commission (Regulation for treatment of other businesses of transmission liecensees and Distribution licensees)Regulation, 2005 | 18-08-2005 |
| 4. | 4 of 2005 | A.P. Electricity Regulatory Commission (Terms & Conditions for determination of Tariff for Wheeling and Retail sale of Electricity) Regulation, 2005 | 14-11-2005 |
| 5. | 5 of 2005 | A.P.Electricity Regulatory Commission (Terms & Conditions for determination of Tariff for Transmission of Electricity) Regulation, 2005 | 30-11-2005 |
| 6. | 6 of 2005 | A.P.Electricity Regulatory Commission (Intra-State Electricity Trading) Regulation, 2005 | 14-12-2005 |

2. A copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2003-2004 with the Audit Report thereon, as required under Section 33 (4) of Road Transport Corporation Act, 1950.

# జీరో అవర్

శ్రీ కె. అచ్చన్నాయుడు :- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రి గార్కి సంబంధించిన విషయం. అంతర్ రాష్ట్ర నదులపై అక్రమ కట్టడాల గురించి ప్రస్తావిస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాకి అదనంగా నీటి వసతి వస్తుందో, రాదో తెలీదు కానీ, ఒరిస్సా రాష్ట్రంలో ఒరిస్సా ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులు కట్టడం వల్ల కొన్ని రోజులకు శ్రీకాకుళం జిల్లా ఎడారిగా మారే పరిస్థితి వస్తోంది. వంశధార, బహుదా నదులు ఇక్కడ ప్రధానమైనవి. వంశధార నదిపై ఒరిస్సా ప్రభుత్వం ఋషికుల్య, ముని గ్రామాలవద్ద ఆనకట్టలు కట్టి నీరు మళ్లిస్తున్నారు. దీని వల్ల శ్రీకాకుళం జిల్లాలో వంశధార మొదటి దశ క్రింద అందాల్సిన రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన నీరు ఒక్క చుక్క కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయాన్నే పత్రికలు, మేమూ ఘోషిస్తున్నాయి. మేము ఢిల్లీలోకూడా అందర్ని కలిశాము.కానీ దీని విషయంలో ప్రభుత్వ స్పందన కనిపించడం లేదు. కొత్తగా ఏదో రిజర్వాయర్ కడుతున్నామని ప్రభుత్వం చెపుతోంది. అది వస్తే సంతోషం. కానీ, వంశధార మొదటి దశకు నష్టం కలిగే పరిస్థితులు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో బహుదా నదికి సంబంధించిన విషయం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ఒక పెద్ద న్యూస్ ఐటమ్ కూడా వచ్చింది. బహుదా నదిపైన ఒరిస్సా రాష్ట్రంలో బగిలేటి డ్యామ్ కడుతున్నారు. ఆ డ్యామ్ కూడా గతంలో ఒరిస్సా ప్రభుత్వం మూడు మీటర్ల ఎత్తు పెంచడానికి 9వేల కోట్ల రూపాయలు కేటాయించారు. పనులు శరవేగంతో జరుగుతున్నాయి. ఆ డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రైతాంగానికి 8వేల ఎకరాలకు ఒక్క చుక్క నీరు కుడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఎందుకు అలా చోద్యం చూస్తూ ఊరుకొని ఉందోఅర్థం కావడం లేదు. నిబంధనలకు అనుగుణంగా కాకుండా అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్న మహారాష్ట్రలోని బాబ్లీ, కర్నాటక మరియు ఒరిస్సా వంటి మన ఎగువన ఉన్న రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తులో నష్టం జరుగుతుంది. శ్రీకాకుళం జిల్లాలో వంశధారపై కట్టిన అక్రమ కట్టడాలను వెంటనే చర్యలు తీసుకొని నిలుపు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశంలో ఉన్న ఆందోళనను ప్రభుత్వం ఇంతకు ముందే గుర్తించింది. తగిన చర్యలు తీసుకొంటున్నాము. వారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను.

శ్రీమతి పి. అరుణ :- అధ్యక్షా, మీరు ఇచ్చిన ఆదేశాల ప్రకారం జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశానికి సంబంధించిన సమాధానం ప్రభుత్వం నుండి మూడు రోజుల్లో సభ్యులకు అందాల్సి ఉన్నా అది అందడం లేదు.

MR.SPEAKER: Already necessary directions have been given to the Government to send the replies to the points being raised by the Members during the Zero Hour within three days. However, once again I will review the position with the Minister for Legislative Affairs.

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ) :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది హాకర్స్ ఫుట్ పాత్స్ పైన, తోపుడు బండ్లపైన ఇడ్లీ, వడ, మిర్చి వంటి తినుబండారాలను తయారు చేసి తక్కువ ధరకు అన్ని పట్టణాల్లోనూ అమ్ముకొని బ్రతుకుతున్నారు. గతంలో వీరికి పది నుండి 20 లీటర్ల చొప్పున కిరోసిన్ సివిల్ సప్లైస్ శాఖ ద్వారా సప్లై కాబడేది. ఈ మధ్య కాలంలో వీరికి అసలు కిరోసిన్ ఇవ్వడం లేదు. దీనిపై ఆధారపడి బ్రతుకుతున్న ఈ హాకర్స్‌కి పని లేకుండా పస్తులు ఉంటున్నారు.

కొన్ని సందర్భాలో వీరు గ్యాస్ వాడుకొని చేస్తున్నా, గ్యాస్ ఎక్కడి నుండి వచ్చిందని వీరిపైన కేసులు పెడుతున్నారు. జిల్లా కలక్టర్స్‌కి, సివిల్ సప్లైస్ అధికారులకు వీరి పరిస్థితిని విన్న వించాం. ఈ విషయంలో, సివిల్ సప్లైస్ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని, వీరికి 20 లీటర్ల కిరోసిన్‌ని సబ్సిడీపై ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను. వీరు ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసుకోడానికి కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. తగు చర్య నిమిత్తం సంబంధిత విషయాన్ని మంత్రిగార్కి తెలియజేస్తాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :- అధ్యక్షా, ఇది లేబర్ మినిస్టర్‌గార్కి సంబంధించిన విషయం. జీడిమెట్లలో ఉత్తమ్ బిస్కెట్ కంపెనీ ఉంది. అందులో 120 మంది పర్మనెంట్ ఉద్యోగులు, 160 మంది కాంట్రాక్ట్ లేబర్ పనిచేస్తున్నారు. 25 సంవత్సరాల నుండి బ్రిటానియాకు సప్లై చేస్తూ పనిచేస్తున్నారు. ఈ మధ్య కాలంలో అహమ్మద్ అలీ ఖాన్ అనే ఆయన ఈ కంపెనీని కొన్నారు. 15 నెలల నుండి అగ్రిమెంట్ చేసుకొని ఇప్పుడు కంపెనీ రన్ చేయనని అంటున్నాడు. నేను ఆ కంపెనీ యునియన్‌కి ప్రెసిడెంట్‌గా ఉన్నాను. 360 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. నేను ఎమ్.ఎల్.ఏ.ని యూనియన్ నాయకుడుగా ఉన్నా అక్కడ దిక్కు లేకుండా పోయింది. ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వం. కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. లేబర్ కమీషనర్‌తో చెప్పాము. 7 నెలల నుండి కమీషనర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాను. అసలు ప్రభుత్వం ఉందా, లేదా. ఎందుకు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో మంత్రిగారు ఏమి చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని ఆ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

SRI G. VINOD: Mr. Speaker, Sir, the Hon'ble Member has very heavily excited. As he has pointed out, it is a very serious problem. The Government has done several examination of the issue with the management of the company. During the course of the examination, it was noticed that they are facing severe financial problem. It was a sick unit and the new management is trying its best to accommodate the employees in the work.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- సింగరేణి కాలరీస్‌కి సంబంధించిన విషయం. ఈ కార్మికులు తమ గోడుని చెప్పుకోడానికి ఛలో అసెంబ్లీ అంటూ వస్తున్నారు. కార్మికుల సమిష్టి కృషి వల్ల ఈ సంస్థ లాభాల బాటలో నడుస్తోంది. 86 వేల మంది కార్మికులు 36వేల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. కోల్ ఇండియా వారు వాయిదాలు ఇచ్చినా మన ముఖ్యమంత్రి గారు జోక్యంతో ఒకసారి ఏరియర్స్ ఇచ్చారు. 7వ పేజ్‌బోర్డుకి సంబంధించిన ఏరియర్స్ ఒకేసారి ఏప్రియల్ నెలలో ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే సింగరేణికి రావాల్సిన 7మైన్స్ క్యాప్టివ్ క్రింద ప్రైవేటు వారికి ఇస్తున్నారు.కాంట్రాక్ట్ లేబర్‌ని డ్యూటీలో పెడుతున్నారు. ఇది మైన్స్ యాక్ట్‌కి విరుద్ధం. దీని విషయంలో 2005వ సంవత్సరంలో సమ్మె జరిగింది. ఆ సమ్మెకు అన్ని పార్టీలు మద్దతునిచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి గారు మద్దతునిచ్చారు. ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి తప్పకుండా జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను.
ఉ.11.30

సింగరేణికి సంబంధించి ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, అమెరికా, ఇంగ్లాండ్ దేశాలకు మైన్స్ ఇవ్వడానికి అనుమతించడం అన్యాయం . ఈ విధంగా చేయడం మూలంగా మన సంపదను ఇతర దేశాలకు ధారాదత్తం చేయడమే అవుతుంది. మనది స్వావలంబన కలిగిన దేశం . ఈ విధంగా చేయడం దానికి విరుద్ధం అవుతుంది. కాబట్టి దానిని నిలిపి వేయాలి. మస్తర్ చట్టం అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెచ్చారు. అప్పుడు 56 రోజులు సమ్మె జరపడం జరిగింది. తర్వాత ఆ సమ్మె ఆపి

వేయడం జరిగింది. ఎన్‌టిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిఎల్‌పి వారు ఈ చట్టాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేయగా ఎన్‌టిఆర్ గారు కార్మికుల కోరిక మేరకు దానిని ఆపి వేయడం జరిగింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం సింగరేణి కంపెనీలో దీనిని అమలు చేస్తామంటున్నారు. కాబట్టి దానిని తక్షణం ఆపివేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI G. VINOD : Matter noted Sir. We will give reply.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఇది గీత కార్మికులకు సంబంధించిన విషయమని తమకు కూడా తెలుసు. కార్పొరేషన్స్‌లో, మునిసిపాలిటీలలో, పట్టణాలలో 50 కి.మీ. దూరంలో చెట్లు ఉన్నట్లైతే కల్లు దుకాణాలు ఉండాలని చెప్పి ప్రభుత్వం నిర్దేశించింది. గీత కార్మికుల పొట్టకొడుతూ 767 జివోను ఆ రోజు ప్రభుత్వం చేయడం జరిగింది. కార్మికులు కోర్టుకు పోగా, దానిని రద్దు చేస్తూ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం గీత కార్మికులపై ఉన్నటువంటి కక్ష సాధింపు చర్యలు వెంటనే ఆపి వేయాలి. ఈ మున్సిపాలిటీలు, కార్పొరేషన్స్ వద్ద, పట్టణాలలో 50 కి.మీ. పరిధిలో కల్లు దుకాణాలు ఉండకూడదనే నిబంధనలను సడలించి, ఆ దుకాణాలు తిరిగి తెరిపించాలి. ఆ విధంగా గీతకార్మికులకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI G. VINOD : Subject matter noted Sir. We will give answer.

جناب سید احمد پاشاہ قادری ۔ (SRI SYED AHMED PASHA QUADRI) 8 ر مارچ کو مکہ مسجد کے تعلق سے ایم۔آئی۔ایم۔ کا ایک سوال تھا۔ اس دن ہماری پارٹی ایم۔آئی۔ایم۔ وقفہ سوالات کی حد تک واک آؤٹ کی تھی ۔ اسی مسئلہ کو میں آپ کے ذریعہ پیش کرنا چاہتا ہوں کہ مکہ مسجد اور شاہی مسجد کو دیکھنے کیلئے ایک اسسٹنٹ کمشنر کا پوسٹ تھا جو آٹھ سال سے خالی ہے اور مکہ مسجد میں ایک سپرنٹنڈنٹ کا پوسٹ بھی تقریباً آٹھ سال سے خالی ہے ۔ فوری ان مخلوعہ جائیدادوں کو پر کریں ۔ مکہ مسجد میں ایک غسل خانہ ہے جو نہایت ہی خستہ حالت میں اس کی فوری مرمت کرتے ہوئے اُس کو دوبارہ کھول دیا جائے۔ مکہ مسجد میں مزید حوض بنانے کیلئے میں نے منسٹر صاحب سے کہا تھا انہوں نے ایک زائد حوض تعمیر کرنے کی منظوری دے دی ہے ۔ مکہ مسجد کے ملازمین بہت ہی غریب ہیں اور ایک طویل عرصہ سے اپنی خدمات انجام دے رہے ہیں ۔ اُن ملازمین کی تنخواہوں میں اضافہ کرنا چاہیئے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کے اُن ملازمین کو بھی گورنمنٹ اسکیل دیں۔ کل پولیس کمشنر اور اسپیشل آفیسر وقف بورڈ مکہ مسجد کا دورہ کئے اور مکہ مسجد کے اطراف لوہے کی جالی لگانے کیلئے اسپیشل آفیسر وقف بورڈ کو کمشنر پولیس کی جانب سے کہا گیا ہے اور ملازمین مکہ مسجد کو یونیفارم بنانے کیلئے بھی کہا گیا ۔ اس پر اسپیشل آفیسر وقف بورڈ نے ملازمین کو یونیفارم بنانے اور لوہے کی جالی لگانے کا اعلان کیا ۔ کمشنر پولیس کو چاہیئے کہ محکمہ اقلیتی بہبود کے عہدیداروں کے ساتھ دورہ کریں کیونکہ مکہ مسجد اور شاہی مسجد محکمہ اقلیتی بہبود کے تحت آتے ہیں ۔ اسپیشل آفیسر وقف بورڈ نے جو اعلان کیا ہے وہ سراسر غلط ہے کیونکہ وقف بورڈ کا پیسہ وہاں پر نہیں خرچ کرسکتے ۔ ۸ر مارچ کو ایم۔آئی۔ایم۔ کا سوال تھا اس وقت ہم واک آؤٹ کئے ہوئے تھے اور کل قاضیوں کا مسئلہ تھا جس پر میں نے سوالات کئے تھے۔ لیکن بعض اخبارات کی جانب سے ایوان کی غلط رپورٹنگ کرتے ہوئے ہماری پارٹی مجلس اتحادالمسلمین کو بدنام کرنے کی کوشش کی جارہی ہے ۔ میں اس تعلق سے میں ایک نوٹ اسپیکر صاحب آپ کو دونگا تاکہ آپ ان لوگوں کے خلاف کاروائی کریں ۔

جناب محمد فرید الدین ۔ معزز رکن اسمبلی نے جو مسائل پیش کئے اس کو نوٹ کرلیا ہوں اس پر کاروائی کروں گا ۔

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : స్పీకర్ సార్, విషయం ఇరిగేషన్‌కు సంబంధించింది. మినిష్టరు గారు దానిపై దృష్టి సారించాలి. గతంలో మెదక్ జిల్లా నుండి ఇందిరమ్మ గారు ప్రాతినిధ్యం వహించారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన జిల్లా మెదక్ జిల్లా. మా జిల్లాలో వ్యవసాయం అంతా బోర్ వెల్స్, బావులపైన ఆధారపడి ఉంది. రాష్ట్రం మొత్తంపై 59 ప్రాజెక్టులు తీసుకున్న ఈ ప్రభుత్వ 26 ప్రాజెక్టులు మా తెలంగాణాలో కట్టడం ప్రత్యేకంగా హర్షణీయం అయిన విషయం . అయినప్పటికీ, మా మెదక్ జిల్లాలో ఒకే ఒక నది ఉంది. అది మంజీరా నది. మా జిల్లాకు ఎప్పటిలోగా పూర్తి త్రాగు నీరు ఏర్పాటు చేస్తారో తెలుపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. మెదక్ జిల్లాకు సంబంధించి ఇరిగేషన్ విషయంలో ముఖ్యమంత్రి గారు గతంలో రూ. 300 కోట్లు వ్యయపరుస్తామని హామీ ఇచ్చారు. వారిచ్చిన హామీని ఇరిగేషన్ మంత్రి గారు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలుప వలిసిందిగా తమ ద్వారా వారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా , ఇప్పటికే ఈ అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను.

శ్రీ పి. వీరయ్య (ములుగు) : అధ్యక్షా, రాష్ట్రంలో ఏజెనీ ప్రాంతాలలో భాగం అయిన మా నా ములుగు నియోజక వర్గంలో ప్రజలకు వైద్యం అందించేందుకు గాను హాస్పటల్స్‌లో డాక్టర్సు లేరు. అలాగే ఎ.ఎన్.ఎమ్స్ , అసిస్టెంట్స్ , ఫార్మాసిస్ట్స్ లేరు. ఆ పోస్టులు అన్నీ ఖాళీగా ఉన్నాయి. మాది ఏజెన్సీ ప్రాంతం . అందుచేత ఆ ప్రాంతంలో వైద్యం నిమిత్తం నియోజక వర్గం హెడ్ క్వార్టర్సుకు, మండల హెడ్ క్వార్టర్సుకు ప్రజలు రావలసి ఉంటోంది. అక్కడికి వచ్చినప్పటికీ డాక్టర్సు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఎక్కడెక్కడ అయితే సిబ్బంది లేరో ఆయా ప్రాంతాలలో వారిని నియామకాలు చేసి, ఆ ప్రాంత ప్రజలకు వైద్యం జరిగే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే 50 పడకల హాస్పటల్స్ మా ప్రాంతంలో ఉన్నాయి. అయినప్పటికీ అక్కడ కూడా సరైన విధంగా స్టాఫ్ లేకపోవడంతో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారు. దయచేసి వైద్య ఆరోగ్య శాఖా మంత్రి గారు స్పందించి తగు చర్యలు వెంటనే తీసుకోవాలని , ఆ ప్రజలపై సింపతీ చూపాలని, ట్రైబల్ ఏరియా ప్రజలపై కనికరం చూపి వారికి న్యాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు చెప్పినట్లు ప్రత్యేక శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. వారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎమ్. మహీధర రెడ్డి (కందుకూరు): అధ్యక్షా, తమరి ద్వారా రెవిన్యూ మంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వస్తున్నాను. సభ్యులు చిన్నా రెడ్డి గారు చెప్పినట్లు ప్రకాశం జిల్లాలో షార్టేజ్ ఆఫ్ రెయిన్ ఫాల్ మాత్రమే కాదు. షార్ట్ ఫాల్ ఆఫ్ రెవిన్యూ రికార్డులు కూడా. ఇప్పుడు నేను ఈ విషయం ఇక్కడ చెబుతూండగా మా సమస్యను వినడంలో రెవిన్యూ మినిస్టర్ షార్టేజ్ అయినట్లుగా అనిపిస్తున్నది. చివరకు మా సమస్యలను వినడంలో కూడా మినిష్టర్ గారు షార్టేజ్ అయ్యారు.

సుమారు 80 వేల సర్వే నెంబర్సుకు సంబంధించిన రికార్డులు ఈ రోజు మా ప్రకాశం జిల్లాలో లభించడం లేదు. గత నాలుగు సంవత్సరాల నుంచి రికార్డులు లేకుండా జిల్లా అధికారులు ఏ విధంగా ప్రభుత్వం నడుపుతున్నారో, ఏ విధంగా అభివృద్ధిని చేస్తున్నారో తెలియదు. మిస్సింగ్ ఆఫ్ రికార్డుల మూలంగా ఈ విషయం అందరికీ తెలుస్తున్నది.

కందుకూరు నియోజక వర్గంలో 18 గ్రామాలలో రెవిన్యూ రికార్డులు లేవు. అన్ని రికార్డులు మిస్ అయ్యాయి. ఈ రోజు వరకు ఈ విషయమై అనేక పర్యాయాలు జిల్లాలో, సమావేశాలలో చెప్పినప్పటికీ , మంత్రి గారి దృష్టికి విషయాన్ని తెలిపినప్పటికీ అది మెటీరియలైజ్ మాత్రం కాలేదు. రెవిన్యూ రికార్డులు లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని కొంత మంది అధికారులు ఒకే సర్వే

సెంబరు పేరిట ముగ్గురు లేక నలుగురికి పట్టాలు ఇచ్చి, పాస్ బుక్స్ ఇస్తున్నారు. దాని మూలంగా ఆ లబ్ధిదారులు నలుగురూ కూడా , 4 బ్యాంక్స్‌లో వారి పేరిట రుణాలను పొందుతున్నారు. మేము ఈ విషయాన్ని లోకాయుక్త దృష్టికి తీసుకుపోయాము. అయినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. నిజానికి 100 కేసులు ఇలాంటివి ఉన్నప్పటికీ, నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఇప్పటికి ఒక్క కేసు మాత్రమే పరిష్కారానికి నోచుకుంది. మిగిలిన 99 కేసులు పెండింగులో ఉన్నాయి. ఈ సందర్భంలో అప్పటి జిల్లా కలెక్టరు కృష్ణ బాబు గారు ఐదుగురు రెవిన్యూ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఆ ఉద్యోగులు చేసిన అవకతవకల మూలంగా కందుకూరు నియోజక వర్గంలో సుమారు రూ. 16 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులు, భూములు , ఇళ్ల స్థలాలు ధనవంతులకు, భాగ్యవంతులకు కట్టబెట్టడం జరిగింది. ఇప్పటికీ ఆయా ఆస్తులను తిరిగి ప్రభుత్వం వారు వెనుకకు తీసుకోలేదు. సస్పెండ్ అయిన ఉద్యోగస్తులు మాత్రం reinstate చేయబడ్డారు. అది కూడా ప్రముఖమైన పోస్టులలో. జిల్లా రెవిన్యూ అధికారులు ఆ విధంగా తిరిగి నియమింపబడ్డారంటే వారికి ఏ మేరకు అండదండలు లభిస్తున్నాయో ఒకసారి మనం ఆలోచించవలసి ఉందని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. రెవిన్యూ మంత్రి గారికి తెలియజేస్తాను.

MR. SPEAKER : Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.49 a.m.)

(The House met at 12.06 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## అనధికార తీర్మానము

MR. SPEAKER: Now, Non-Official Resolutions. అన్ని మూవ్ అయ్యాయి Members are particular about Non-Official Resolutions. పదే పదే చెప్పాను కాబట్టి ఈ రోజు 10 నిముషాలు అయినా దాని పైన మాట్లాడుతామన్నారు. On the first Non-Official Resolution which is moved by Sri Chada Venkata Reddy garu we can have discussion. We are on the Non-Official Resolution. One of the Ministers can make a note till the concerned Minister comes. Chada Venkata Reddy garu.

శ్రీ చాడా వెంకటరెడ్డి:అధ్యక్షా, మన రాష్ట్రంలో దాదాపు 60 లక్షల ఎకరాలు భూములు ఉన్నాయి అనేటటువంటిది వివిధ లెక్కలు అనుసరించి దృష్టికి వస్తున్నాయి. అందులో ప్రభుత్వ భూములు ఉన్నాయి, మిగులు భూములు ఉన్నాయి,దేవాలయ భూములు ఉన్నాయి, అడవి బంజరు భూములు ఉన్నాయి, ఇలాంటివి అనేక భూములు ఉన్నాయి. అయితే భూసంస్కరణల చట్టం 1973లో వచ్చింది. ఆ నాడు శ్రీమతి ఇందిరాగాందీ స్ఫూర్తితో పి.వి. నరసింహరావుగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ చట్టం వచ్చింది. దాని వెనుకాల వ్యవసాయ కార్మికులు అనేకమంది ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన మీదట ఆ చట్టం వచ్చింది. అయితే చట్టంలో ఉన్న కొన్ని లొసుగులు ఉపయోగించుకొని భూస్వాములు తెల్లకాగితాలు సృష్టించి దస్తావేజులు సృ ష్టించి వక్రమార్గాన, దొంగ పద్దతుల్లో , దొంగ త్రోవన, వాళ్ల భూములను భూసంస్కరణల చట్టంలో స్వాధీనంలోకి రాకుండా చేయడానికి అనేక ప్రయత్నాలు చేశారు. వాళ్లు వివిధ కోర్టులకు వెళ్లినా హైకోర్టు తెల్లకాగితాల మీద రాసుకున్న దస్తావేజులు చెల్లుతాయని తీర్పు ఇచ్చింది. అయితే ఆ తరువాత వ్యవసాయ కార్మికుల సంఘానికి సంబంధించి కొంతమంది వ్యవసాయ కార్మికులు సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం మన దేశానికి, అట్లాంటి న్యాయస్థానం 1992లో తెల్లకాగితం మీద రాసుకున్న దస్తావేజులు చెల్లనేరవు అనేటటువంటి తీర్పు ఇచ్చింది. మన రాష్ట్రంలో సుప్రీం కోర్టు తీర్పు వెల్తుర్లో భూసంస్కరణల చట్టానికి సవరణలు తీసుకురావలసిన అవసరం వున్నది. సవరణలు తీసుకురావలసిన పురస్కరించుకొని 1992 సంవత్సరం నుండి ఈ నాటి వరకు అనేక పద్దతుల్లో ఉద్యమాల రూపంలో, విజ్ఞప్తుల రూపంలో ,మెమొరాండాల రూపంలో, అనేక పద్దతుల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాము. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో కూడా ధర్నాలు, పికిటింగ్‌లు, ఉద్యమాలు నిర్వహించాము. ఆ నాడు ప్రభుత్వం భూముల పంపిణీ గురించి పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని చెపుతూవున్నది. ఇందిరమ్మ స్ఫూర్తితో ఈ రాష్ట్రంలో పరిపాలనసాగిస్తామని చెబుతూవున్నది. అయితే మొదటి విడత, రెండవ విడత భూములు పంచినారు. దాదాపు 3 లక్షల 25 వేల ఎకరాలు పంచినామని చెబుతున్నారు.
మ.12.10

ఆల్‌రెడీ భూములు ఆక్రమణలో ఉంటే వారికి పట్టాలు ఇవ్వటం ప్రధానం కాదు. ఇంకా మూడవ విడతలో భూములు పంచుతామని అంటున్నారు. దానిని స్వాగతిస్తున్నాము. ఈనాడు ప్రధానంగా భూముల స్వరూపాలు మారాయి. ఆనాడు మెట్ట ఉంటే ఈనాడు మాగాణి అయినది. వర్గీకరణలో మార్పు వచ్చింది. అనేక మార్పులు వచ్చిన ఈ సందర్భంలో ఈ భూసంస్కరణల చట్టానికి మార్పులు తీసుకురావలసిన అవసరం ఉన్నది. అనేక సందర్భాలలో అనేక పద్ధతుల్లో మార్పులు తీసుకువచ్చిన విషయం మీకు తెలుసు. లెక్కలు తీసుకుంటే మన రాష్ట్రంలో కోటిమంది నిరుద్యోగులు, భూమిలేని నిరుపేదలు ఉన్నారు. 60 లక్షల ఎకరాలు పంపిణీ చేయగలిగే పరిస్థితి వస్తే నిరుద్యోగ సమస్య కూడా పరిష్కరించటానికి అవకాశం ఉన్నది. తీవ్రవాద సమస్యను సామాజిక, ఆర్థిక సమస్యగా పరిగణించిన ప్రభుత్వం భూమలను పంపిణీచేసినట్లయితే ఆ సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుంది. ఈనాడు నాన్-అఫిషియల్ రిజల్యూషన్ మూవ్‌చేయటానికి ప్రధాన ఉద్దేశ్యం ఏమంటే సుప్రీంకోర్ట్

తీర్పు ఇచ్చింది కాబట్టి ఆ ప్రకారం చేసి ఈ ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకోవాలి. ఇందిరమ్మ రాజ్యం అని నినాదాలు ఇస్తున్న ఈ ప్రభుత్వం తప్పనిసరిగా భూసంస్కరణల చట్టానికి సవరణలు తీసుకురావటం ద్వారా భూమిలేని నిరుపేదలకు, నిరాశ్రయులైనవారికి, ఏ ఆధారం లేనివారికి, కూలీనాలీ చేసుకుని బ్రతికేవారికి కాస్తో కూస్తో భూమి వారికి ఇవ్వటంద్వారా కొంత వెసులుబాటు కల్పించటానికి, తమకు ఈ దేశంలో బ్రతకటానికి కొంత చోటు ఉందని వారు చెప్పుకోవటానికి తద్వారా ఆ భూమిపై కొంత ఆదాయంవస్తే వారు బ్రతకటానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ రకమైన పద్ధతుల్లో చేయాలి. మేము ముఖ్యమంత్రిగారికి ఒక మెమొరాండం సమర్పించాము. అనేక సందర్భాలలో రెవెన్యూ మంత్రిగారిని ప్రత్యేకంగా ఆహ్వానించి వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో, రైతుసంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో వారికి విజ్ఞాపనలు కూడా ఇచ్చాము. అదేవిధంగా దేవాదాయశాఖకు సంబంధించిన విషయం కూడా అనేక సందర్భాలలో చెప్పాము. కొన్ని వేల ఎకరాల భూములు కాసు చేసుకుంటున్నారు. కొన్ని భూములు బీడుగా ఉంటున్నాయి. అటువంటి భూములన్నింటినీ సాగులోకి తీసుకురావటంద్వారా కొంతమంది నిరుద్యోగ యువతీయువతులకు ఉపాధికి అవకాశం కల్పించండని తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. భూ గరిష్ట పరిమితి చట్టం ఎప్పుడో చేయబడింది. 1973లో చేయబడింది. ఆ తరువాత అనేక మార్పులు వచ్చాయి. మనం ఇప్పుడు చూస్తున్నాము. ఈనాడు ప్రభుత్వం అనేక ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు తీసుకువస్తుంది కాబట్టి మెట్ట భూములన్నీ మాగాణి భూములుగా మారుతున్నాయి కాబట్టి మరొక్కసారి లోతైన అధ్యయనం చేయటానికి, మరొక్కసారి భూ సమస్యలపైన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో లోతైన అధ్యయనం చేయవలసిన అవసరం ఉన్నది. పెద్దలు కోనేరు రంగారావుగారి అధ్యక్షతన ఒక కమిటి ఏర్పాటుచేశారు. భూమి పంపిణీ విషయమై కమిటి ఏర్పాటుచేశారు. ఆ కమిటి ఒక్కసారి కూడా సమావేశమైనట్లు మాకు సమాచారం లేదు. వారు కూడా పూర్తిగా స్టడీచేయాలి. మేము కూడా రిజల్యూషన్ మూవ్‌చేశాము. కాబట్టి దీనిమీద ప్రభుత్వం ముందుకురావాలి. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి, అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది కాబట్టి నిర్యుద్యోగ సమస్యను పరిష్కరించటానికి వీలున్న ఈ భూమి సమస్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారం అనేది వేలాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య కాబట్టి ఈ సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వం ముందురావాలని తమరిద్వారా కోరుతున్నాను. అందువల్ల ఈ భూ సమస్య పరిష్కారానికి రెవెన్యూ మంత్రిగారు కృషిచేయాలి. వారికి ఈ సమస్యపైన పూర్తి అవగాహన ఉన్నది.

ఈ రిజల్యూషన్‌ను ఆమోదించటంద్వారా ప్రభుత్వం ఒక క్రొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలు తీసుకువచ్చి శాసనసభ నూతన అధ్యాయం సృష్టించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల భూమి పంపిణీచేయటానికి ప్రభుత్వం ఒక అడుగు ముందుకువేస్తోంది. పేదప్రజల పక్షం వహిస్తూ ఇందిరమ్మ పేరున ఈ ప్రభుత్వం నడుస్తోంది కాబట్టి, ప్రభుత్వం ఒక అడుగు ముందుకు నడుస్తోందని చెప్పుకోవటానికి అవకాశం ఉంది కాబట్టి పదేపదే విజ్ఞప్తి చేస్తూ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరిద్వారా నేను తెలియచేసేదేమంటే ఇంతకుముందు ప్రతిపాదించిన తీర్మానానికి సంబంధించి ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాను. ప్రతిపాదించబడిన మరొక తీర్మానం జయతీఘోష్ కమిటి రికమండేషన్స్‌పైన ఉన్నది. దురదృష్టకరమైన విషయం ఏమంటే వ్యవసాయశాఖ మంత్రిగారి సూక్ష్మ సేద్యం సూక్ష్మంగానే ఉన్నది, మైక్రోస్కోపిక్‌గా ఉన్నది. మైక్రోస్కోప్ క్రింద చూస్తేనే కనపడుతుందట. వారిప్పుడు సభలో లేరు. రేట్లన్నీ ఇంటర్‌నెట్‌లో చూడాలట. ఇంటర్నెట్‌లో చూస్తేనే కనపడుతుందట. రైతురాజ్యం, రైతురాజ్యం అని చెప్పిన మా వ్యవసాయమంత్రిగారు ఇప్పుడు మొత్తం ఇంటర్‌నెట్ అంటున్నారు. ఇప్పుడు వారు సభలోనే లేరు. మాకు ప్రతి శుక్రవారం నాన్‌అఫిషియల్ బిజినెస్ వస్తుంది సర్. దురదృష్టమేమంటే ఇప్పటిదాకా నాన్‌అఫిషియల్ బిజినెస్ రాలేదు. ఇప్పుడు వస్తే ఆ మంత్రిగారు సభలో లేరు.

MR. SPEAKER: This Resolution pertains to the Revenue Minister.

శ్రీ నోముల నర్సింహయ్య: కనీసం వ్యవసాయమంత్రి అయినా సభలో ఉండాలి కదా?

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారూ, ఇది నాన్‌అఫిషియల్ రిజల్యూషన్. This is moved by Venkata Reddygaru. 10 నిమిషాలు మాట్లాడతామంటే సరే అన్నాను. This Non-Official Resolution pertains to the surplus land distribution, which is dealt by Revenue Minister. వారు ఇప్పుడు ఇక్కడ ఉన్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: సెకండ్ నాన్‌అఫిషియల్ రిజల్యూషన్ జయతి ఘోష్ కమిషన్‌గురించి.

MR. SPEAKER: I am talking about the First Non-offical Resolution. ఫస్ట్ రిజల్యూషన్ పూర్తికాకుండా how can you jump to Second Non-official Resolution? మీరు మాట్లాడదలచుకుంటే మొదటి దానిపై మాట్లాడండి.

శ్రీ నోములు నర్సింహయ్య: అలాగే సర్. రెండు విడతలుగా లక్షల భూములు పంచామని, వారికి పాస్‌బుక్స్ ఇచ్చామని చెబుతున్నారు. మా సి.పి.ఐ.(ఎం) పార్టీ, సి.పి.ఐ. పార్టీలవారము కలిసివెళ్లి ముఖ్యమంత్రిగారికి కేటగారికల్‌గా ఏయే భూములు ఎక్కడ ఉన్నాయో వివరాలతోసహా ఇచ్చాము. ఎవరో ఒకరు దాచిపెట్టటానికి ప్రయత్నం చేస్తారు కాబట్టే అట్లాకాకుండా ఉండటానికై ఆ వివరాలన్నీ ఇచ్చాము. ఈరోజు దానిపై ఎటువంటి కనీస చర్యలు గైకొనలేదు. గతంలో రక్షించినట్లుగానే ఇప్పుడు కూడా ఈ భూములను, భూస్వాములను రక్షిస్తారా? పేదలకు భూములు ఇవ్వటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా, లేదా?

ఒక్క సెంటు కూడా భూమిలేని వారు సుమారు కోటిమంది నిరుపేదలు ఉన్నారు. ఇప్పుడు రెవెన్యూ మంత్రిగారికి ఒక మెమొరాండం ఇచ్చాము. ఈ 60 లక్షల ఎకరాలు పంచితే వారికి కనీసం అర్ధ ఎకరం అయినా వస్తుంది. భూమి రావటంవలన వ్యవసాయ స్థూల ఉత్పత్తి పెరుగుతుంది. దానిని చేయకపోయినట్లయితే స్థూల ఉత్పత్తి పెరగదు. స్థూల ఉత్పత్తి పెరగటానికే ఇచ్చాము. వారేమంటున్నారంటే అభివృద్ధి అని అంటున్నారు. పేదవాడికి పెరిగితేనే అభివృద్ధి వస్తుంది. పేదవాడి కొనుగోలుశక్తి పెరిగితేనే అభివృద్ధి అవుతుంది. భూమిని భూమి తీరుగానే ఉంచి ఏరకమైన చర్యలు తీసుకోకుండా ఇందిరమ్మ రాజ్యంవైపు పోతున్నామనటం న్యాయం కాదు. మీ మాటలకు, చేతలకు పొంతన ఉండటంలేదు. మాటలకు, చేతలకు పొంతన లేకపోవడం అంటే నోటితో పొగిడి నొసటితో వెక్కిరించటం లాంటిదే. భూగరిష్ట పరిమితికి సంబంధించిన అంశం ఉన్నది. కేవలం కాగితాల మీదే ఉన్నాయి. కృష్ణాజిల్లా మైలవరం కాన్‌స్టిట్యుయెన్సీకి వెళ్లాము. ఇందిరమ్మ కాలంలో భూములు ఇస్తే దురదృష్టవశాత్తు ఈరోజువరకు ఆ భూములు వారికి అప్పచెప్పలేదు. తమరిద్వారా ఒక క్వశ్చన్ కూడా వేశాము. మీకు పేదలమీద ప్రేమ ఉంటే ఈ భూములకు సంబంధించి డివిజన్లవారీగా, జిల్లాలవారీగా వివరాలుతీసి పేదలకు భూములు ఇస్తున్నారా, లేదా అనేది తెలియచేయమని కోరుతున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నిరుపేదలు, భూమిలేనివారికి సంబంధించి అనేక రకాలైన ఆంక్షలు పెడుతున్నారు. సీలింగ్ భూములు ఇచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు. ఎన్ని సీలింగ్ భూమికి సంబంధించిన కేసులు ఏయే కోర్టులలో ఉన్నాయి, వాటిని ఏమి చేయబోతున్నారో రెవెన్యూ మంత్రిగారు చెప్పాలి. గతంలో పాలించినవారు, ఇప్పుడు ఇటువైపున కూర్చున్నవారు వ్యవసాయ వ్యతిరేకులు. ఇప్పుడు మీరు వ్యవసాయ సానుకూలురమని చెప్పుకుంటున్నారు. ఈరోజు గజం భూమి లక్షా నలభై వేలకు పోతోంది. ఆ భూములు మాకు వద్దు. ఈ భూములకు సంబంధించి మీరు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకోండి. ఈ పద్ధతిలలో భూములు ఇస్తామని చెప్పండి.
ม.12.20

అంటే మీరు ఎన్నికల ముందు ఏ మాటలు చెప్పారు, ఇప్పుడు ఏమి చేస్తున్నారు? మీరు అటువైపు పోతున్నారు. అందుకనే ఇప్పుడు భూగరిష్ట పరిమితికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ఈ తీర్మానం ద్వారా

తెలియజేయాల్సిన అవసరముంది. ఇదే కాకుండా మేము అడుగుతున్నదేమంటే దేవాలయ భూముల మాట గురించి ఏమేమో చెబుతున్నారు. దానిపై మీరు ఏమి చేయబోతున్నారు? అట్లాగే కుంట శిఖాలున్నాయి. పెద్దలు సేద్యం చేసుకుంటున్నారు. వాటిని పేదలకు ఇవ్వడానికి మీరు ఏమి చేయబోతున్నారు? ఇంకా చాలా రకాలైన భూములున్నాయి. వాటికి సంబంధించిన వివరాలు తియ్యండి. ఈ రోజు వ్యవసాయ కూలీలు అల్లాడుతున్నారు. వారికి సంబంధించి భూమి చూపించినా వారికి ఇవ్వడం లేదు. పేదలకు సంబంధించిన వందల ఎకరాలు ఇంకా పెద్దల స్వాధీనంలోనే వున్నాయి. వారి కబంధహస్తాల క్రిందనే ఇంకా వున్నాయి. అందుచేత ఈ రోజు వ్యవసాయ కూలీలు అల్లాడుతున్నారు. భూగరిష్ట పరిమితికి సంబంధించి అనేకరకాలుగా తూట్లు పడిన నిర్వాకం వల్లనే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా సరే ప్రభుత్వం ఈ తీర్మానాన్ని పురస్కరించుకొని మేం ఖచ్చితంగా ఈ లైన్లోకి వస్తామని, ఇది చేస్తామని చెబుతుందా, లేదూ మేం కూడా హైటెక్ విధానంలో సూక్ష్మ సేద్యం చేసుకోండి, మరొకరకంగా చేసుకోండి అనే పద్ధతిలో హైటెక్ బాటలో పోతారా చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.కె.రవిబాబు (ఎస్.కోట) ః అధ్యక్షా, ఇవ్వాళ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం, ముఖ్యంగా గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు రాష్ట్రంలో వున్నటువంటి పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలని ఎన్నోసంవత్సరాల నుండి, బహుశా 58 సంవత్సరాల నుండి అంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి కూడా రాష్ట్రంలో వున్నటువంటి పేద ప్రజానీకానికి, ఎవరైతే భూములు లేని నిరుపేద ప్రజానీకం వున్నారో, ఎక్కడైతే మిగిలిపోయి నిరుపయోగంగా భూములున్నాయో వాటిని పేదప్రజానీకానికి పంచి ఇవ్వాలనే సదుద్దేశంతోనే ఈ దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి కూడా చేయనటువంటి సాహసోపేతమైన నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకుంది. మీరు ఆలోచించండి అధ్యక్షా. ఒకే రోజు లక్ష ఎకరాలు పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా జరిగిందా? అది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారైనటువంటి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చేసిన విషయాన్ని నేను సగర్వంగా ఈ సభ ముందు చెప్పదలచుకున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షాధ్వానాలు)

అధ్యక్షా, దీనికి రిజల్యూషన్ కూడా అక్కరలేదు. పెద్దలు నర్సింహయ్య గారు చెప్పిన విధంగా రాష్ట్రంలో వున్న భూములను పేదలకు పంపిణీ చేయాలనే ఆలోచన ఎలా వారు చేస్తున్నారో దానికి మించి ఈ రాష్ట్రంలోని పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలని, ఈ రాష్ట్రంలో వున్నటువంటి మిగులు భూములను పేదలకు పంచి ఇవ్వాలనే ఆలోచనతోనే ముఖ్యంగా దళితులకు, గిరిజనులకు, బడుగు వర్గాలకు చెందిన ప్రజానీకానికి మొదటి ఫేజ్‌లోనే దాదాపు ఒక లక్షా అరవై వేల ఎకరాలు, రెండవ ఫేజ్‌లో లక్షా డెబ్బై వేల ఎకరాల చొప్పున ఈ రెండు ఫేజులలో కలిపి మొత్తం లక్షా ముప్పై వేల ఎకరాలు పంచి ఇచ్చిన ఘనత ఈ రాష్ట్రప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా పంచి ఇచ్చినమొత్తం భూములలో కూడా దాదాపు రెండు లక్షల 20 వేల ఎకరాలు కేవలం మహిళలకే పంచి ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

ఎప్పుడో పంచినటువంటి భూములుకూడా సాగులోకి రాక సాగులో లేక నిరర్థకంగా పడి ఉన్న పరిస్థితులలో ఆ భూములను ఇందిర క్రాంతి పథం ద్వారా మరియు ఇందిర ప్రభ ద్వారా దాదాపు 5 వందల కోట్ల రూపాయల నాబార్డు నిధులు తెచ్చి వాటి ద్వారా ఇవ్వాళ ఆ భూములను సాగులోకి తీసుకురావాలన్న మంచి ఆలోచనతో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కూడా హృదయపూర్వకంగా స్వాగతించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఇక్కడ ఒక విషయం నేను స్పష్టం చేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని పేద ప్రజలకు నిరుపయోగంగా ఉన్న భూమిని పేదప్రజానీకానికి పంచి వాటిని సాగులోకి తీసుకురావాలని చేస్తున్న ఈ ప్రభుత్వ ప్రయత్నానికి ఎలాంటి రిజల్యూషన్ కూడా అక్కర లేదని తెలియజేస్తూ ఈ ప్రభుత్వం చిత్తశుద్ధికి కట్టుబడి రాష్ట్రంలోని దళిత ప్రజలకు, గిరిజన ప్రజలకు భూ పంపిణీ చేస్తున్న కార్యక్రమాలను స్వాగతించి ఇంకా ఏమైనా మంచి సలహాలు ఇచ్చినట్లయితే వాటిని కూడా ప్రభుత్వం స్వీకరించి ఆ కార్యక్రమాన్ని ఇంకా బాగా అమలు

చేయడానికి సిద్ధంగా ఉంది. ఎందుకంటే, రాబోయే కాలంలో కూడా అంటే రేపు మే నెలలో లక్ష ఎకరాలకు పైగా భూమిని పంపిణీ చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి దీనిని కూడా మనందరం స్వాగతించవలసిందిగా ఈ సందర్భంగా నేను కోరుకుంటున్నాను.

డా.కె.నగేష్: అధ్యక్షా, భూగరిష్ట పరిమితిని నిర్దేశించడం కోసం ఈ తీర్మానం తేవడం చాలా హర్షించదగ్గ విషయం. ఎందుకంటే, మన వ్యవస్థలో సామాన్యులకు నాది అని చెప్పుకునే విషయాలలో ఒకటైన భూమి అన్నది నూటికి తొంభై శాతం మందికి లేదు. ఉండడానికే ఇల్లు లేని వారు కూడా ఇంకా చాలా మంది ఉన్నారు. అటువంటప్పుడు వ్యవసాయానికి భూమి ఎక్కడుంటుంది సార్?ఇప్పటి దాకా ప్రభుత్వం తీసుకున్న చర్యలను మేము స్వాగతిస్తున్నాను. అయితే మనిషి నిజంగా ఏదైతే నా దేశం, నా ప్రాంతం అనే భావన కలిగివుంటాడో ఆ భావన సమాజం మీద అతనిని ఇంటిగ్రేటెడ్‌గా ఒకజాతీయ భావనవున్న వ్యక్తిగా మానవత్వం వున్న మనిషిగా నిలబెడుతుంది. అటువంటి భావన కలగాలంటే సంపద సరియైన రీతిలో వుండాల్సిన అవసరమున్నది. ఆ సంపద అంటే మనకున్న భూమే. ఈ భూమి అనేది గ్రామీణ ప్రజలలో ఇంకా నూటికి 90 శాతం మంది లేనివారే వున్నారు. వ్యవసాయ కూలీలు కాని, వ్యవసాయం మీద ఆధారపడిన వారు కాని చాలా మంది ఇంకా భూమి లేకుండా ఉన్నారు. ఇప్పుడు ఇద్దామన్నా లేని పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఈ హైదరాబాద్ చుట్టుపక్కల రెండు వందల కి.మి వరకు కూడా భూమిని కొనుగోలు చేసిన పరిస్థితులు ఉన్నాయి. ఎస్.సి, ఎస్.టిలకు ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా డబ్బు ఇచ్చి భూమి కొనలేని పరిస్థితి కూడా ఉంది. కాబట్టి దీనిని సరైన రీతిలో చెయ్యాలి. ఇప్పుడు దేవాలయ భూములు అంటున్నారు. దేవాలయ భూములు కూడా చాలా మంది అక్రమార్కుల చేతుల్లో విలవిలలాడుతున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం భూమిలేని ఈ 90 శాతం మంది పేదప్రజానీకం విషయంలో భూపంపిణీకి సమగ్రమైన ఆలోచనతో తీసుకురావలసిన అవసరం ఉంది. ఈ విషయంలో పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్న ఎన్.జి.ఒ లతో కూడా సమగ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

MR. SPEAKER : The remaining discussion on Non-official Resolution will be taken up during the next week. The Half-an-Hour Discussion on Gulf Countries will be taken up later. Now, discussion on Sripada Sagar Project.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని): అధ్యక్షా, ఈ హాఫనవర్ డిస్కషన్‌కి సంబంధించి మీరు గత ఫ్రైడేనే అలా చేద్దామనుకున్నారు. కాని, పరిస్థితుల ప్రభావం వల్ల ఈ ఫ్రైడేకి అంటే ఈరోజు అజెండాలో లిస్ట్ చేశారు. మా జిల్లాకు సంబంధించి ముఖ్యంగా శ్రీ టి. జీవన్‌రెడ్డి గారు, శ్రీ జె. రత్నాకర్ రావు గారు, అలాగే మీ జిల్లాకు సంబంధించి కూడా సమస్యలు ప్రత్యేకంగా, స్పష్టంగా మీకు తెలుసు. దీనికి సంబంధించి వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చను ఇక్కడ తీసుకోవలసి వచ్చింది. ఇది ఈరోజు అజెండాలో ఉంది కాబట్టి దీనికి ఈరోజు అవకాశం కల్పించిన తరువాత మిగతా అజెండా తీసుకుంటే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

## లఘుచర్చ
## శ్రీపాద సాగర్ ప్రాజెక్టు గురించి (కొనసాగింపు)

MR. SPEAKER : We will take up that discussion later. I will fix up the time and date. Now, we have to continue with the discussion on Sripada Sagar Project. I will find time for that. Now, Maruthi Garu, you can speak.

మ.12.30

శ్రీ సానా మారుతి (చొప్పదండి) ః సార్, నేను క్లారిఫికేషన్ ఇస్తున్నాను. ఇక్కడ చర్చల గురించి చెప్పడం జరిగింది, స్టేటు మెంట్లు ఇవ్వడం జరిగింది. తర్వాత నిన్న జీవన్‌రెడ్డిగారు కూడా ప్రస్తావించారు. శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపై చర్చలు 13 నవంబర్ న గోదావరిఖనిలో జరిగిన మాట వాస్తవమే. మేమంతా కూడా అక్కడికి వెళ్లాం, అయితే అక్కడ ఏమి జరిగిందనే విషయం ముఖ్యంగా ఇప్పుడు చెప్పాలి. ఈ చర్చలకు మినిట్స్ వ్రాయలేదని, మినిట్స్ కావాలని , ఇవి అఫీషియల్ చర్చలు కాబట్టి మినిట్స్ వుండాలని అనేకసార్లు కోరడం జరిగింది. సీతాపతిగారిని, మినిష్టర్‌గారిని కోరడం జరిగింది, కాని మినిట్స్ పెట్టలేదు. చర్చల్లో ఏమి మాట్లాడారో తెలియడానికి ఏమీ లేదు. ఆనాడు ప్రాజెక్టుల మీద లేవనెత్తిన అంశాలకు ఏమీ జవాబులు రాలేదు. అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మూడు ప్యాకేజీలున్నాయి, జల యజ్ఞంలో మనం తీసుకున్నవి . ఒకటి – శ్రీపాదసాగర్ ప్రాజెక్టు స్టేజ్–1, ఫేజ్ –1, అది డ్యాము క్రింద వుంటుంది. రెండు – శ్రీపాదసాగర్ ప్రాజెక్టు స్టేజ్–1, ఫేజు–2, ఎన్‌టిపిసి కి సప్లై ఉంటుంది. మూడు – శ్రీపాదసాగర్ ప్రాజెక్టు స్టేజ్–2, ఫేజు–1, ఇక్కడ మనకు కన్‌సర్న్డ్ పైపులైను వుంటుంది. ఈ మూడు ప్యాకేజీలున్నాయి కాబట్టి ప్యాకేజీల వారీగా డిస్‌కషన్ మొదలు పెట్టాం . ఫస్ట్ ప్యాకేజీ క్రింద డ్యాము గురించి రెండు అంశాలు లేవ నెత్తాం . అందులో ఒకటి – స్కాన్‌స్కా కు క్వాలిఫికేషన్ లేదనే ఇష్యూ . రెండు – డిజైన్స్‌లో మార్పిడి చేశారని, కాంట్రాక్టర్స్‌కు సపోర్టు చేశారనే విషయంపై డిస్‌కషన్ జరిగింది. ఆ ఒక్క అంశం డిస్‌కస్ కాగానే బిజెపి ప్రతినిధి ప్రభాకర్ గారు – మాదగ్గర చాలా సమాచారం వుంది, సిడి లున్నాయి, ఎవిడెన్స్ వుంది, ఈ పైపులైను ఎస్టిమేట్స్‌లో 1360 నుంచి 1756కు ఎన్‌హాన్స్ చేశా రంటూ పెద్ద గోల చేసి సమన్వయకర్త దగ్గర గందరగోళం చేయడం జరిగింది. దీంతో చర్చ అర్ధాంతరంగా ముగిసిపోయింది, చర్చ కంటిన్యూ కాలేదు. కాబట్టి ఈ అంశం చర్చకు రాలేదు. ఆనాడు పత్రికలలో ఇవన్నీ విశదంగా వచ్చాయి. తెల్లారి లోకల్ పేపర్లలో, స్టేట్ పేపర్లలో వచ్చింది. ఎంత దారుణమంటే ఆ చర్చల్లో లేవనెత్తలేదు కాబట్టి అప్పుడు ప్రొడ్యూస్ చేసే ఎవిడెన్స్‌తో సభను తప్పుదారి పట్టించడానికి గౌరవ సభ్యులు సాక్ష్యాన్ని సృష్టించారని చెప్పడానికి ఇంతకంటె వేరే ఆధారం ఏదీ అవసరం లేదని అన్నారు. It cannot be derived. It is too much. ఆనాడు చర్చ జరగలేదు. మినిట్స్ ఏమీ పెట్టలేదు. పెట్టివుంటే బాగానే వుండేది. చర్చ జరగలేదు కాబట్టి this inference is not correct.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః సార్,నిన్న ప్యానల్ స్పీకర్‌గారు ఉన్నపుడు రిక్వెస్ట్ చేశాం . ఎందుకంటే నిన్న మినిష్టర్‌గారు, జీవ న్‌రెడ్డిగారు నాపేరు తీసుకుని మాట్లాడినపుడు, నాకు కూడా అవకాశం ఇవ్వాలని మా కేశవ్ గారు వెళ్లి అడిగారు. ఆయన మాట్లా డిన తర్వాత, హౌస్ అడ్జోర్న్ కాకముందే నాకు అవకాశం ఇస్తామని చెప్పారు, కాని పెద్దాయన నాకు అవకాశం ఇవ్వకుండా నిన్న క్లోజు చేశారు. దానిమీద నేను కామెంటు చేయను, అది మీరు ఒకసారి ఆలోచన చేసుకోండి. నిన్న జీవన్‌రెడ్డిగారు మాట్లా డుతూ, మేము ఏదో పాదయాత్ర చేసి, పాద యాత్రలో పబ్లిక్ ఎవ్వరూ రాకపోయేసరికి పబ్లిసిటీ కోసం శ్రీపాదసాగర్ ప్రాజెక్టు సమ స్యను తీసుకొచ్చి పెట్టామని నా మీద అభాండం వేశారు. లేనిపోని కాగితాలు తీసుకొస్తున్నారని మినిష్టర్‌గారు అన్నారు. ఈరోజు బాధ్యత గల ఒక శాసనసభ్యునిగా ఆ అంశానికి సంబంధించి నాకు వచ్చిన సమాచారాన్ని మీదృష్టికి తీసుకొచ్చాను ఈ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో. ఎందుకంటే ఆరోజు కుదరలేదు ఈ అంశం గురించి చెబుతామంటే అని మారుతీగారు నాతో చెబితే, మనం క్వశ్చన్ వేద్దాంలే, క్వశ్చన్‌లో అడగవచ్చు అని చెప్పి ఆవిధంగా క్వశ్చన్ వేశాం . క్వశ్చన్ వేసిన తర్వాత మాదగ్గరున్న ఆధారాలు తీసుకొొచ్చి చర్చ పెట్టాం . ఈ ఆధారాలు బోగస్ , కరెక్ట్ కాదని రుజువు చేయడానికి మీరు కనీసం ఫైళ్లు పెట్టండంటే పెట్టలేదు. మేము ఇచ్చిన ఆధారాలను ఫైల్స్‌తో పోల్చుకుందామని డిమాండ్ చేస్తున్నాం . అది మాత్రం చెప్పకుండా ప్రతిసారీ ఆన్సర్‌లో ఇష్టం వచ్చినట్లుగా నన్ను తిట్టారు. దాని గురించి మాట్లాడను, అది వాళ్ల విజ్ఞతకే వదలిపెడుతున్నాను. One you are admitting one statement, మీరేమో సంతకం పెట్టలేదని అంటున్నారు. ప్రభుత్వం తరపున ఇచ్చే స్టేటుమెంటులో కనీసం సంతకం వుందా లేదా చూసుకోరా? దానికి ముఖ్యమంత్రిగారి అప్రూవల్ వుందా, మంత్రిగారి అప్రూవల్ వుందా అన్న విషయం నాకు తెలియదు గాని దానిపై మాత్రం ఎవరి సంతకమూ లేదు. ఒక సభ్యుని పట్టుకుని, ఇండివిడ్యువల్‌గా పేరుపెట్టి ప్రతిసారీ తిట్టారు నన్ను . ఫోర్జరీ చేశారని, కుట్రలు పన్నారని చెప్పారు. మా బాధ్యత మేము నిర్వహిస్తుంటే, మళ్లీ తీసుకొచ్చారు, అవన్నీ బోగస్ అని అంటు

న్నారు. అంటే మేము ఇచ్చిన సమాచారాన్ని మీరు నిర్ధారణ చేసుకున్నారా? ఇది బోగస్సా కాదా అని చూశారా? కాంట్రాక్టర్స్ అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇస్తారు ఇక్కడ జరిగినటువంటి ప్రొసీజర్ మీద . డిపార్టుమెంటును గవర్నమెంటు నడిపిస్తోందా లేక కాంట్రాక్టర్స్ నడిపిస్తున్నారా? నేను మొదటి నుంచీ చెబుతున్నాను, it is run by the Contractors. కాంట్రాక్టర్సే నడుపుతున్నారు, కాంట్రాక్టర్స్ ఏమి సమచారం ఇస్తే దాన్ని ఆధారంగా చేసుకుని మీరు టెండర్లు మారుస్తున్నారు. 'ఈనాడు ' పేపర్లో ఫ్రంట్ పేజీలో వారు ఇచ్చారు, ఏమంటే we are failed to see the recent proceedings as newspaper reports that extra rates have been given for this tenders . ఇదంతా తప్పని వారు చెబుతారా సార్? అది గవర్నమెంటు చెప్పాలి ఈరోజు. కాంట్రాక్టర్స్ మాకు జవాబు చెప్పడమేమిటి? అధ్యక్షా, ఒక సభ్యునిగా నేను చెబుతున్నాను. Realistic గా, faithful గా నేను చెబుతున్నాను. మేము వరద కాలువ దగ్గరకు నడుచుకుంటూ వెళ్లాం, అక్కడ చాలామంది జనం వచ్చారు. ఎవరయ్యా, ఏమి చేస్తున్నారని అడిగితే , అధ్యక్షా, వీరు తీసుకున్న కాంట్రాక్టులు ఏవిధంగా ఉన్నాయో చూడండి. రూ. 114 కోట్లకు ఒక స్ట్రెచ్ తీసుకుని దాన్ని రూ. 50 కోట్లకు సబ్‌కాంట్రాక్టర్‌కు ఇచ్చారు. రూ. 110 లకు క్యూబిక్ మీటరు లెక్కన కాంట్రాక్టర్ తీసుకున్నాడు, కాని రూ. 50 లకే పని చేస్తున్నారు సబ్‌కాంట్రాక్టర్స్ . పట్టపగలే ఈవిధంగా వందల కోట్ల రూపాయలు లూటీ చేస్తుంటే చూస్తూ ఊర్కోమంటారా?

MR. SPEAKER : Devender Goud garu, you wanted personal explanation. మీరు ఇచ్చారు . ఇంకా డిబేటు పూర్తి కాలేదు . నిన్న మీరు మాట్లాడిన దానికి గవర్నమెంటు నుంచి రిప్లై రాలేదు. నిన్న కొన్ని రెఫెరెన్సెస్ అయ్యాయి కదా, వాటి మీదే మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడు : కాదు సార్, నాకు బాధగా వుంది. మేము కుట్ర చేస్తున్నామా,మేము కుట్రలు పన్నామా? మేము ప్రజా ద్రోహులమా? వారు ఆవిధంగా జవాబులో చెబుతారా? సార్, నేను ఇప్పటికీ ఛాలెంజ్ చేస్తున్నాను, మేము ఇచ్చిన డాక్యుమెంట్స్ తప్పని రుజువు చేయమనండి. వాళ్ల దగ్గర వున్న ఎస్టిమేట్స్ బయట పెట్టమని చెప్పండి. మేము ఇచ్చిన ఎస్టిమేట్స్‌ను వాటితో పోల్చి చూడమనండి. ఎస్టిమేట్స్‌కు సంబంధించిన ఫైళ్లను మీదగ్గర పెట్టమని చెప్పండి. ఎస్టిమేట్లను ఇష్టం వచ్చినట్లు మారుస్తూ, కాంట్రాక్టర్లు చెప్పినట్లు వ్యవహరిస్తూ కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మీరు మమ్మలను దేశ ద్రోహులంటారా?

•శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడు గారు గాని, మారుతీ గారు గాని నిన్న నేనేదో వారి గురించి కామెంట్ చేశానని, క్లారిఫై చేసుకుంటామని చెప్పి అవకాశం పొందారు. మైకు వచ్చింది కదా అని ఆవిధంగా మాట్లాడడం సబబు కాదు. నేను దేవేందర్‌గౌడు గారిని ఒకటి అడుగుతున్నాను. డిపార్టుమెంటును ప్రభుత్వం నడిపిస్తోందా, లేక కాంట్రాక్టర్లు నడిపిస్తున్నారా ? అనే మాట వారన్నారు. ఒక ఇండివిడ్యువల్ ఇమేజ్ అఫెక్ట్ అయినపుడు, తన ఇమేజ్ దెబ్బతినకుండా క్లారిఫై చేసుకునే హక్కు ఒక పౌరుడికి ఉందా లేదా? let it be anybody. పర్టిక్యులర్ కాంట్రాక్టర్ ఏమి అడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చుకున్నారో నాకు తెలియదు . For the last one week, discussion has been going on that particular subject in this House. ఒక పర్టిక్యులర్ కాంట్రాక్టర్‌కు సంబంధించిన ఫర్మ్ ఇమేజ్ దెబ్బతిన్నపుడు, ఈ రాష్ట్రంలో చేపట్టే ఇతర ప్రాజెక్టులతో పోల్చి చూసినపుడు ఇంత కంటె తక్కువ అంచనాలతో మేము పని చేస్తున్నాం, ఇందులో మేము ఎవరి ఫేవర్స్ పొందలేదని వారు తమ క్లారిఫికేషన్ ను ఒక అడ్వర్టయిజ్‌మెంటు రూపంలో ఇచ్చుకుంటే అది తప్పా అధ్యక్షా ?

• An asterisk before the name indicates confirnation by the Member.

మ.12.40

ఈ రాష్ట్రంలో రికార్డులు తారుమారు చేయడం కాని సృష్టించే ఘనత ఎవరికైనా ఉందంటే అది గతంలో పరిపాలన చేసిన వారికి ఉంది. ఈ రోజు కొత్తది కాదు. గతంలో ఎన్నోసార్లు ఆరోపణలు వచ్చాయి. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ ఏర్పడిన తరువాత హ్యూమన్‌రైట్సుకు అనుగుణంగా పౌరుల హక్కులు కాపాడె విధంగా పరిపాలన చేస్తూ ఉంటే పౌరుల హక్కులు దెబ్బతింటున్నాయని అది చంపగూడా విలేజి, మాడగడ పంచాయితీ, అరకువాలీ మండల్, వైజాక్ జిల్లాలో అపిడమిక్‌తో 41 మంది చనిపోయారని హ్యూమన్‌రైట్సుకు కంప్లైంట్ చేశారు. వారు గవర్నమెంటును ఎక్సప్లనేషన్ అడిగితే గవర్నమెంట్ వెరిఫై చేస్తే వారు ఇచ్చిన దానిలో 41 మందిలో 40మంది బ్రతికి ఉన్నారు. This is the copy of the certificate issued by MRO. నేను సంతకం చేసి మీకు పంపుతాను. ఆ విధంగా వారు రికార్డ్సును సృష్టించడం జరిగింది. మా రికార్డులను కాపాడే శక్తి మాకు లేకుండా పోయింది. ప్రభుత్వ రికార్డులు మా దగ్గరకు వచ్చాయని వారే చెబుతున్నారు. రికార్డ్స్ సృష్టించినవి కాకపోతే వారికి ఎక్కడి నుండి వచ్చాయి? ఎలా వచ్చాయి? ఒక గవర్నమెంట్ రికార్డ్ హౌ విల్ గో అవుట్?

(రికార్డులు స్పీకరుగారికి పంపారు. )

గౌరవ సభ్యులు మారుతిగారు 13వ తేది నవంబర్ నాడు ఓపెన్ డిబేటులో బహిరంగ చర్చలో పాల్గొన్న సందర్భంగా మేము పూర్తిగా చర్చ చేపట్టలేకపోయామని అన్నారు. బిఫోర్ పార్టిసిపేషన్ నవంబర్ 10 వతేదిన క్వశ్చనీర్ ప్రిన్సిపల్ సెక్రటరి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు పంపారు. మీ ప్రశ్నావళిలో అంచనాలు తారుమారు చేసి కాంట్రాక్టరుకు ఫేవర్ చేసే విధంగా ఉందని వారి ప్రశ్నావళిలో ఉందా? దిసీజ్ ఆఫ్టర్ థాట్ అని చెప్పడానికి ప్రయత్నంలో భాగంగా బహిరంగ చర్చలో లేవనెత్తలేకపోయారని చెప్పాను తప్ప ఇప్పటికీ........

(అంతరాయం )

శ్రీ సానా మారుతిః క్వశ్చనీర్ 10వ తేదీన పంపారని చెప్పారు. వారు మా డిబేట్సును ఫాలో కాలేదు. క్వశ్చనీర్ తరువాత వివరాలు తెలుసుకోవడానికి సప్లిమెంటరీస్ వేరే ఉంటాయి. ఏ ప్రాజెక్టు తీసుకున్నా వాటి యొక్క స్కోప్ ఎంత? శాంక్షన్ అమౌంట్ ఎంత? ఎన్నెన్ని కాంట్రాక్ట్సు ఉన్నాయనే విషయాలతో జనరల్‌గా పంపుతాము. అది ఫస్టు స్టేజి. డిజైన్సు మార్పులు సప్లిమెంటరీస్ వస్తాయి. అది ఇన్ఫర్మేషన్ తీసుకోవడానికి ఇచ్చింది. అన్ని ఆన్సర్స్ ఇస్తారు. తరువాత క్వశ్చనీర్ ఇస్తాము.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, మారుతిగారికి కొంచెమైనా ఇంటిగ్రిటీ ఉంది. వాస్తవాన్ని అంగీకరిస్తున్నారు. ప్రశ్నలో లేవనెత్తలేదు సప్లిమెంటరీస్ వేస్తామని అనడం సమంజసం . దేవేందర్‌గౌడ్‌గారు ఏ విధంగా తప్పుదోవ పట్టిస్తారంటే, తాను పాదయాత్రకు వెళ్లినప్పుడు వరద నీటి కాలువ కాంట్రాక్టరు కాంట్రాక్టు పని చేయకుండాసబ్ కాంట్రాక్ట్ చేస్తున్నారు, పర్సంటేజ్ తీసుకున్నారని అన్నారు . ఎవరు చేస్తున్నారో ఏమో మాకు తెలియదు. కాని సబ్‌కాంట్రాక్టు సిస్టమ్‌ను ఎవరు ఇంట్రడ్యూస్ చేశారు? ప్రీ క్వాలిఫైడ్ సిస్టమ్‌ను ఎవరు ఇంట్రడ్యూస్ చేశారు అంటే తెలుగుదేశం పార్టీ అని మాత్రం చెప్పక తప్పదు. లిమిటెడ్ కాంట్రాక్టర్సుకు స్కోప్ కల్పించింది వారు కాదా? ఎస్‌ఆర్‌ఎస్‌పి లైనింగ్ కెనాల్ వర్క్ మా ప్రాంతంలో జరిగితే ఒక్క కాంట్రాక్టరు అయినా శ్రీరామ్ సాగర్ పోచంపాడు డామ్ము రెవ్యూ చేసిన నాడు మారుతిగారు అధికార హోదాలో ఉన్నారు. కాంట్రాక్టు పొందడానికి అర్హత లేని వారికి మీరేవిధంగా ఇచ్చారు? వారెలా చేస్తున్నారని అంటే వారు ఏ విధంగా చేస్తున్నారో ఆ పరిస్థితిని దాటవేశారు. దీనికి బాధ్యులు ఎవరు? ఫ్లడ్‌ఫ్లో కెనాల్ రేట్సు కంపేర్ చేస్తున్నారు. చాలా సంతోషం . 0 . కి.మీ. నుండి 28.40 కి. మీ వరకు మీ ప్రాంతంలో వస్తుంది. వాళ్లు అనేది తాము కేవలం రు.6.23 కోట్లకు కేవలం మట్టిపని చేయించారు. వాటెబౌట్ స్ట్రక్చర్స్? స్ట్రక్చర్స్ కాస్ట్ యాడ్ అయితే ఎంత అవుతుంది? స్ట్రక్చర్‌కు ప్రతి కిలో మీటరుకు అంచనా రు.3.80 కోట్లు వచ్చింది.

మొత్తం 28 కి. మీ.లకు రు.110 కోట్లు అంచనా వేయడం జరిగింది. మూడు నాలుగు సంవత్సరాల క్రితం ఎస్ఎస్ఆర్ కి. .మీ.లకు రు.10.10 కోట్లు వ్యయం అయితే ఈ రోజు ప్రభుత్వం ఆన్ యాన్ యావరేజ్....అంటే 28 కి. మీ. నుండి 98 కి.మీ.లకు రు.13 కోట్లు యావరేజ్ అవుతుంది. వాస్తవాలు వక్రీకరించవద్దు.

(అంతరాయం )

MR. SPEKER : He is giving his version as Member. But when the Government gives its reply, you can seek clarifictions on that.

శ్రీ టి. జీవన్ రెడ్డిః తెలంగాణాలో ఒక శాస్త్రం ఉంది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందంటారు. మా తెలంగాణా ప్రాంతం దురదృష్టం ఏమిటో తెలియదు. ఎన్‌టి.రామారావుగారు 8 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఆయన సక్రమంగా పరిపాలన చేయలేదని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నాడని, ఆయన పనికిరాడని చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయ్యారు. అది వారి అంతర్గత వ్యవహారం . ఆయన తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేశాడు. ఎన్‌టి.రామారావుగారు నిర్లక్ష్యం చేసిన సాగునీటి రంగం ............

(అంతరాయం )

మ. 12.50

మిస్టర్ స్పీకర్: జీవన్‌రెడ్డి గారు ! మీరు పూర్తి చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సార్, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి మెన్షన్ చేశారు. జీవన్ రెడ్డి గారు సీనియర్ సభ్యులు. వారిని ఒకసారి రికార్డ్ చూసుకోమనండి. Two things I want to mention. క్యాటగిరైజేషన్‌లో ఫస్ట్ టెండర్స్ పిలిచి ఎనిమిది కోట్ల రూపాయలకు ఫైనల్ చేశారు. క్యాటగిరీ. 2లో 8 కోట్ల రూపాయలు వచ్చాయి పర్ కి.మికి. తరువాత ఏదో కోర్ట్ ఆర్డర్ పెట్టుకొని మార్చేసి పదమూడు కోట్లరూపాయలకు ఇచ్చారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. నలుగురు ఎం.ఎల్.ఏలు కలిసి వెళ్దాము. ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఎవరు చేస్తున్నారో, ఎంతకు చేస్తున్నారో తెలుస్తుంది. ఫిఫ్టి పర్సెంట్ లెస్‌తో ఇవ్వాళ పనులు జరుగుతున్నాయి. పత్రికలలో వచ్చింది కాదు, మనం కలిసి పోదాము. 110 రూపాయలు క్యూబిక్ మీటర్‌కి ఉంటే యాభై రూపాయలతో చేస్తున్నారు కాంట్రాక్టర్లు అక్కడ.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, నేను వాళ్ల లాగ వక్రీకరించి చెప్పడం లేదు. సబ్ కాంట్రాక్ట్స్ చేస్తున్నారా, చేయడం లేదా అని చెప్పడం లేదు. ఈ రాష్ట్రంలో సబ్ కాంట్రాక్ట్ సిస్టమ్‌ను ఎవరు ప్రవేశపెట్టారని అడుగుతున్నాను. ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ ఎవరు ఇంట్రొడ్యూస్ చేశారో చెబుతున్నా ను. జీరో పాయింట్ నుండి 28.40 కి.మి వరకు ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల రూపాయల అంచనా వ్యయంతో వారు మట్టిపని చేసిన మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. అట్లాగే స్ట్రక్చర్స్‌కి సంబంధించి ప్రతి కిలోమీటర్‌కి మూడు కోట్ల ఎనభై ఏడు లక్షల రూపాయల అంచనా వ్యయం ఖర్చు అవుతుంది, అది నిజమా, అబద్ధమా? 110 కోట్ల రూపాయలు కేవలం 28 కిలోమీటర్ల స్ట్రక్చర్స్‌కి, కాలువ తవ్వడానికి ఖర్చు అయితే ప్రతి కిలోమీటర్‌కి పది కోట్ల పదిలక్షల రూపాయలు ఖర్చు అవుతున్న మాట వాస్తవం అవునా కాదా? ఈ అంచనా నాలుగు సంవత్సరాల క్రితం చేశారు అది నిజమా, కాదా? ఎట్లా అండి?

(అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారు సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యం కావింపబడిన తెలంగాణా ప్రాంతానికి సంబంధించి, గోదావరి నదీ జలాలను వినియోగానికి తీసుకురావాలని, ఎల్లంపల్లి ప్రాజెక్టు దశాబ్దాల తరబడి కావాలని డిమాండ్ ఉన్నప్పటికీ కూడా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చేపట్టకపోవడంతో ఈనాడు దానికి ప్రాధాన్యత ఇచ్చి ఇ.పి.సి విధానంతో టెండర్స్ పిలిచారు. లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు మాత్రమే టెండరు పిలిచినప్పటికీ, జిల్లాకు సంబంధించిన శాసనసభ్యుల రిప్రజెంటేషన్ మేరకు దానిని రెండు లక్షల ఎకరాలకు పెంపు చెయ్యాలని ఫస్ట్ ఫిబ్రవరి నాడు ఆదేశాలు జారీచేశారు. ఫస్ట్ జనవరి నాడు 935 కోట్ల రూపాయల అంచనాతో లైన్ ఎస్టిమేట్‌తో ఒక లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు రూపొందించడం జరిగింది. ఈ లైన్ ఎస్టిమేషన్ నుండి డీటెయిల్డ్ ఎస్టిమేట్ తయారుచేయాలని 22 జనవరి నాడు ఆదేశాలు జారీ చేశారు. 935 కోట్ల రూపాయల లైన్ ఎస్టిమేషన్ ఉంటే when it comes for detailed estimation రెండు వందల కోట్లరూపాయలు పెరిగినా కాని 935+200 = 1135 కోట్ల రూపాయలు అవుతుంది. లక్షా ముప్పై అయిదు వేల ఎకరాలకు 1135 కోట్ల రూపాయలు అయినప్పుడు, రెండు లక్షల ఎకరాలకు అది డీటెయిల్డ్ ఎస్టిమేషన్‌కి వస్తే 1525 కోట్ల రూపాయలకు వచ్చే అవకాశం ఉందా లేదా?

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

MR. SPEAKER: Janardhan Reddy garu, the Member is giving his version. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. You are not allowed. I am repeatedly saying that he is not a Minister. వారు, వారి వర్షన్‌ని చెబుతున్నారు. I am not allowing. Please resume your seat. వారిచ్చేది ప్రభుత్వం తరపున రిప్లై కాదు. వారు, వారి పార్టీ అభిప్రాయాన్ని చెబుతున్నారు. ప్రభుత్వం రిప్లై ఇచ్చినతరువాత క్లారిఫికేషన్స్ అప్పుడు మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, లైన్ ఎస్టిమేషన్‌లో లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు 935 కోట్ల రూపాయలు అయినప్పుడు, రెండు లక్షల ఎకరాలకు లైన్ ఎస్టిమేషన్ అంచనాను అదే ప్రపోర్షనేట్‌గా తీసుకున్నప్పుడు It will come to పద్నాలుగు వందల పది లక్షలకు వస్తుంది. 935లో మనం సగ భాగం తీసుకొని యాడ్ చేసినా కాని ఏ విధంగా అయితే రెండు లక్షలలకు పెంపు జరిగిందో అది పద్నాలుగు వందల పది కోట్ల రూపాయలు అవుతుంది. ఐ.బి.యం బెంచ్ మార్క్ ఏదైతే ఉందో, 1344 కోట్లకు పెడితే, ఇది సరైన బెంచ్‌మార్క్ అంటే, వాళ్లు చెప్పిన లెక్క ప్రాకరంగా 1344 కోట్లు అంటే 935 కోట్ల రూపాయల లైన్ ఎస్టిమేషన్ అంచనాను కంపేరీటీవ్‌గా తీసుకున్నా గాని పద్నాలుగు వందల పది కోట్ల రూపాయలు వస్తుంది. కాబట్టి ప్రాజెక్టును అడ్డుకోవాలనే ఆలోచనను విరమించుకోవాలని వారికి మనవి చేస్తున్నాను. గతంలో లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు రూపొందించినప్పుడు దానికి స్టీల్ ఎంత అవసరం అవుతుందో, పవర్ ఎంత అవసరం అవుతుందో, ట్యాంక్స్ స్ట్రెంగ్తెనింగ్‌కి ఎంత అవసరం పడుతుందో దయచేసి ఆలోచించాలి. లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు వాటర్ పంపు చేయడానికి it was only 6.5 tmc. 935 కోట్ల లైన్ ఎస్టిమేట్‌తో, for 1 lakh 36 acres,only 6.5 tmc water was proposed for lifting. రెండు లక్షల ఎకరాలకు సంబంధించి 12 టి.యం.సిల వాటర్ లిఫ్ట్ చెయ్యాలని మార్పు చేయడం జరిగింది. 6.5 tmc water lift చేయడానికి, 11 క్యూమెక్స్ అంటే 380 క్యూసెక్కుల వాటర్‌ను లిఫ్ట్ చేయవలసిన అవసరం ఉంది. అదే, రెండు లక్షల ఎకరాలకు వచ్చేసరికి 28 క్యూమెక్స్ అంటే 1000 క్యూసెక్కుల వాటర్‌ను లిఫ్ట్ చేయవలసిన అవసరం ఉంటుంది. వాల్యూమ్ ఎప్పుడైతే పెరుగుతుందో, పైప్ డాయామీటర్ పెరుగుతుంది, మందం పెరుగుతుంది. Earlier. it was proposed 60 mm of thickness. మార్పు వల్ల 80 mm థిక్‌నెస్ వచ్చింది. To lift power for 1 lakh 36 acres, 113 మెగా వాట్లు కావాలి. దానికి సంబంధించి సబ్‌స్టేషన్స్, పవర్ సప్లై అవసరం ఉంది. ఈవిధింగా కాలుక్యులేట్ చేసారు. రెండు అంచనాలు వారు చూపెడుతున్నారు. మొదటి అంచనాను కొంచెం సేపు పక్కన పెట్టమని వారిని అడుగుతున్నాను. రెండు లక్షలకు ఎకరాలకు సంబంధించి, 1525 బెంచ్ మార్క్ అంచనాతో ప్రభుత్వం ఏదైతే రూపొందించడం జరిగిందో అందులో రేట్లు ఎక్కడ అధికంగా ఉన్నాయో చెప్పమని అడుగుతున్నాను. Provisions are very clear. తెలంగాణా వాదిగా దేవేందర్ గౌడ్ గారు పాదయాత్ర చేపట్టారు. తెలంగాణా ప్రాంతం హితం

కాంక్షించే వారని చెప్పనక్కరలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి రెండు లక్షల ఎకరాలకు ప్రభుత్వం రూపొందించిన అంచనాలు 1725 కోట్ల రూపాయలకు బెంచ్ మార్క్ పెట్టడం జరిగిందో అందులో స్టీల్ కాస్ట్, పవర్ కాస్ట్ ఎక్కువ చూపించారు. Let us go into the details. దేవాదుల ప్రాజెక్టుతో కంపెర్ చెయ్యండి. దేవాదుల ప్రాజెక్టు స్టేజ్.1 కి వారే టెండర్లు పిలిచారు.
మ 1.00

మేము పిలవలేదు. టెండర్స్ మీరే పిలిచారు. అందులో పార్టిసిపెంట్స్ ఎవరు? The same L & T, the same Hindustan Construction Co. and joint venture with Kirloskar,,,,,, ఏదైతే ఉన్నదో మళ్లీ ఎల్ అండ్ టి మీరు పిలిస్తే అందులో పార్టిసిపేట్ చేసిన బిడ్డర్స్ ఎవరు? వారే కదా? ఇవ్వాళ ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని I will go on record ''ప్రజా హితాన్ని'' దృష్టిలో పెట్టుకుని మీరు టిటిడి కి సంబంధించి యాత్రికులకు తాగునీటికి ఏర్పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మీరు ఎల్ అండ్ టి కంపెనీ ఏదైతే ఉన్నదో రెప్యుటెడ్ కంపెనీ అని టైమ్ బౌండెడ్‌గా పని చేసిపెడతారని చెప్పి మీరు నామినేషన్ పైన వర్క్స్ ఇస్తే మేము ఆవేళ ప్రతిపక్షంలో ఉండి ఇది యాత్రికులకు సంబంధించిన పుణ్యక్షేత్రానికి సంబంధించినదని సహకరించాము. ఇవ్వాళ వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరుకు సంబంధించిన సమస్య ఉత్పన్నం అయితే మీరు ఇవ్వాళ సర్టిఫికేషన్ ఇచ్చారు, ఆ ఎల్ అండ్ టి యే రు.1850 కోట్లకు కోట్ చేస్తే ఇవ్వాళ ఎవరికైతే అవార్డ్ చేయడం జరిగిందో అది రు.1733 కోట్లు అంటే దాదాపు రు.120 కోట్లు తక్కువ అంచనాతో వర్క్ అవార్డ్ చేస్తే ఇందులో మీరు అవినీతి చోటు చేసుకుంది అని చెప్పడం అంటే ఇంత కంటే ఘోరం ఏమి ఉంది? కనీసం కొంతమేరకైనా వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయలకు కూడా there must be some limit. ఈ సమస్య పైన ఇక్కడ చర్చ చేస్తున్నాము. ఈ సమస్యలు చర్చలో ఉండగానే మీరు పోయి ఢిల్లీలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం AIBP క్రింద కేటాయించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి, మీరు AIBP క్రింద విడుదల చేసిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి అని చెప్పడం ఏదైతే ఉన్నదో అది భావ్యంగా లేదు. ఇవ్వాళ మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర, కర్నాటక, కేరళతో పోలుస్తున్నారు. మన రాష్ట్రంలో మనం సమస్యను చర్చించుకుంటున్నాము. కనీసం ఢిల్లీ వెళ్లినప్పుడు మనం ఐక్యతా రాగాన్ని చూపెట్టాలన్న భావన పోయి సమస్య చర్చలో ఉండగా మీరు ఢిల్లీలో లోక్‌సభలో కాని, రాజ్యసభలో కానీ మీ గౌరవ సభ్యులు ఇచ్చిన నోట్ చూడండి. రాష్ట్ర ప్రభుత్వం AIBP విడుదల చేసిన నిధులు దుర్వినియోగం చేస్తున్నది అనే విధంగా మీరు పార్లమెంట్‌లో సమస్యను లేవనెత్తారు. మీరు ఉండగా AIBP నిధులు రాబట్టలేకపోయారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని యు.పి.ఎ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారి మన్ననలతో గత సంవత్సరం రు.600 కోట్లు AIBP క్రింద పొందితే ఈ సంవత్సరం రు.1000 కోట్లు తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారు. మీరు ఏ విధంగా రాష్ట్రానికి ఉపకరించాలో ఆలోచన చేయండి. ఇవ్వాళ తెలంగాణా ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెచ్చించే అవకాశం ఉన్నప్పుడు ఆ నిధులతోబాటు కేంద్రం నుంచీ కూడా నిధులు రాబట్టాలని మేము ప్రయత్నం చేస్తుంటే వీరు ఏమి ప్రచారం చేస్తున్నారు? తెలంగాణేతర ప్రాజెక్టులకు రాష్ట్ర నిధులు ఖర్చు పెడతారా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు రావాలా అంటున్నారు. కేంద్రం నుంచి నిధుల కొరకు ఈ రాష్ట్రంలో నిర్మాణం తలపెట్టిన ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతానికి చెందినవి ఎక్కడ నిలిచిపోయాయి? గత సంవత్సరం 2005-2006 సంవత్సరానికి సంబంధించి 40 శాతం విస్తీర్ణం కలిగిన తెలంగాణా ప్రాంతంలో 60 శాతం నిధులు వెచ్చించిన ఘనత ఈ ప్రభుత్వానికే ఉంది. మీరు ఆ విధంగా దుష్ప్రచారం చేయడం సమంజసమా? ఈ సమస్యల మీద నిజంగానే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పొరపాటు చేస్తే మేము అంగీకరిస్తాము.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు ):- నిజంగానే పొరపాటు చేశారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు మొన్న మాట్లాడుతూ అడ్మినిస్ట్రేటివ్ పరిపాలన మంజూరు లేకుండానే --

మిస్టర్ స్పీకర్:– జనార్ధన్ రెడ్డి గారూ, you keeping on interupting. ఏమిటంటే వారు మీ పేరు తీస్తే నా పేరు తీసారని మీరు అన్నా I will not alow you. ఈ రోజు మీకు అవకాశం రాదు. I am telling it very clearly to you.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– నాకు పది నిముషాలు అవకాశం ఇస్తే వీళ్ల బండారం అంతా బయట పెడతాను.

MR. SPEAKER; Not today.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– గౌరవ సభ్యులు మాట్లాడుతూ పరిపాలనా మంజూరు లేకుండానే మొబిలైజషన్ ఆఫ్ అడ్వాన్సెస్ ఇస్యూ చేయడం జరిగిందని చెప్పారు. నాకు ఆశ్చర్యం కలుగుతోంది. రికార్డులన్నీ మీ దగ్గర ఉన్నాయి అంటున్నారు. అవి చూసుకుని అయినా వాస్తవాలు మాట్లాడితే బాగుండేది. పరిపాలనా మంజూరు ఆగస్టు 16 న ఇవ్వడం జరిగింది.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండానే ఇచ్చారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– ఆగస్టు 16 న అగ్రిమెంట్ చేసుకుంటే even అగ్రిమెంట్ కన్నా ముందు కూడా ఎక్కడైతే జులై మాసంలో 'ఈనాడు' లో వార్త ప్రచురితం చేయడం జరిగిందో అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు వాస్తవాలు పరిశీలించే విధంగా గోదావరి వాటర్ రెగ్యులేటరీ అథారిటీ ఏవరైతే ఉన్నారో దానికి సంబంధించిన అధికారిని ఈనాడు లో వచ్చిన వార్తను వెరిఫై చేయమన్నారు. ఆగస్టు 16 న పరిపాలనా మంజూరు రు.1685 కోట్లు ఇచ్చారు. దయచేసి మీరు గమనించండి. ఈ ప్రభుత్వానికి ఏ వ్యక్తికో, కంట్రాక్టరుకో లాభం చేయాలనే తలంపు ఉంటే ఎస్టిమేటెడ్ ఎమౌంట్ మీద రు.1688 కోట్లకు తగ్గించి పరిపాలనా మంజూరు ఇవ్వడం జరిగింది. 5th of September మొబిలైజేషన్ ఆఫ్ అడ్వాన్సెస్ రియలైజ్ కావడం జరిగింది. ఇవ్వాళ వీరు పరిపాలనా మంజూరు గురించి మాట్లాడుతున్నారు.

(డా. ఎన్. జనార్ధన్ రెడ్డి గారిచే అంతరాయం)

అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ కాకుండా టెండర్స్ పిలిచిందని అంటున్నారు. ఇవ్వాళ పరిపాలనా మంజూరుకి టెండర్స్ పిలవడానికి సంబంధం ఉందా? పరిపాలనా మంజూరు లేకుండా టెండర్స్ పిలిచే ఆలోచన ఆరంభించింది ఎవరు? తెలుగు గంగ కానీ, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు కాని, కెసి కెనాల్ కానీ మీరు పరిపాలనా మంజూరు ఇచ్చాక టెండర్స్ పిలిచారా? టెండర్స్ అయిన తరువాత మీరు పరిపాలనా మంజూరు ఇచ్చారా? ఇది time saving కొరకు మీరు టెండర్స్ ప్రక్రియ ఒక వైపు జరిగిపోతుంటే ఇంకో వైపు పరిపాలనా మంజూరు చేసుకోవలసింది అని మీరు ఆ విధంగా తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా తప్పుడు ఆరోపణలతో మాట్లాడడం సమంజసం కాదు.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– ఫేజ్–2 చెప్పండి.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి:– నిన్ననే మనవి చేశాను. ఫేజ్ 2 కూడా చెబుతాను. దేవాదుల ఫేజ్–1 కి సంబంధించి ––

శ్రీ ఎన్. దివాకర రావు (లక్సెటిపేట):– బియ్యం, బియ్యం

డా. ఎన్. జనార్ధన్ రెడ్ఢి:– అధ్యక్షా, వారు నన్ను చూసి బియ్యం, బియ్యం అంటున్నారు. నేను ఎప్పుడో చెప్పాను. ముఖ్యమంత్రి గారికి దమ్ముంటే నా పైన ఎంక్వయిరీ చేయించమనండి. కోట్లాది రూపాయలు బియ్యంలోపోయాయో, లేక ప్రాజెక్టులలో కోట్లాది రూపాయలు పోతున్నాయో తేల్చమనండి.

(అంతరాయం)

MR. SPEAKER; Yes. Please.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- For lifting one TMC of water 172 crores అక్కడ ఖర్చు వస్తే ఇక్కడ one TMC water Rs. 154 crores మాత్రమే వస్తుంది. Please see the hight also.

శ్రీ ఎన్. దివాకర రావు:- ద మ్ముంటే చూసుకుందాము రా.

MR. SPEAKER; Diwakara Rao garu. Please occupy your seat.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- దేవాదులకు సంబంధించి 70 మీటర్స్ కాంటూర్ లెవల్ నుంచి 345 మీటర్స్ కాంటూర్ లెవల్ ఈ లిఫ్టింగ్ కేవలం 275 మీటర్స్. అది ఎల్లంపల్లికి వచ్చేసరికి ఇది 134 మీటర్స్ కాంటూర్ లెవల్ నుంచి 460 మీటర్లు కాంటూర్ లెవల్ అంటే 326 మీటర్లు ఇక్కడ లిఫ్ట్. ఆ కంపారిజన్ మన ముందు ఉంది. వారు దేవాదుల ఫేజ్-2 అంటున్నారు. సంతోషం. దేవాదుల ఫేజ్-2 లోపల ---

(అంతరాయం)

మ. 1.10

70 మీటర్స్ కాంటూర్ నుండి 540 మీటర్స్ కాంటూర్ వరకు అంటే 470 మీటర్స్ లిఫ్ట్ వుంది అధ్యక్షా. ఇక్కడ గమనించవలసింది ఏమంటే హైట్ పెరుగుతూ వుంటే మనకు పవర్ యుటిలైజేషన్ పెరుగుతూ వస్తుంది. ఇక్కడ 470 మీటర్స్ మనకు లిఫ్ట్ ఏదయితే వస్తున్నదో , దానివల్ల నేచురల్‌గా కాస్ట్ పెరుగుతుంది. దానికి సంబంధించి మీకు ఏవయినా అభ్యంతరాలు వుంటే వెరిఫై చేయించండి. ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్లంపల్లికి సంబంధించి తప్పుడు ఆరోపణలతో ప్రాజెక్టు నష్టపోయే విధంగా చేయాలనుకోవడం భావ్యం కాదు. ఈ సబ్జెక్ట్ యిక్కడికే పరిమితం కాలేదు. The subject is seized by Lokayukta. ఈనాడు పత్రికలో వార్త ప్రచురితం కాగానే లోకాయుక్త గవర్నమెంట్‌ను రిపోర్టు అడిగింది. మేము రికార్డులు తారుమారు చేశాము అని వారు అంటున్నారు. ఎల్లంపల్లికి సంబంధించిన రికార్డులను ప్రభుత్వం ఆల్‌రెడీ లోకాయుక్తకు సబ్‌మిట్ చేసింది. లోకాయుక్త విచారణ చేస్తుంది అధ్యక్షా. రికార్డుల వెరిఫికేషన్ కానీయండి, ఇతర అంశాలు కానీయండి అన్నీ లోకాయుక్త విచారిస్తుంది. బహిరంగ చర్చ సందర్భంగా కూడా వారు సమస్యలు లేవనెత్తలేకపోయారు. అంచనాలను తారుమారు చేసిన ఘనత ఈ రాష్ట్రంలో వారికే వుంది. టెండర్ ప్రక్రియ కంటే ముందుగా మీరు అంచనాలు మార్పు చేశారు అని మమ్ములను ఆరోపించారు. కానీ టెండర్ ఒప్పందం కుదుర్చుకున్న తరువాత , పైల్ వర్క్స్ ఆర్ యిన్ ఎగ్జిక్యూషన్ , యస్ఆర్‌యస్‌పికి చెందిన 27 ప్యాకేజెస్‌లోరు. 491 కోట్లకు మీరు ఎగ్రిమెంట్ చేసుకొని దాన్ని రు. 630 కోట్లకు పెంచారు. ఆ విధంగా పెంచిన ఘనత మీది కాదా అని అడుగుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

యస్ఆర్‌యస్‌పి లైనింగ్ ప్యాకేజెస్‌కు సంబంధించి రు. 139 కోట్లు, అంటే 28 శాతం పెంచారు. టెండర్ ఎగ్రిమెంట్ కుదుర్చుకున్న తరువాత యస్ఆర్‌యస్‌పిలో 28 శాతం పెంచారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి 45 శాతం ఎక్సెస్ వుంది. ఇది కూడా ఎగ్రిమెంట్ తరువాతే పెంచడం జరిగింది. ఎగ్రిమెంట్ విలువ రు. 59.70 కోట్లు వుంటే , ఆవర్క్స్ ఎన్‌హ్యాన్స్డ్ వేల్యూ రు. 75.86 కోట్లు వుంది. అంటే 16.16 క్రోర్స్ ఎక్సెస్ పేమెంట్ జరిగింది అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి. అదే విధంగా అవుకు రిజర్వాయర్‌కు సంబంధించి రు. 69 కోట్లకు అగ్రిమెంట్ చేసుకొని వర్క్ ఎన్‌ట్రస్ట్ చేస్తే రు. 92 కోట్లకు అంచనా వ్యయం పెంచిన ఘనత తెలుగుదేశం వారిది కాదా? రు. 29 కోట్లు పెంచారు. శ్రీశైలం

రైట్ బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి రు. 270 కోట్ల నుండి రు. 317 కో ట్లకు పెంచారు. ఈ రకంగా అంచనా వ్యయం పెంచిన ఘనత మీకు వుంది. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం కావించబడిన సాగునీటి రంగానికి ప్రాధాన్యత యిచ్చి .....

( ఇంటరప్షన్స్ )

ముందుకు పోతూ వుంటే ఈ విధంగా చేయడం భావ్యమా?

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం ): అధ్యక్షా, వారు మాట్లాడేది దేనికి రిలెవెంట్ సర్? శ్రీపాదసాగర్ పై డిస్కషన్‌కు ఇదంతా రిలెవెంటా?

మిస్టర్ స్పీకర్: జీవన్‌రెడ్డిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: వారు ఏమాత్రం సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, మీరు చెప్పండి. 10 నిముషాలు అని అడిగి యిప్పటికి 50 నిముషాలు మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్: జీవన్‌రెడ్డిగారూ, పూర్తి చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: నీకూ అవకాశం వస్తుంది సుబ్బారాయుడూ. ఇలా యింటరప్ట్ చేస్తూ వుంటే నాకు యింకా ఎక్కువ సమయం పడుతుంది. అధ్యక్షా, 16 ట్యాంక్స్ గురించి నాకు వ్యక్తిగతంగా తెలుసు. ఈ ట్యాంక్స్ అన్నీ చొప్పదండి, గంగాధర,కొడిమ్యాల మండలాలలోను, సిరిసిల్లా ప్రాంతానికి చెందిన వేములవాడ, చెందుర్తి, మొదలైన ప్రాంతాలలో వున్నాయి. ఈనాడు రెండు లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయడంకోసం స్టోరేజ్‌కి సంబంధించి రు. 86 కోట్ల అంచనాలను రూపొందించాము. అంటే రు. 1 కోటి ఖర్చు చేసి 2000 నుండి 2500 ఎకరాలకు నీరు అందించే విధంగా వాటర్ స్టోరేజ్ ట్యాంక్స్‌ను మనం స్ట్రెంగ్తెన్ చేసుకోబోతున్నాము.

( బెల్ )

1998లో .....

( ఇంటరప్షన్స్ )

దయచేసి నన్ను యింటరప్ట్ చేయవద్దని చెప్పండి అధ్యక్షా. డిసెంబర్ 1, 1998 తేదీ, జీవోఆర్‌టి నంబర్ 1456 ద్వారా సిరిసిల్లా ప్రాంతంలో కేవలం 8, 10 ట్యాంకులను మరమ్మత్తు చేయడానికి మీరు ఒక సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రు. 20 కోట్లకు పరిపాలన మంజూరు చేశారు. అవి స్మాల్ ట్యాంక్స్ . ఈరోజు 2 లక్షల ఎకరాలకు సంబంధించి ట్యాంక్స్ యొక్క స్టోరేజ్ కెపాసిటీని పర్‌ఫెక్ట్ చేసుకోవడం కోసం , ఎవైలబిలిటీని బట్టి నూతనంగా ట్యాంక్స్ ఏర్పాటు చేసుకోవడం కోసం రు. 86 కోట్లతో అంచనాలను రూపొందించడం జరిగింది. ఇంత పర్‌ఫెక్ట్‌గా మేము చేస్తూ వుంటే , వారు ఫ్యాక్ట్స్ డెస్ట్రాయ్ చేస్తూ వాస్తవాలకు విరుద్ధంగా, వాస్తవాలను వక్రీకరించే విధంగా రాజకీయ లబ్ది కోసం మాట్లాడుతున్నారు. మిగతా వారి సంగతి అలా వుంచితే , దవేందర్ గౌడ్ గారు మా తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు. గోదావరి నదీ జలాలపై ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయించడమే నా ప్రాధాన్యత అని చెప్పిన వారు ఆయన. అధ్యక్షా, ధర్మారం మండలం లోని మల్లాపూర్ గ్రామంలో ఆయన తన పాదయాత్ర సందర్భంగా మధ్యాహ్న భోజనం కొరకు ఆగారు. అప్పుడు దేవేందర్ గౌడ్ గారు అక్కడ వర్క్స్ బాగా జరుగుతున్న విషయం బహుశా పరిశీలించి వుండవచ్చు. వర్క్స్ యింత బాగా జరుగుతూ వుంటే చేయలేదు అని చెబుతున్నారు. ఎల్లంపల్లికే మీరు యిన్ని అవరోధాలు కల్పిస్తూ వుంటే , ప్రాణహిత విషయం ఏమవుతుందో అని నాకు అనుమానంగా వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇచ్చంపల్లి ప్రాజెక్టును చేపట్టడానికి అంతర్ రాష్ట్ర వివాదం వుండడం వల్ల , ఇచ్చంపల్లిలో ఎవైలబుల్‌గా వున్న

నీటిని ప్రాణహితకు మళ్లించి  అక్కడి నుండి కరీంనగర్‌లోని మిగిలిన ప్రాంతాలతోబాటు మెదక్, రంగారెడ్డి జిల్లాలకు సాగునీటి అవసరాల కోసం, హైదరాబాదు నగరానికి త్రాగునీటి అవసరాలు తీర్చడం కోసం తీసుకురావడం కోసం 160 టియంసి నీటిని ప్రాణహిత నుండి ఎల్లంపల్లికి డైవర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనికి సంబంధించి యిన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్  వారు సర్వే చేసి మాకు రిపోర్ట్ యిస్తే, ఆ రిపోర్టును స్పీకర్‌గారికి యివ్వడం జరిగింది. స్పీకర్ గారు ఆ రిపోర్టును ప్రభుత్వానికి యిస్తే  వారు ప్రాణహితను చేపట్టారు. నాకు ఆశ్చర్యం కలుగుతోంది. యన్‌టిఆర్ పరిపాలనను పక్కకు పెట్టండి పాపం . మీరు అధికారంలోకి వచ్చి దేవేందర్ గౌడ్  చక్రం తిప్పిన 9 సంవత్సరాల కాలంలో , గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని  కాన్‌స్టిట్యూట్ చేసినప్పుడు ఆ ఆలోచన రాలేదా?

మ.1.20

మీరు గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని constitute చేశారు. ఆ అథారిటీ సబ్మిట్ చేసిన రిపోర్టులు మీ దగ్గర ఉన్నాయి. మరి ఎన్నడైనా ప్రాణహిత నుండి నీటిని తీసుకుని ఎల్లంపల్లికి లిఫ్టు చేయగల్గుతామా అనే ఆలోచన మీకు ఎందుకు రాలేదని అడుగుతున్నాను. మీరు అథారిటీని constitute చేసిన తరువాత అది అయిదారు సంవత్సరాలు పనిచేసింది. ఎన్నడైనా ఒక్కనాడైనా ప్రాణహిత నీటిని మళ్లింపు చేసి, దానిని ఎల్లంపల్లిలో వేసి, ఎల్లంపల్లి ద్వారా వెనుకబడిన తెలంగాణ ప్రాంతానికి సాగునీటిని అందించాలనే ఆలోచన మీకు కల్గిందా?

(అధికారపక్ష సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

మీరు ఎందుకు ఆ ఆలోచన చేయలేదు అని అడుగుతున్నాను. ఎన్.టి.పి.సి. కి సంబంధించి, ఎస్‌ఆర్‌ఎస్‌పి నుండి నీటిని తీసుకోవడానికి  they are allowed only for ten years.  ఈ పది సంవత్సరాల్లో వారు సెపరేట్‌గా స్టోరేజ్ కెపాసిటీ క్రియేట్ చేసుకోవాలి. వాళ్లకు కావలసిన 6.5 టిఎంసిల నీటి దామాషాకు అనుగుణంగా వాళ్లే ఖర్చు భరిస్తామని చెప్పి ప్రభుత్వానికి వారు నివేదిస్తే, ఒక్కనాడు అయినా ఎల్లంపల్లి నిర్మాణం చేపట్టి, గోదావరి నుండి వృధాగా పోతున్న నీటిని కాపాడుకుందామనే ఆలోచన మీరు ఎప్పుడైనా చేశారా? మీరు చేయరు, చేసే వారిని చేయనీరు. ఇదేమిటి? దయచేసి ఇప్పటికైనా మమ్మల్ని వదిలిపెట్టండి అని కోరుకుంటున్నాను. ఇప్పటికైనా అంటున్నాను. తెలంగాణ ప్రాంతానికి పట్టిన తెలుగుదేశం  శాపం ఏదయితే ఉందో, అది మొన్నటి ఎన్నికల తీర్పుతో మాకు ముగిసిపోయిందని అనుకున్నాము. తెలంగాణ ప్రాంతానికి పట్టిన తెలుగుదేశం గ్రహణం  మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ముగిసిపోయిందనుకున్నాము. కాని ఈ శని ఇంతవరకు విడిచిపెట్టడం లేదు........

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Let him complete. జీవన్‌రెడ్డిగారూ కంప్లీట్ చేయండి

శ్రీ టి. జీవన్ రెడ్డి : తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నినాదాలు ఉద్భవించడానికి కారకులు ఎవరు?.....

(అంతరాయం )

ఈ తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వడానికి గాను నిధులు వెచ్చించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏదయితే ఉందో ......

డా.ఎన్.జనార్ధన రెడ్డి : సార్, మా పేరు తీశాడు, మాకు అవకాశం ఇవ్వాలి.

MR. SPAKER: What is your objection?

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, తెలుగుదేశం పార్టీయే తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేసిందని అంటున్నారు.....

(అవును అవును అని కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలిచ్చారు)

అది పూర్తిగా వాస్తవ విరుద్ధం. ఈ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల చంద్రబాబునాయుడు పాలనలో తెలంగాణకు ఎంతో న్యాయం జరిగింది. ఇరిగేషన్ విషయంలో కాని, ఎడ్యుకేషన్ విషయంలో కాని, హెల్త్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎలక్ట్రిసిటీ విషయంలో గాని తెలుగుదేశం హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో రికార్డులు పెట్టమనండి. క్షుణ్ణంగా చర్చిద్దాము. మేము నిరూపిస్తాము. తెలంగాణ ప్రాంతానికి ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే అని చెపుతున్నాను. భారతదేశంలోనే కాకుండా ప్రపంచలోనే హైదరాబాద్ సిటీకి గుర్తింపు వచ్చిందంటే, అది ఒక్క తెలుగుదేశం పీరియడ్‌లోనే అని, అది మేము సాధించిన అభివృద్ధి అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వారు. ముందుగా వారు మహబూబ్‌నగర్ జిల్లాకు ఏ మాత్రం న్యాయం చేశారో చెప్పితే, దాని తదుపరి తెలంగాణ ప్రాంతానికి వారు చేసిన న్యాయం ఏమిటో మేము చెప్పుతాము. ఈనాడు కల్వకుర్తి కానివ్వండి,భీమా ఎత్తిపోతల పథకం కానివ్వండి, నెట్టంపాడు పథకాలు కానివ్వండి ఏ మాత్రం వారు అమలు చేశారు? ఆనాడు చంద్రబాబునాయుడుగారు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తతకు తీసుకున్నామని, మహబూబ్‌నగర్ జిల్లాను సంపూర్ణంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఈనాడు కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా ఎత్తిపోతల పథకాలకు గాను ఈ ఒక్క సంవత్సరంలోనే రూ.549 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది.....

(అధికారపక్షం నుండి హర్షధ్వనులు )

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

ఈ మూడు ప్రాజెక్టులను రాబోయే సంవత్సర కాలం లోపల పూర్తి చేసి నీటిని అందించాలని మేము ఆలోచన చేస్తుంటే, మీరు తెలంగాణ ప్రాంతానికి ఒక్క క్యూసెక్కు నీటిని అయినా అదనంగా, except SRSP canal lining చేపట్టడం మినహా ..........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం కొనసాగింపు)

దశాబ్దాల తరబడి నిర్లక్ష్యం కావింపబడిన తెలంగాణ ప్రాంతానికి న్యాయం చేయాలనే ఆలోచనతో ఈవేళ ఈ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే మీరు అవాంతరాలు సృష్టించడం ఎంతవరకు సమంజసం? నేను గౌ.సభ్యుల్ని ఒక్కటే కోరుతున్నాను....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : లెట్ హిమ్ కంప్లీట్ . జీవన్‌రెడ్డిగారూ ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ టి. జీవన్ రెడ్డి : I am trying to conclude Sir. నేను ఇంతకు ముందే మనవి చేశాను. అంచనాలు ఈనాడు మన ముందు ఉన్నాయి. వాటర్ అలొకేషన్ ఎంతో చెప్పాను, పవర్ యుటిలైజేషన్ ఎంతో చెప్పాను. బండ్స్ స్ట్రెంథన్ చేయాలని చెప్పాను......

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం వచ్చినపుడు మీరు చెప్పవచ్చు. లెట్ హిమ్ కంప్లీట్

డా.జి. విజయరామారావు : సార్, గత పది సంవత్సరాల్లో పది గజాలు కూడా వరద కాలువను వాళ్లు (తెలుగుదేశం పార్టీనుద్దేశించి) తవ్వలేదు...

(డా.ఎన్. జనార్ధనరెడ్డి, శ్రీ ఇ.దయాకర్‌రావు తదితరుల నుండి అభ్యంతరం)
పది సంవత్సరాల్లో పది తట్టల మన్ను కూడా తీసి పోయలేదు......

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారు, జనార్ధనరెడ్డిగారూ మీ మీ పార్టీలకు అవకాశం వచ్చినపుడు మీ అభిప్రాయాలు చెప్పారు. లెట్ హిమ్ కంప్లీట్.

(అంతరాయం )

ప్రతి పొలిటికల్ పార్టీకి సమయం ఇవ్వబడింది. దాంట్లో మీ అభిప్రాయాలు చెప్పారు. లెట్ హిమ్ కంప్లీట్ ఆ తరువాత విజయరామారావుగారూ you will be given a chance.

(అంతరాయం )

నేను రిపీటెడ్‌గా చెపుతున్నాను. మీ పార్టీ వర్షన్ మీరు చెప్పారు. వాళ్ల పార్టీ వర్షన్ వారు చెపుతున్నారు. Let the Government reply. After the reply you can seek clarification.

(అంతరాయం )

శ్రీ టి. జీవన్ రెడ్డి : I will try to conclude Sir. ఏదయితే రెండు లక్షల ఎకరాలకు సంబంధించి సాగునీరు అందించడం కొరకు శ్రీపాదసాగర్ ప్రాజెక్టు ఫేజ్ 1 స్టేజ్ 2 contemplate చేయడం జరిగిందో .....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పారు, వారు చెప్పారు, అలిగేషన్, కౌంటర్ అలిగేషన్స్ వచ్చాయి. కూర్చోండి. జీవన్‌రెడ్డిగారూ త్వరగా పూర్తి చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : ఇంటర్నల్ బెంచ్ మార్క్, రూ.1725 కోట్లు ఏదయితే ఉందో దయచేసి మీరు పరిశీలించండి. Provision wise, item wise మీరు పరిశీలించండి. పరిశీలించి, ఇక్కడ ఎక్కడైనా అంచనాలు అధికంగా ఉన్నట్లయితే మీరు అప్పుడు మాట్లాడండి. అంతేకాని, ఏ విధమైన ఆధారాలు లేకుండా, మీరు రికార్డులను సృష్టించుకుని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించడం ఏ విధంగా సమంజసం? కాంగ్రెస్ పార్టీ ఆనాడు కాని, ఈనాడు కాని తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మేము రాజకీయాలకు తావు ఇవ్వకుండా సహకరించడం జరిగింది.
మ . 1 . 30

ఎల్ అండ్ టికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానానికి యాత్రికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వారు ఇబ్బంది పడవద్దు కాబట్టి ఏ విధమైన అభ్యంతరం తెలుపకుండా నామినేషన్ పైన వర్క్ ఆవార్డు చేస్తే మేము సహకరించితే, ఆ ఎల్ అంట్ టి వారు క్వోట్ చేసిన దానికంటే దాదాపు రు . 120 కోట్లు తక్కువలో కేవలం రు . 1737 కోట్లకు టెండరు ఎగ్రిమెంట్ చేసుకుంటే , దయచేసి ఒక్కటే కోరుతున్నాను . మీరు మాకు సహకరించండి . ప్రభుత్వం చిత్తశుద్ధితో

పనిచేస్తున్నది . మీరు రికార్డులు తారుమారు చేయడం గానీ , తయారుచేసుకునే విధంగా మానిప్యులేట్ చేసుకునే విధంగా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టవద్దు . ఈ తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ప్రాజెక్టులు నిలిచిపోయే విధంగా దయచేసి మాకు అడ్డంకులు కలిగించవద్దని మనవిచేస్తూ, మాకు ఈ అవకాశం కలిగించినందుకు స్పీకరుగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP PARTY CONTINUED)

MR. SPEAKER : Discussion went on for two days. Everybody wants to speak.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

MR. SPEAKER : The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 13th March, 2006.

(Then the House adjourned at 1.32 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 13th March, 2006.)